www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
గురువారం 30 జనవరి 2025
సంపుటి :06 సంచిక : 242 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

## కుంభమేళా తొక్కిసలాట పై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు పరిహారం ఇవ్వండి
- రాష్ట్రం నుంచి సహాయం అందించడానికి సిద్ధం



2 లో..

## 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

- తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం
- 30న స్పీకర్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం



2 లో..

## ఇస్రో వంద వ ప్రయోగం విజయవంతం పట్ల హర్షం

- సీఎం రేవంత్ రెడ్డి



( రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 29:
భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ISRO) 100వ ప్రయోగం విజయవంతం కావడం పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం దేశానికి 2 లో..



## పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

- ఫిబ్రవరి 2 తరవాత రిపోర్ట్ ఆధారంగా కేబినేట్ చర్చ
- మంత్రులు, అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్,జనవరి29 ( వెలుతురు): పంచాయతీ ఎన్నికలకు సర్కారు కసర్తత్తును ముమ్మరం చేసింది. ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. అయితే కులగణనకు సంబంధించిన నివేదిక ఇప్పటికే పూర్తయిందని తెలుస్తోంది. ఈ లెక్కన బీసీలకు 42 శాతం సీట్లు రిజర్వ్ అయ్యే అవకాశం ఉందని సమాచారం. మగ్ర కులగణనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం మంత్రులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ స్థాయిలో తెలంగాణ నిర్వహించిన సమగ్ర కులగణన సర్వే ప్రశంసలు అందుకుందని సీఎం చెప్పారు. సర్వేను విజయవంతంగా పూర్తి చేసిన అధికారులకు సీఎం అభినందనలు తెలిపారు.సర్వేకు 2 లో..

## మహాకుంభమేళాలో భారీ విషాదం

- తొక్కిసలాటలో కనీసం 30మంది మృత్యువాత
- మౌని అమావాస్యతో భారీగా తరలివచ్చిన భక్తులు
- చీకట్లో ఎటు వెళ్లాల్లో తెలియక గందరగోళంతో ఘటన
- భారీ చెత్తడబ్బాలు కూడా కారణమంటున్న సాక్షులు
- తక్షణం స్పందించిన యూపి ప్రభుత్వం
- అంబులెన్సుల్లో హుటాహుటిన క్షతగాత్రుల తరలింపు

ప్రయాగ్‌రాజ్, జనవరి29 ( వెలుతురు): గత పక్షంరోజులుగా కోట్లాది మంది వచ్చినా..సాఫీగా సాగిన మహాకుంభమేళాలో అపశృతి చోటుచేసుకున్నది. మౌనా అమావాస్య సందర్భంగా అమృత స్నానంలో పాల్గొనేందుకు లక్షల సంఖ్యలో భక్తులు త్రివేణి సంగమంకు చేరుకున్న వేళ తొక్కిసలాట చోటు చేసుకుంది. బుధవారం ఇవాళ తెల్లవారుజామున 3 గంటల సమయంలో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఆ తొక్కిసలాటలో 20మంది మృతిచెందారని ప్రాథమిక సమచారం. మరో 50 మందికిపైగా గాయపడినట్లు తెలుస్తోంది. ప్రయాగ్‌రాజ్‌లోని స్వరూపరాణి ఆస్పత్రికి మృతదేహాలను తరలించారు.



2 లో..




## మహాకుంభ్ దుర్ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

- ఘటనపై యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ తక్షణ స్పందన
- సహాయక చర్యలపై సిఎంతో ప్రధాని పలుమార్లు సమీక్ష
- ఘటనపై ఆరా తీసిన హోంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ/ప్రయాగ్‌రాజ్,జనవరి29( వెలుతురు): మహాకుంభ్ దుర్ఘటనపై ప్రధాని మోదీ.. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌లు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ఘటనపై తక్షణ సహాయక చర్యలకు ముఖ్యమంత్రి యోగి ఆదేశించారు. ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోడీ ఇప్పటికే మూడుసార్లు యోగితో మాట్లాడి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. కుంభమేళా పరిస్థితి పై 2 లో..

## ప్రధాని తాగే నీళ్లల్లో విషం కలుపుతారా

- ఆప్ నేత కేజ్రీవాల్ తీరుపై మండిపడ్డ మోడీ



న్యూఢిల్లీ,జనవరి29( వెలుతురు): ప్రధాని తాగే నీళ్లలో హరియాణాలోని భాజపా ప్రభుత్వం విషం కలుపుతుందా..? అని మోడీ ప్రశ్నించారు యమునా నదిని ఉద్దేశపూర్వకంగా హరియాణా విషపూరితం చేస్తోందంటూ ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. దిల్లీ ఎన్నికల వేళ.. ఈ వ్యాఖ్యలు ఆప్, హరియాణాలోని భాజపా ప్రభుత్వానికి మధ్య వివాదానికి దారితీసింది. ఈ నేపథ్యంలో దేశ 2 లో..

## 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్

- 500లకే గ్యాస్ సిలిండర్ సరఫరా
- 25లక్షల వరకు ఉచిత ఆరోగ్య భీమా
- ఢిల్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

2 లో..



## కృత్రిమ మేధ (ఏఐ)తో ఇందిరమ్మ ఇండ్ల పథకం

- మంజూరైన ఇండ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి
- ఇందిరమ్మ ఇండ్ల సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ వెలుతురు జనవరి 29: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎలాంటి అక్రమాలకు, అవినీతికి తావులేకుండా లబ్దిదారులకు మేలు చేకూరేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకోవాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లపై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో బుధవారం నాడు మంత్రిగారు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ లబ్దిదారుల ఎంపిక నుండి ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేవరకూ కృత్రిమ మేధస్సు ( ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్- ఎఐ) వాడుకోవాలని



3 లో..




## రాష్ట్ర ప్రభుత్వం హామీల అమలులో విఫలం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ
- రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇండ్లు, రేషన్ కార్డులను అర్హులందరికీ అందించకపోవడం దారుణం
- రాష్ట్రంలో 12,991 గ్రామ పంచాయతీలుండగా, మండలానికి ఒక గ్రామం చొప్పున 561 గ్రామాలను మాత్రమే ఎంపిక చేయడమేంది?
- రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన 70 లక్షల మంది రైతులుంటే నేటి వరకు 65 లక్షల మంది రైతుల ఖాతాల్లో డబ్బులే జమ చేయకపోవడం బాధాకరం
- 10 లక్షల మంది వ్యవసాయ కూలీలుంటే నేటికీ 9 లక్షల 80 వేల మంది రైతుల ఖాతాల్లో డబ్బులు వేయకపోవడమేంటి?
- 40 లక్షల కొత్త రేషన్ కార్డులిస్తామని 42 వేల 267 మందిని మాత్రమే గుర్తించడం హాస్యాస్పదం
- రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల కుటుంబాలు అర్హులైనప్పటికీ, నేటికీ ఒక్కరంటే ఒక్కరికి కూడా ఇంటిని నిర్మించకపోవడం సిగ్గు చేటు
- ఇండ్ల నిర్మాణం కోసం రాష్ట్ర బడ్జెట్ లో రూ.7 వేల కోట్లకుపైగా కేటాయింపులు చేసినా నేటికీ నయాపైసా ఖర్చు చేయకపోవడం దారుణం
- స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో ముఖ్యమంత్రులు ప్రజలకు ఒక మాట ఇచ్చారంటే అదే శాసనంగా అమలయ్యేది
- తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక నాటి సీఎం కేసీఆర్, నేటి సీఎంగా ఉన్న మీరు హామీలను నిలబెట్టుకోలేకపోవడం బాధాకరం
- సీఎం హామీలు అమలు కాలేదంటే ముఖ్యమంత్రి పదవికే కళంకం

2 లో..

## విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించిన జగన్

- ప్రచారం కోసం వందల కోట్లు తగలేశారు
- అసర్ నివేదికతో అసలు గుట్టు బట్టబయలు
- గాడితప్పిన వ్యవస్థను బాగు చేస్తున్నాం
- కనీస వసతులు కల్పించేలా చర్యలు
- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడి



అమరావతి,జనవరి29( వెలుతురు): జగన్‌రెడ్డి పాలనలో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో జరిగిన విధ్వంసం జాతీయ సర్వే సంస్థ 'అసర్' నివేదికతో బయటపడిందని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. జగన్.. ప్రచారానికి మేనమామ, వాస్తవానికి కంసమామ అని మరోసారి రుజువైందని ధ్వజమెత్తారు. పబ్లిసిటీ కోసం రూ.వందల కోట్లు ఖర్చు చేశారు తప్ప విద్యా ప్రమాణాలు పెంచే కనీస చర్యలు తీసుకోలేదని దుయ్యబట్టారు. 2018లో తెదేపా హయాంలో మెరుగ్గా ఉన్న ప్రభుత్వ విద్యా ప్రమాణాలు.. వైకాపా పాలనలో ఎలా దిగజారాయో అసర్ నివేదికలో స్పష్టంగా వెల్లడించిందన్నారు. అడ్డగోలుగా జీవోలు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలల మూసివేత, అక్షరాలు, అంకెలు గుర్తుపట్టలేని స్థితిలో విద్యార్థులు.. తగ్గిన హాజరు శాతం, తాగునీరు, మరుగుదొడ్లు లాంటి కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం.. ఇలా అనేక అంశాలు గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని ఎండగడుతున్నాయని మండిపడ్డారు. ఎనిమిదో తరగతి విద్యార్థుల్లో దాదాపు సగం మంది రెండో 2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## కుంభమేళా తొక్కిసలాట పై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 29:**

ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో తొక్కిసలాట ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి.ఘటనలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి మృతుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం, ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం తక్షణమే పరిహారంతో ఆదుకోవాలని, గాయపడినవారికి సరైన వైద్యం అందించాలన్న సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు,రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సాయం అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు,

## ఇస్రో వంద వ ప్రయోగం విజయవంతం పట్ల హర్షం

గర్వకారణమని సీఎంఅభివర్ణించారు. మిషన్ విజయవంతం కావడానికి అంకితభావంతో కృషి చేసిన ఇస్రో బృందాన్ని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. శ్రీహరికోటలోని షార్ కేంద్రం నుంచి ఇస్రో ప్రయోగించిన జీఎస్ఎల్వీ – ఎఫ్15 రాకెట్ నావిగేషన్ ఉపగ్రహం ఎన్వీఎస్ – 02ను నిర్ణీత కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టింది. స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో ఈ 100వ మైలురాయిని చేరుకోవడం భారతదేశ అంతరిక్ష కార్యక్రమం పటిమను ప్రపంచానికి చాటినట్లయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసించారు.

## 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

**న్యూఢిల్లీ,జనవరి29( వెలుతురు):**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అఖిలపక్ష సమావేశం ఈ నెల 30న జరగనుంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 31 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది. తొలిరోజు శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. పార్లమెంట్ సమావేశాలు రెండు విడతల్లో జరగనున్నాయి. తొలి విడత సమావేశాలు 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరుగుతాయి. రెండో విడత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు జరుగుతాయి. ఈ మేరకు పార్లమెంటరీ బులిటెన్ విడుదలైంది. ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న లోక్‌సభలో కేంద్ర బడ్జెట్–2025ను ప్రవేశపెడతారు. అదేరోజు ఆర్థిక సర్వేను ప్రవేశపెడతారు. అంతకుముందు రోజు రాష్ట్రపతి ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. పార్లమెంట్ సమావేశాలకు ముందురోజు ఈ నెల 30న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. రాబోయే సమావేశాల్లో సభను సజావుగా నిర్వహించేందుకు అన్ని పార్టీలూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గతంలో సమావేశాలు జరిగిన తీరును ప్రస్తావించారు. రెండు సెషన్లలో పార్లమెంట్ సమావేశాల్లో గందరగోళం నెలకొంది. దాంతో పార్లమెంట్ ప్రతిష్ట దెబ్బతిందని, ఈ సమావేశాల్లోనైనా ప్రతిపక్ష నాయకులు, ఇతర ఎంపిలు చర్చల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షం సహకరిస్తేనే పార్లమెంట్ పని చేయడంతోపాటు చర్చలు జరుగుతాయన్నారు. ఈసారి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సమతుల్య బ్జడెట్‌ను ప్రవేశపెడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అధికార పక్షమే పార్లమెంట్‌ను స్తంభింపజేస్తూ? మంత్రి సుద్ధులు చెబుతున్నారని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

## ప్రధాని తాగే నీళ్లల్లో విషం కలుపుతారా

రాజధానిలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఆమ్‌ఆద్మీపార్టీ పై ప్రధాని మోదీ ధ్వజమెత్తారు. 'దిల్లీ మాజీ ముఖ్యమంత్రి హరియాణా ప్రజలపై అసహ్యకరమైన ఆరోపణలు చేశారు. ఓటమి భయంతో 'ఆపద' (ఆప్) నేతలు ఆందోళన చెందుతున్నారు. హరియాణా, దిల్లీలో నివసించే ప్రజలు ఒకరు కాదా..? హరియాణా ప్రజల బంధువులు దేశ రాజధానిలో లేరా..? తమ సొంత ప్రజలు తాగే నీటిని విషపూరితం చేస్తారా..? హరియాణా పంపుతున్న నీరు దిల్లీలో ప్రతిఒక్కరు వినియోగిస్తున్నారు. అందులో ఈ ప్రధాని కూడా ఉన్నారు' అని కేజ్రీవాల్ వ్యాఖ్యలను మోదీ (ఓనీటతి) తీవ్రంగా ఖండించారు. అలాగే దిల్లీలో కాంగ్రెస్, ఆప్ పాలనపై విమర్శలు చేశారు. 'ఆ రెండు పార్టీలు 25 సంవత్సరాలు దిల్లీని పాలించాయి. కానీ ప్రజల సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయి. ట్రాఫిక్ జామ్స్, నీళ్లు నిలవడం, కాలుష్యం.. ప్రతి సమస్యా అలాగే ఉంది. మీ ఓటు మాత్రమే వీటి నుంచి విముక్తి కలిగించగలదు. 11 ఏళ్లపాటు పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తిచేయాలి. 25 సంవత్సరాల భవిష్యత్తు ప్రణాళికను వేయాలి. 25 సంవత్సరాలు ఆ రెండు పార్టీల పాలన చూశారు. ఇప్పుడు కమలానికి ఓ అవకాశం ఇవ్వండి' అని ఓటర్లను కోరారు.

## 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్

**న్యూఢిల్లీ,జనవరి29( వెలుతురు):**

ఢిల్లీ శాసనసభ ఎన్నికలకు కొన్ని రోజులకు ముందు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోను బుధవారం విడుదల చేసింది. రాజధానిలో అధికారంలోకి వచ్చినట్లయితే, కుల గణన నిర్వహిస్తామని, పూర్వాంచలీలకు ఒక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేస్తామన కాంగ్రెస్ వాగ్దానం చేసింది. 2013లో ఆప్ చేతిలో అధికార చ్యుతి పొందిన కాంగ్రెస్ మహిళలకు నెలకు రూ. 2500 గ్రాంట్ ఇస్తామని, 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని, రూ. 500 ధరకు ఎల్‌పిజి సిలిండర్లు సమకూరుస్తామని కూడా వాగ్దానం చేసింది. పార్టీ గ్యారంటీల్లో రూ. 25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా సదుపాయం, ఉచిత రేషన్ కిట్లు పంపిణీ కూడా ఉన్నాయి. మేనిఫెస్టోను 22 ప్రధాన దృష్టి రంగాలుగా విభజించడమైంది. ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ మేనిఫెస్టోను విడుదల చేశారు. కాంగ్రెస్ కమ్యూనికేషన్ల ఇన్‌చార్జి జైరామ్ రమేష్ ఆయన వెంట ఉన్నారు. విద్యాధిక నిరుద్యోగ యువతకు ఒక సంవత్సరానికి నెలకు రూ. 8500 ఆర్థిక సహాయాన్ని కూడా మేనిఫెస్టో వాగ్దానం చేస్తోంది. రూ. 5 ధరకు భోజనం సరఫరా చేసే 100 ఇందిరా క్యాంటీన్లను నగర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తామని కూడా పార్టీ ప్రతిపాదించింది. కాలుష్యం విషయంలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వాన్ని, ఆప్ నాయకత్వంలోని ఢిల్లీ ప్రభుత్వాన్ని జైరామ్ రమేష్ తూర్పారబట్టారు. సంక్షోభం పరిష్కారంలో అవి విఫలమయ్యాయని రమేష్ ఆరోపించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరగనున్నాయి. ఫలితాలను 8న ప్రకటిస్తారు.

## మహాకుంభ్ దుర్ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి



ప్రధాని మోదీ సమీక్షిస్తూనే ఉన్నారు. తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని ప్రధాని ఆదేశించారు. యూపీ ప్రభుత్వ అధికారులతో ఆయన టచ్‌లోనే ఉన్నారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు చేపట్టాల్సిన చర్యల్ని ఆయన సూచించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కూడా యూపీ సీఎంతో పరిస్థితి గురించి తెలుసుకున్నారు. మహాకుంభమేళా లో తొక్కిసలాట జరగడంతో భక్తులకు యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ విజ్ఞప్తి చేశారు. గంగామాతకు సమీపంలోని ఘాట్ వద్ద స్నానాలు చేయాలని సూచించారు. త్రివేణి సంగమం కేంద్రం వైపు వెళ్లి మొక్కులు చెల్లించడానికి ఎవరూ వెళ్లొద్దంటూ భక్తులను కోరారు. అమృత స్నానం కోసం చాలా ఘాట్‌లు ఏర్పాటు చేశామని, అక్కడ స్నానాలు చేయాలని కుంభమేళాలో ప్రచారం చేశారు. మౌని అమవాస్య సందర్భంగా యుపిలోని ప్రయాగ్ రాజ్ కు భక్తులు తండోపతండాలుగా తరలి రావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో 20మృతి చెందగా 50 మందికి పైగా భక్తులు తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే.ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక కుంభమేళాలో విషాదం చోటుచేసుకోవడంతో అంతా దిగ్భ్రాంతి నెలకొంది. మౌని అమావాస్య సందర్భంగా నెలకొన్న రద్దీ కారణంగా తొక్కిసలాట జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు అన్నివిధాలా అండగా ఉంటామన్నారు. 'ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో చోటుచేసుకున్న విషాదం తీవ్ర విచారకరం. ఈ ఘటనతో తమ ప్రియమైన వారిని కోల్పోయిన భక్తులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. బాధితులకు స్థానిక యంత్రాంగం అన్నివిధాలా సాయం చేస్తోంది. దీని గురించి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తోనూ మాట్లాడా. రాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నా' అని మోదీ తన 'ఎక్స్' ఖాతాలో రాసుకొచ్చారు.మౌని అమావాస్య సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాల కోసం భక్తులు పోటెత్తారు. ఈక్రమంలోనే బుధవారం తెల్లవారుజామున రద్దీ విపరీతంగా పెరిగిపోయింది. బారికేడ్లు విరగడంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో కనీసం 20 మంది మృతిచెందినట్లు పలు మీడియా కథనాలు చెబుతున్నాయి. అయితే, యూపీ సర్కారు మాత్రం మృతుల సంఖ్యపై అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.

# పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

సంబంధించిన ముసాయిదా నివేదిక సిద్ధమైందని, ఫిబ్రవరి 2వ తేదీ నాటికి కేబినెట్ సబ్ కమిటీకి సమర్పిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సమావేశానికి రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఫిబ్రవరి 2 తరువాత ఇప్పటికే పంచాయితీల్లో గతేడాది 2024, ఫిబ్రవరి1న సర్పంచ్ పదవీకాలం ముగియగా.. ప్రత్యేక అధికార పాలన వచ్చింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే 15 రోజుల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిం చేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధంగా ఉంది. ఈ మేరకు ఓటర్ల జాబితాలను సైతం సిద్ధం చేసిన విషయం తెలిసిందే. పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ఉన్నాయి. దీంతో ప్లలెలకు కేంద్రం నుంచి గ్రాంట్లు రావడం లేదు. త్వరగా ఎలక్షన్లు నిర్వహిస్తే కేంద్రం నిధులు వస్తాయి.

ఫిబ్రవరి 2న కేబినెట్ సబ్ కమిటీకి రిపోర్టు అందితే.. ఆ నివేదికపై చర్చించేందుకు రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై దానిని ఆమోదిస్తుంది. తర్వాత బీసీ గణనకు సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు ఖరారు చేసే అవకాశం ఉంటుంది. అదే సమయంలో ఎలాంటి అడ్డంకులు రాకుండా ఉండేందుకు న్యాయనిపుణులతో రివ్యూ చేయించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రకియను ఫిబ్రవరి రెండో వారంలోగా నిర్వహించాలని నెలాఖరులోగా పంచాయతీ ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తున్నట్టు ప్రచారం సాగుతోంది. ఫిబ్రవరి 2లోపు డెడికేషన్ కమిషన్ రిపోర్టు ఇవ్వనుంది. రిపోర్టు వచ్చిన తర్వాత మరోసారి అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు. మరోవైపు ఫిబ్రవరిలోనే పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సమావేశంలో పంచాయితీరాజ్ ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకుంటారని అంతా భావించారు. కానీ పంచాయతీ ఎన్నికలపై తెలంగాణ ప్రభుత్వం తర్జన భర్జనకు గురవుతోంది. ఫిబ్రవరి 2 లోపు కేబినెట్ సబ్ కమిటీకి అందిస్తామని డెడికేషన్ కమిషన్ ప్రభుత్వానికి తెలిపింది.

ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 2 తరువాత మరోసారి సమావేశమై పంచాయతీ ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుకు ఉన్న అవకాశాలను ప్రభుత్వం అన్వేషిస్తోంది. రిజర్వేషన్లపై పాత పద్ధతిలోనే వెళ్లాలా లేక న్యాయ స్థానాలలో పెంచుకునే అవకాశం పొందాలా అనేదానిపై సర్కార్ తర్జన భర్జనకు గురవుతోంది. న్యాయ నిపుణుల సలహా మేరకు ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే పంచాయితీల్లో గతేడాది 2024, ఫిబ్రవరి1న సర్పంచ్ పదవీకాలం ముగియగా.. ప్రత్యేక అధికార పాలన వచ్చింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే 15 రోజుల్లో ఎలక్షన్స్ నిర్వహిస్తామని ఎన్నికల సంఘం అధికారులు చెబుతున్నారు.

# మహాకుంభమేళాలో భారీ విషాదం

అక్కడ పోస్టు మార్టం నిర్వహించిన తరవాత మృతదేహాలను బంధువుకలు అప్పగించనున్నారు. తొక్కిసలాట వల్ల 13 అకాడాలు అమృత స్నానం రద్దు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో వాళ్లు ప్రకటన జారీ చేశారు. త్రివేణి సంగమంలో తొక్కిసలాట జరిగిన ప్రదేశానికి ఉదయం సుమారు 70 అంబులెన్సులు చేరుకున్నాయి. దాదాపు మూడు గంటల పాటు తరలింపు ప్రక్రియ జరిగింది. అమావాస్య రోజున స్నానం చేయాలన్న ఉద్దేశంతో.. కోట్ల సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారు. అధికారులు అంచనా ప్రకారం.. ఇప్పటికే 5 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్ పరిసరాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు సాయంత్రం వరకు ఆ సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి.మౌని అమావాస్య కారణంగా నెలకొన్న రద్దీతో తొక్కిసలాట ఘటన చోటుచేసుకొని పదుల సంఖ్యలో భక్తులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. అనేకమంది గాయపడ్డారు. ఆ భయానక క్షణాలను కొంతమంది ప్రత్యక్ష సాక్షులు మీడియాతో పంచుకున్నారు. విపరీతమైన రద్దీ వల్ల ఎటు వెళ్లాలో తెలియక గందరగోళ పరిస్థితి నెలకొందని తెలిపారు. చీకట్లో కన్పించని చెత్త బుట్టలు కాళ్లకు తగలడంతో చాలామంది కింద పడిపోయారని పేర్కొన్నారు. 'తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మౌని అమావాస్య నేపథ్యంలో త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు చేసేందుకు ఒక్కసారిగా భక్తులు బయల్దేరారు. తలపై పెద్దపెద్ద లగేజీలతో భక్తులు తరలివచ్చారు. అయితే, ఎటునుంచి వెళ్లాలి.. ఎక్కడ స్నానమాచరించాలన్న దానిపై ఎవరికీ అవగాహన లేదు. పైగా.. యాత్రికుల కోసం ఈ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో ఇనుప చెత్త డబ్బాలను ఏర్పాటుచేశారు. చిమ్మచీకట్లో అవి ఎవరికీ కన్పించలేదు. దీంతో వాటికి తగిలి చాలామంది కింద పడిపోయారు. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగింది' అని ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపారు. చెత్త డబ్బా తగిలి తాను కూడా కింద పడిపోయాయని, ఎలాగోలా అక్కడినుంచి కుటుంబంతో బయటపడ్డానని చెప్పారు. వేరే భక్తులను కాపాడే క్రమంలో స్వల్పంగా గాయపడినట్లు వివరించారు. మరో ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ.. 'ఈ ప్రాంతం నుంచి బయటకు వెళ్లే మార్గాలు పూర్తిగా మూసుకుపోయాయి. దానివల్లే పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. చాలామంది మా కళ్ల ముందే కింద పడిపోయారని తెలిపారు. త్రివేణి సంగమానికి కిలోమీటరు దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. భక్తులంతా సంగమం ప్రధాన ఘాట్ వద్దే స్నానాలు చేసేందుకు యత్నించగా ఆ మార్గంలోని బారికేడ్లు విరిగి తొక్కిసలాట చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అయితే, మృతుల సంఖ్యపై యూపీ సర్కారు ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. తొక్కిసలాట ఘటనతో త్రివేణి సంగమం వద్ద కొంతసేపు పుణ్య స్నానాలను నిలిపివేశారు. పరిస్థితి అదుపులోకి వచ్చిన తర్వాత పునరుద్ధరించారు. మౌని అమావాస్యను పురస్కరించుకొని భక్తులు పెద్దఎత్తున ప్రయాగ్‌రాజ్ కు చేరుకున్నారు. బుధవారం తెల్లవారుజాము నుంచి ఉదయం 9 గంటల వరకు దాదాపు 3 కోట్ల మంది పుణ్య స్నానమాచరించినట్లు అధికారులు తెలిపారు. 12 పూర్ణ కుంభమేళాలతో సమానమైన మహా కుంభమేళాను 144 ఏళ్లకోసారి నిర్వహిస్తారు. అందుకే ఈసారి భక్తుల తాకిడి విపరీతంగా ఉంది. జనవరి 13న మొదలైన ఈ మహా కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు కొనసాగనుంది. ఇప్పటివరకు 20 కోట్ల మందికి పైగా భక్తులు కుంభమేళాను దర్శించుకొని పుణ్య స్నానాలు ఆచరించారు.

# రాష్ట్ర ప్రభుత్వం హామీల అమలులో విఫలం

- **సీఎం హామీలనే అమలు చేయలేకపోతే, మీ ఆధ్వర్యంలో పనిచేసే అధికారులు ఏ విధంగా జవాబుదారీ తనంతో పనిచేయగలరు?**
- **తెలంగాణ సీఎం హామీలు అమలు కాలేదంటే దేశం ద్రుష్టిలో తెలంగాణ సమాజాన్ని పలుచన చేయడమే**
- **6 గ్యారంటీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారు**
- **ఇకనైనా వెంటనే అర్హులైన వారందరికీ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇండ్లను అందించాలి**
- **కేంద్ర ప్రభుత్వమే ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తోంది**
- **తెలంగాణ ప్రజలందరికీ తెలిసేలా రేషన్ షాపుల వద్ద, రేషన్ కార్డులపైన ప్రధానమంత్రి ఫోటోను ఉంచాలి**
- **ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా మంజూరయ్యే ఇండ్లకు ఆ పేరును యధాతథంగా కొనసాగించాలి**
- **లేనిపక్షంలో ప్రజా తిరుగుబాటు తప్పదు**
- **జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి**

**హైదరాబాద్ వెలుతురు జనవరి 29:**

రాష్ట్రంలోని అర్హులందరికీ రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇండ్లు, రేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని కోరుతూ

రాష్ట్రంలోని అర్హులైన వారందరికీ రైతుభరోసా, ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాలను జనవరి 26 నుండి అమలు చేస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం అందులో 3 శాతం మందికి కూడా నేటికీ లబ్ధి చేకూర్చకపోవడం అత్యంత బాధాకరం. రాష్ట్ర వ్యాప్తంగా 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో ఏటా 20 వేల కోట్ల రూపాయలను జమ చేస్తామని మీరే స్వయంగా హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని 10 లక్షల మంది వ్యవసాయ కూలీల కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో ప్రతి ఏటా 12 వేల రూపాయల చొప్పున జమ చేస్తామని బహిరంగ సభల్లోనే భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో కొత్తగా 40 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా సన్నబియ్యం కూడా సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. అట్లాగే ఈ ఏడాది నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల ఇండ్లను నిర్మిస్తామని ప్రకటించారు. ఇవన్నీ జనవరి 26 నుండే అమలు చేస్తామని, ఈనెలాఖరుకల్లా ఆయా రైతులందరి ఖాతాల్లో రైతు భరోసా నిధులను కూడా జమ చేస్తామని వాగ్దానం చేశారు.

కానీ మీరు ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటీ పూర్తిగా అమలు చేయలేకపోయారు. రాష్ట్రంలో 12,991 గ్రామ పంచాయతీలుండగా, మండలానికి ఒక గ్రామం చొప్పున 561 గ్రామాలను మాత్రమే ఎంపిక చేసి పైన పేర్కొన్న నాలుగు పథకాల లబ్ధి దారులను గుర్తించి వాటికి సంబంధించి మంజూరు పథకాలను మంజూరు చేయడం విస్మయం కలిగిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 70 లక్షల మంది అర్హులైన రైతులుంటే, నేటి వరకు 4,41,911 మంది రైతుల ఖాతాల్లోనే ఎకరాకు రూ.6 వేల చొప్పున జమ చేయడం బాధాకరం. అట్లాగే వ్యవసాయ భూమిలేని 10 లక్షల మంది కూలీల కుటుంబాల బ్యాంకుల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఎకరాకు రూ.6 వేల చొప్పున డబ్బులు జమ చేస్తామని హామీ ఇచ్చిన మీరు నేటి వరకు 20 వేల 336 మంది ఖాతాల్లోనే డబ్బులు జమ చేశారు. మిగిలిన 9 లక్షల 79 వేల మందికిపైగా కూలీలకు రైతు భరోసా పైసలే ఇవ్వకపోవడం దుర్మార్గం.

రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం నిన్నటి వరకు 42 వేల 267 మందిని మాత్రమే గుర్తించడం విస్మయం కలిగిస్తోంది. అంటే 99 శాతం మంది అర్హులకు నేటికీ రేషన్ కార్డులు అందలేదని మీ గణాంకాలు చెబుతున్నాయి. అట్లాగే రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల కోసం అందిన 70 లక్షలకు పైగా దరఖాస్తుల్లో దాదాపు 40 లక్షల మంది పేదలు ఇండ్లకు అర్హులని తేలింది. వీటిలో గ్రేటర్ హైదరాబాద్ లో 10 లక్షల కుటుంబాలకు, ఇతర ప్రాంతాల్లో 30 లక్షల కుటుంబాలకు ఇండ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం నేటి వరకు 72 వేల 406 మందికి మాత్రమే ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. మొత్తంగా పై నాలుగు పథకాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అర్హులుగా తేల్చిన కుటుంబాల్లో 3 శాతం మందికి కూడా నేటి వరకు లబ్ధి చేకూర్చకపోవడం సిగ్గు చేటు.

స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో ముఖ్యమంత్రులు ప్రజలకు ఒక మాట ఇచ్చారంటే అదే శాసనంగా అమలయ్యేది. కానీ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక సీఎం పదవి చేపట్టిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గానీ, ప్రస్తుత ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న మీరు గాని ఏనాడూ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోవడం బాధాకరం. ఈ విషయంలో మీరు అనుసరిస్తున్న వైఖరి ముఖ్యమంత్రి పదవికే కళంకం తెచ్చేదిగా ఉంది. సీఎం హోదాలో ఉంటూ మీరు ఇస్తున్న హామీలనే అమలు చేయలేకపోతే, మీ ఆధ్వర్యంలో పనిచేసే అధికారులు ఏ విధంగా జవాబుదారీ తనంతో పనిచేయగలరో ఒకసారి ఆలోచించండి. మీ తప్పుడు హామీలను నమ్మి అవి అమలు కాక తెలంగాణ ప్రజలు తీరని ఆవేదనతో ఉన్నారు. పైగా ముఖ్యమంత్రి హోదాలో ఇచ్చిన మాటను తప్పడమంటే మొత్తం తెలంగాణ సమాజాన్నే పలుచన చేయడమే అవుతుందని గుర్తుంచుకోవాలి.

వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చినా నేటికీ వాటిని అమలు చేయడంలో మీరు దారుణంగా విఫలమయ్యారు. ఆశ్చర్యపోయే విషయమేమిటంటే ఈ ఆర్థిక సంవత్సరంలో (2024–25) ఇండ్ల నిర్మాణం కోసం రాష్ట్ర బడ్జెట్ లో రూ.7 వేల కోట్లకుపైగా నిధులు కేటాయించిన ప్రభుత్వం నేటికీ అందులో నయాపైసా ఖర్చు చేయలేదు. ఒక్కటంటే ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వ హామీలకు, ఆచరణకు పొంతన లేదని, ముఖ్యమంత్రిగా మీరు ఇచ్చిన హామీలన్నీ డొల్ల అని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలో మీరే ఆలోచించండి. ఈ విషయంలో మీరు వ్యవహరిస్తున్న తీరు మీకు ముఖ్యమంత్రి పదవికి ఏ మాత్రం వన్నె తెచ్చేది కాదు. ఇకనైనా మీరు 6 గ్యారంటీలతోపాటు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తక్షణమే అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. అట్లాగే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇండ్లను అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈనెలాఖరులోగా అందించి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతున్నాం. దీంతోపాటు కేంద్ర ప్రభుత్వమే ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తున్న నేపథ్యంలో ఈ విషయం తెలంగాణ ప్రజలందరికీ తెలిసేలా రేషన్ షాపుల వద్ద, రేషన్ కార్డులపైన గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారి ఫోటోను కూడా ఉంచాలని, దీంతోపాటు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా మంజూరయ్యే ఇండ్లకు ఆ పేరును కొనసాగించాలని కోరుతున్నాం. అట్లాగే లేనిపక్షంలో ప్రజా తిరుగుబాటు తప్పదని, జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నాం.

## విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించిన జగన్

తరగతి పుస్తకాలు సరిగా చదవలేని పరిస్థితి నెలకొందన్నారు. గత ప్రభుత్వపు పాలకులు అడ్డగోలు జీవోలు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారన్నారు. అక్షరాలు, అంకెలు కూడా గుర్తుపట్టలేని స్థితిలో విద్యార్థులు ఉన్నారని, స్కూళ్లలో తాగునీరు, మరుగుదొడ్లు లాంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని విమర్శించారు. ఎనిమిదో తరగతి విద్యార్థుల్లో దాదాపు సగం మంది రెండో తరగతి పుస్తకాలు కూడా సరిగా చదవలేని స్థితిలో ఉన్నారని, విధ్వంసానికి గురైన విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు ఏడు నెలలుగా అనేక చర్యలు తీసుకున్నానని వివరించారు. నిరంతరం అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలు తెలుసుకుంటూ అనేక మార్పులకు నాంది పలికానని చెప్పారు. ప్రభుత్వ విద్యావ్యవస్థలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారో తెలుసుకుని, మారుతున్న కాలానికి తగ్గట్టుగా పాఠ్యప్రణాళిక సిద్ధం చేయడం, విలువలతో కూడిన విద్య అందించే ప్రయత్నాలు చేయడం ప్రారంభించామన్నారు. విద్యార్థులకు క్రీడలతో సహా ఇతర రంగాల్లో కూడా గైడెన్స్ ఇవ్వడం, పాఠశాలలో కనీస మౌలికవసతులు కల్పించడం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడం మొదలైన అనేక అంశాలపై దృష్టి పెట్టి పనిచేస్తున్నామన్నారు. త్వరలోనే ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందించి ప్రజలు, విద్యావేత్తల అభిప్రాయాలు తెలుసుకోబోతున్నామని లోకేష్ ప్రకటించారు. విధ్వంసానికి గురైన విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు ఏడు నెలలుగా అనేక చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. నిరంతరం అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలు తెలుసుకుంటూ అనేక మార్పులకు నాంది పలికానని వెల్లడించారు. త్వరలోనే ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందించి ప్రజలు, విద్యావేత్తల అభిప్రాయాలు తెలుసుకోబోతున్నామన్నారు.

# మహా కుంభ మేళా లో తిక్కిసలాట పట్ల మంత్రి సురేఖ దిగ్బ్రాంతి



( రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 29:**

ప్రయాగ్ రాజ్ లోని మహాకుంభ మేళాలో మౌని అమావాస్య సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటన పట్ల మంత్రి సురేఖ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో పలువురు భక్తులు ప్రాణాలు కోల్పోవడంతో పాటు, మరికొందరు గాయాలపాలు కావడం పట్ల మంత్రి సురేఖ తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. 70 ఏళ్ళ క్రితం ప్రయాగ్ రాజ్ లో జరిగిన కుంభమేళాలో మౌని అమావాస్య రోజునే జరిగిన తొక్కిసలాటలో వందల సంఖ్యలో భక్తులు మరణించిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేసుకున్నారు. ఈ ప్రమాదాన్ని దురదృష్టకర సంఘటనగా మంత్రి సురేఖ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో వసంత పంచమి, అచల నవమి, మహాశివరాత్రి వంటి ముఖ్యమైన రోజులున్నందున మహాకుంభమేళాకు భక్తులు భారీ సంఖ్యలో వచ్చే పరిస్థితుల నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సురేఖ ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తుల కుటుంబ సభ్యులకు మంత్రి సురేఖ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయాలపాలైన యాత్రికులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# వచ్చే వేసవి లో నీటి సమస్యలు లేకుండా చూడాలి

## - మంత్రి సీతక్క

- **మిషన్ భగీరథ కార్యాలయంలో జరిగిన అధికారుల సమీక్షా సమావేశం**



( రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 29:**

ఎర్రమంజిల్‌లోని మిషన్ భగీరథ కార్యాలయంలో అధికారులతో బుధ వారం నాడు మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సమీక్ష సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ వచ్చే వేసవిలో తాగు నీటి సమస్యలు లేకుండా అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తదుపరి కార్యాచరణ చర్యలను తీసుకోవాలని సూచించారు, అలాగే ఫిబ్రవరి 1 నుండి 10 వరకు సమ్మర్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీచేశారు, తాగు నీటికి ఇబ్బందులు ఏదైనా ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని అలాగే నీటి సమస్యతో నీటి సరఫరాలో సమస్యలు తలెత్తినా ప్రత్యామ్నాయ పద్ధతిలో నీరు సరఫరా చేసేలా ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీచేశారు, ఈ సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ, నీటి పారుదల శాఖాధికారులు, జలమండలి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధ (ఏఐ)తో ఇందిరమ్మ ఇండ్ల పథకం

(మొదటి పేజీ తరువాయి..)

నిర్ణయించినట్లు వెల్లడించారు. పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక చేపట్టేందుకు ఇప్పటికే ప్రత్యేక యాప్‌ను రూపొందించి సర్వే నిర్వహించడం జరిగిందని ఇండ్ల నిర్మాణం, చెల్లింపులలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా రాష్ట్రంలో ఎక్కడినుంచైనా రోజువారీగా ఇండ్ల నిర్మాణ పురోగతిని పర్యవేక్షించేలా ఏఐని ఉపయోగించుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. నిజమైన నిరుపేదలను గుర్తించేందుకు అత్యాధునిక సాంకేతిక విధానాలను అమలు చేస్తున్నామన్నారు. మొబైల్ యాప్ ద్వారా నిర్వహించిన సర్వే వివరాలను క్లౌడ్ ఆధారిత కృత్రిమ మేధస్సు ( ఎ.ఐ) టెక్నాలజీతో సరిపోలుస్తూ అనర్హులను గుర్తించి అర్హులను ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. ఇండ్ల నిర్మాణానికి సంబంధించి నాలుగు దశల్లో చెల్లింపులు చేస్తామని, ఈ చెల్లింపుల్లో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా ఎప్పటికప్పుడు చెల్లించేలా ఏఐ టెక్నాలజి ని వాడుకోవాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. రాజకీయ ప్రమేయానికి తావు లేకుండా, ఇతర ప్రభావిత విభాగాల జోక్యం లేకుండా లబ్దిదారుల ఎంపిక జరిగేలా ఈ విధానాలు సహకరిస్తాయని, అనర్హులు ఎవరైనా ఉంటే పూర్తిగా గుర్తించే అవకాశాలు ఈ నూతన సాంకేతిక విధానం వలన సాధ్యపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన 4 ప్రతిష్టాత్మక పథకాలలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ఒకటి. దీనిలో తొలి విడతగా నివాస స్థలం కలిగిన 72 వేల మంది లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేయడం జరిగిందని ఈ ఇండ్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తొలివిడత ఇండ్ల మంజూరులో అత్యంత నిరుపేదలు, వికలాంగులు, వితంతువులు, ట్రాన్స్‌జెండర్లకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ సెక్రెటరీ శ్రీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సాధికారతతో వికసిత భారత్

- **ఎన్ఐఆర్డీ డైరెక్టర్ జనరల్ నరేందర్ కుమార్**
- **హైదరాబాద్ లో 16వ ఆదివాసీ సమ్మేళనం ప్రారంభం**

**వెలుతురు హైదరాబాద్ 29 జనవరి, 2025:**

మూలాలను విస్మరించకుండా ఆదివాసీ యువత జాతి సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలని, తద్వారా వికసిత భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఎన్ఐఆర్డీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ నరేందర్ కుమార్ అన్నారు. హైదరాబాద్ లోని సీటీఐ ఆడిటోరియంలో నెహ్రూ యువకేంద్రం, కేంద్ర హోంశాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న 16వ ఆదివాసీ సమ్మేళనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఏడురోజుల పాటు కొనసాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ ఆదివాసీల అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సుసాధ్యమన్నారు. గౌరవ అతిథిగా హాజరైన రవాణా శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ రమేశ్ మాట్లాడుతూ అందరూ రహదారి భద్రత నిబంధనలు పాటించాలని కోరారు. మరో గౌరవ అతిథి, ఐసీఎం డైరెక్టర్ ఆర్. గణేశన్ తమ సంస్థ ఔన్నత్యాన్ని వివరించారు. వారం పాటు ఆదివాసీ, గిరిజన సంస్కృతిని చాటేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమానికి యువజన సంక్షేమ అధికారి కుష్బూ గుప్త సమన్వయకర్తగా వ్యవహరించారు. ఛత్తిస్ గఢ్, జార?ండ్, మహారాష్ట్రల నుంచి 220 మంది యువతీయువకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్ర ఏపీఏ యాదగిరి, ఎక్స్ వలంటీర్ వి. మధు కల్యాణ్, ఇందిరా గాంధీ జాతీయ అవార్డు గ్రహీత ఉప్పు ఆదిత్య, ఇతర వలంటీర్లు ఎం. శివ, అజిత్ తుత్తూరు, పవన్, పార్థివ్, ఎం విష్ణు తదితరులు పాల్గొన్నారు.






# హైదరాబాద్ యూనియన్ ఆఫ్ కు సుధీర్ఘ చరిత్ర ఉంది

- **మీడియా డైరీ ఆవిష్కరణలో మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీధర్ బాబు లు**

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 29:**

హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (HUJ) సుదీర్ఘ చరిత్ర కలిగి ఉందని, ఎందరో సీనియర్ పాత్రికేయులు ఈ సంఘంలో బాధ్యులుగా కొనసాగి, జర్నలిస్టులకు విశిష్ట సేవలందించిన జ్ఞాపకం ఉందని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబులు కొనియాడారు.సమగ్ర మీడియా సమాచారంతో ప్రతి ఏటా జనవరి నెలలో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్.యూ.జే ) సంఘ ఆనవాయితీగా డైరీని ఆవిష్కరిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 2025 మీడియా డైరీని హెచ్.యూ.జే అధ్యక్షులు శిగ శంకర్ గౌడ్ అధ్యక్షతన హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి , టియుడబ్ల్యూజే అధ్యక్షులు కె.విరాహత్ అలీ తో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనీల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ,ఎమ్మెల్సీ బలమూర్ వెంకట్, కార్పొరేషన్ చైర్మన్ ఫహీమ్ ఖురేషి,తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టులసంఘం(టీయూడబ్ల్యూజే)ఉప ప్రధాన కార్యదర్శి కల్లూరి రాములు, టియుడబ్ల్యూజే కార్యదర్శి వరకాల యాదగిరి, హెచ్ యూ జే కార్యదర్శి అబ్దుల్ హమీద్ షౌకత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌస్ మోహియుద్దీన్, అనీల్, హెచ్.యూ.జే ఉపాధ్యక్షుడు ఇబ్రహీం తదితరులు హాజరయ్యారు.



# ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో మెరుగైన ఫలితాల లక్ష్య సాధనకు ప్రత్యేక కృషి చేయాలి

- **ఉత్తమ ఫలుతాలు వచ్చేలా మనస్ఫూర్తిగా పనిచేయాలి**
- **త్వరలో పాఠశాలలు, కళాశాలలో ఆకస్మిక తనిఖీలు చేస్తా**
- **తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఉపాధ్యాయుడు సామజిక బాధ్యతగా విద్యార్థులను జ్ఞానవంతులను చేయాలి**
- **తెలంగాణ నిర్మాణంలో పిల్లలను జ్ఞానవంతులను తయారు చేయాలి**
- **ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ద పెట్టి ఉత్తీర్ణత అయ్యేలా చూడాలి**
- **విద్యార్థులకు మాట్లాడం, రాయడం, సమస్య వస్తే ధైర్యంగా ఎదుర్కొనే నైపుణ్యాలను పెంపొందించేలా ప్రత్యేక తర్ఫీదు ఇవ్వాలి**
- **మెరుగైన ఫలితాల కోసం స్పెషల్ క్లాస్ లు, స్లిప్ టెస్ట్ నిర్వహించాలి**
- **కార్యచరణ రూపొందించుకొని వంద శాతం పిల్లలు ఉత్తీర్ణత సాధించేలా చర్యలు చేపట్టండి**
- **అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టి పాఠశాలలను తనిఖీ చేయాలి**
- **రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్ వెలుతురు జనవరి 29:**

జీవితంలో ఎస్ఎస్సి పరీక్ష ఉత్తీర్ణత తొలి మెట్టని ప్రతి విద్యార్థి పై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో మెరుగైన ఫలితాల లక్ష్య సాధనకు కృషి చేయాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో పదవ తరగతి, ఇంటర్మీడియేట్ లో ఉత్తీర్ణత శాతం పెంపు పై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు జీవితంలో తొలిమెట్టని ప్రతి విద్యార్థి ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఎస్ఎస్సి, ఇంటర్మీడియేట్ లో మెరుగైన ఫలితాలు సాధించే విదంగా విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించి సాధించేలా కృషి చేయాలన్నారు. హైదరాబాద్ జిల్లాలోని పాఠశాలల్లో ఉన్న టీచర్ల కొరత పూర్తి చేసామని అలాగే అన్ని సబ్జెక్ట్స్ లకు టీచర్స్ ఉన్నారని అన్నారు. అన్ని పాఠశాలలో మౌలిక సదుపాయలు కల్పించామని, పిల్లలో పరీక్షల భయం ఉండకుండా ముందుగా ప్రత్యేక తరగతులులలో స్లిప్ టెస్ట్స్, గత ప్రశ్న పత్రాలపై పరీక్షలు నిర్వహించాలని సూచించారు. బంగారు తెలంగాణ నిర్మాణం కోసం జ్ఞానవంతులను తయారు చేయడానికి ఉపాధ్యాయులు తమ యొక్క జ్ఞానాన్ని అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థి లో మాట్లాడే గలిగే, మెరుగ్గా రాయగలిగే, సమస్య వస్తే ధైర్యంగా ఎదుర్కొనే పుణ్యాలను విద్యార్థులలో పెంపొందించాలని అన్నారు. హైదరాబాద్ జిల్లాను ఎస్ఎస్సి ఇంటర్మీడియట్ పరీక్షల రిజల్ట్స్ లో టాప్ లో ఉండేలా చూడాలని ఆదేశాల పని చేసిన ఉపాధ్యాయులకు 15 ఆగస్ట్ న అవార్డు ఇచ్చి సన్మానించడం జరుగుతుందన్నారు.విద్యార్థులు ఏ సబ్జెక్టులలో వెనుకబడి ఉన్నారో గుర్తించి వారికి ప్రత్యేక శ్రద్ధ చూపించి మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. వచ్చే జూన్ లో విద్యాపరమైన అంశాల పై సమావేశం ఏర్పాటు చేయాలని డిఈఓ ను ఆదేశించారు. మంత్రి ఈ సందర్భంగా గత సంవత్సరంలో జిల్లాలో పదవతరగతి ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ శాతం ఈ ఈ సంవత్సరంలో ఉత్తీర్ణత శాతం పెరిగేందుకు అధికారులు తీసుకున్న చర్యలపై మండలాల వారీగా సమీక్షించారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మెరుగైన ఫలితాల సాధనకు ప్రత్యేక కృషి చేయాలని అన్నారు. అన్ని పాఠశాలలో ఎక్కడకూడా సబ్జెక్ట్ టీచర్ల కొరత లేదని మాథ్స్, సైన్స్ సబ్జెక్ట్స్ లలో వెనుకంజలో ఉన్న పిల్లలకు ప్రత్యేక బోధన కల్పించాలని సూచించారు. అదేవిదంగా పరీక్షలంటే పిల్లలలో భయం లేకుండా మెరుగైన విద్యాబోధనతో జిల్లాలో ఉత్తీర్ణత శాతం పెంచాలని అన్నారు. పిల్లలకు మార్గదర్శనం చేయాలని, ఏమైనా లోటుపాట్లు, సమస్యలు ఉంటే తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఈ.వెంకటాచారి, డిఈఓ రోహిణి, డి ఐ ఈ ఓ ఒడ్డెన్న, ఎస్సీ,ఎస్టీ, బి సి, మైనార్టీ సంక్షేమ అధికారులు కోటాజీ, ఆశన్న, ఇలియాస్ అహ్మద్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాలు, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాలు, లెక్చలర్స్ తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అవసరం

## - మంత్రి శ్రీధర్ బాబు










**వెలుతురు, హైదరాబాద్, జనవరి 29:**

చదువుతోపాటు విలువలతో కూడిన వ్యక్తిత్వాన్ని సంపాదించుకోవాలని విద్యార్థులకు ఐటీ మంత్రివర్యులు దుద్దుల్ల శ్రీధర్ బాబు బోధించారు బుధవారం ఘట్కేసర్ మండలంలోని ప్రతాప సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన వార్షికోత్సవానికి మంత్రి శ్రీధర్ బాబు. పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించారు చదువుతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని అందుకు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు వారిని వెన్నంటి ఉండి ప్రోత్సహించాలని తెలిపారు ఈ పోటీ ప్రపంచంలో నైపుణ్యంతో చిత్తశుద్ధి కృతనిశ్చయంతో చిన్నారులు ముందుండాలని కోరారు అనంతరం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ అన్ని సౌకర్యాలు అందించడం జరుగుతుందని వీటిని వినియోగించుకుని విద్యార్థులు రేపటి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్ది కోవాలని కోరారు స్కూల్ ప్రధానోపాధ్యాయులు రవికుమార్ ప్రజాప్రతినిధులకు జిల్లా కలెక్టర్ డీఈవో అందరికీ స్వాగతం పలికారు విద్యార్థులు చేసిన నృత్య కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి

# సంపాదకీయం..

## జవాబుదారీతనం లేని పాలక, ప్రతిపక్షాలు !

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల చివర్లో ప్రారంభమవుతున్న వేళ కొత్తగా ఆశలు చిగురిస్తున్నా.. అందుకు అనుగుణంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని భావించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే గత పదేళ్ల కాలంలో బడ్జెట్ సమావేశాల ద్వారా ఎలాంటి అద్భుతాలను చూడలేదు. ప్రజలు రక్తమాంసాలు ధారపోసి కడుతున్న పన్నులతో పాలకులు జలసాలు చేస్తున్నారు. ఫస్ట్‌క్లాస్ రైళ్లల్లో, విమానాల్లో తిరుగుతున్నారు. అందమైన భవంతుల్లో ఉంటున్నారు. తమ అవసరాలకు లెక్కకు మిక్కిలి ఖర్చు పెట్టుకుంటు న్నారు, తమకు అవసరమైన మేరకు జీతాలు పెంచేసుకుంటున్నారు. పెన్షన్లు పొందుతున్నారు. కానీ వీరంతా దేశం కోసం, ప్రజల కోసం ఏనాడూ ఆలోచించడం లేదు. ఒక్క సమస్యపైనా చర్చించడం లేదు. బడ్జెట్‌లో గొప్పగా కేటాయింపుల పేరుతో నిర్మలమ్మ విన్యాసాలు చూస్తూనే ఉన్నాం. ఉద్యోగాలు రావడంలేదు. ధరలు తగ్గడంలేదు. ఇన్‌కమ్ ట్యాక్స్ తిప్పలూ తగ్గడం లేదు. ఈ క్రమంలో బడ్జెట్ కొత్తగా ఉంటుందని ఎవరైనా భావించినా, ఊహించినా భంగపాటు తప్పదు. ఈ నెల 31న మొదలయ్యే తొలి విడత సమావేశాలు ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి. రెండవ విడత సమావేశాలు నెల రోజుల తర్వాత మార్చి 10 మొదలై ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి. గురువారం అంటే 30న అకిలపక్ష భేటీ యధావిధిగా ఉంటుంది. ఫలానా సమస్యలపై చర్చించాలని విపక్షాలు, సమావేశాలు సజావుగా సాగేలా చూడాలని ప్రభుత్వం కోరడం ఏటా జరుగుతున్న తంతు కావడం విశేషం. అందువల్ల మనం అద్భుతాలు సృష్టిస్తారని అనుకోవడానికి లేదు. ప్రధానంగా విపక్షం కూడా పెద్దగా సీరియస్‌గా ఉండడం లేదు. వారికి పదవులు, గద్దెనెక్కే వ్యూహాలపై ఉన్న ధ్యాస, ఆలోచన ప్రజల సమస్యలపై ఉండడం లేదు. అందుకే చిన్నచిన్న సమస్యలను పెద్దవిగా చూపుతూ ఆందోళనలుచేయడం, వాకౌట్లు చేయడం, సమావేశాలను వాయిదా వేయించడం వంటి విన్యాసాలతో సరిపుచ్చుతున్నారు. ఇకపోతే తొలివిడత సమావేశాలు ప్రారంభం రోజున అంటే 31న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి ప్రసగిస్తారు. ఇదికూడా ఆనవాయితీగా వస్తున్న ఆచారం. మర్నాడు, ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ 2025- 26 కు వార్షిక బడ్జెట్ ను పార్లమెంటులో ప్రవేశపెడతారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ను ప్రవేశ పెట్టడం ఒక విశేషం అయితే, ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో ఎన్‌డిఎ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెడుతున్న పూర్తి స్థాయి తొలి బడ్జెట్ కావడం మరో విశేషంగా చూడాలి. ఇవన్నీ కూడా యాంత్రికంగా సాగుతున్న తంతుగానే చూడాలి. వీరు బడ్జెట్ ప్రవేశ పెట్టడం, బాగుందని చంకలు గుద్దుకోవడం, బాగోలేదని విపక్షాలు విమర్శించడం కూడా యథాలాపంగా జరిగిపోతూ ఉంటుంది. అందుకే పార్లమెంట్ సమావేశాల పట్ల రాజకీయ వర్గాల్లోనే కాకుండా, సామాన్యులలో కూడా ఏయేటికాయేడు ఆసక్తి సన్నగిల్లుతోంది. ప్రజా సమస్యలు, ప్రభుత్వ విధానాలను చర్చించి, పరిష్కార మార్గాలు చూపించవలసిన పార్లమెంట్ సమావేశాలు మొక్కుబడిగా సాగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. ప్రజాస్వామ్యానికి దేవాలయం లాంటిదని పార్లమెంట్ గురించి గొప్పలు చెబుతున్న నేతలు కావచ్చు, అధికార ప్రతిపక్షాలు రెండూ కూడా పార్లమెంట్‌కు తగిన గౌరవం ఇవ్వడం లేదు. ఏదో మొక్కుబడి తంతుగా, సమావేశాలు నిర్వహించడమే కానీ, పద్ధతిగా, ప్రజాస్వామ్య బద్ధంగా సభను నిర్వహించాలనే ఆలోచన, ఇరుపక్షాల్లోనూ కనిపించడం లేదు. అందుకే బడ్జెట్ సమావేశాలే కాదు..ఎప్పుడు సమావేశాలు జరిగినా మమ అనిపించేస్తున్నారు. గత శీతాకా పార్లమెంట్ సమావేశాలు కూడా ఇలాగే ముగించేశారు. అంబేద్కర్‌న అమిత్ షా అవమానించాలన్న నెపంతో కాంగ్రెస్ నానా యాగీ చేసిన సంగతి దేశం మరచిపోలేదు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు, ప్రారంభమవుతున్నాయని అంటే, సమావేశాల్లో ఏయే అంశాలు చర్చకు వస్తాయి, ప్రజాసమస్యలు ఏ మేరకు చర్చకు వస్తాయి, అనే చర్చ ఒకప్పుడు జరిగేది. అధికార పార్టీ ఒళ్లు దగ్గర పెట్టుకుని ఉండేది. ప్రతిపక్షం కూడా ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సిద్ధం అయి వచ్చేది. ఇప్పుడా శ్రమ ఇరువర్గాలకు లేకుండా పోయింది. బడ్జెట్ సమావేశాలు అనగానే ధరలు తగ్గిస్తారా, పెంట్రోల్‌పై సుంకాలు ఎత్తేస్తారా, ఇనకమ్ ట్యాక్స్ స్లాబులు తగ్గుతాయా అని చూస్తుంటారు. కానీ ఇవేవీ పట్టడం లేదు. అంతెందుకు ఇవన్నీ చర్చించడానికి అసలు పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగుతాయా అన్నదే అనుమానం. ఎందుకంటే విపక్షాలు ఏదో ఒక గొడవను ముందుకు తీసుకుని వచ్చి బాయ్‌కాట్ చేయడం అలవాటు చేసుకున్నాయి. స్వాతంత్య్రం వచ్చిన తరవాత నుంచి ఏమో గానీ మన్మోమన్ నాటి నుంచి నేటి మోడీ వరకు పార్లమెంట్ సమావేశాలు, దేశంలో రాజకీయాలు దిగజారయని చెప్పడానికి సంకోచించాల్సిన పనిలేదు. సమావేశాలు జరిగినప్పుడల్లా ప్రజాధనం వృథా కావడం మినహా మరో ప్రయోజనం కానరావడం లేదు. దిగజారుతున్న పార్లమెంట్' ప్రమాణాలకు గత పార్లమెంట్ సమావేశాలన్నీ కళ్లకు కట్టాయి. అందుకే ఇప్పుడు బడ్జెట్ సమావేశాల్లో ఏదో పొడుస్తారని అనుకోవడానికి లేదు. పార్లమెంట్ సమావేశాల సమయం వృథా కారణంగా కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అవుతోంది. దీనికి పార్లమెంట్ సభ్యులు సమాధానం చెప్పాలి. ప్రజలకు జవాబుదారీతనం లేని ప్రజాస్వామ్యం అవసరమా అన్న చ ర్చ చేయాలి. పార్లమెంట్ సభ్యులను రీకాల్ చేయగలిగేలా రాజ్యాంగం ఉండాలి. ప్రజా ధనం వృథా చేయడం, వరుసగా కొందరే పార్లమెంట్ సభ్యులుగా ఎన్నిక కావడం వంటివన్నీ పోయినప్పుడే మన దేశం బాగుపడగలదు.




## జీవితంలో ఒక్కసారైనా
# ఈ రైల్వేస్టేషన్‌కు వెళ్లిరండి

ప్రపంచంలోని అన్ని దేశాలు వేరు.. భారతదేశం వేరు. భౌగోళిక స్వరూపంగానే కాకుండా ఎన్నో ప్రకృతి సౌందర్యాలకు నెలవు. ఇటువంటి కర్మభూమిలో జన్మించడం కూడా ఎంతో అదృష్టమని ఆధ్యాత్మికవేత్తలు పదే పదే చెబుతుంటారు. ఇంతటి గొప్పదేశంలో ఎన్నో అందాలు కొలువు తీరాయి.

అలాగే భారతీయ రైల్వే కూడా ఒక రైల్వే స్టేషన్ ను అద్భుతమైన ప్రదేశంలో నిర్మించింది. చుట్టూ పచ్చటి కొండలు, పొగమంచుతో కప్పబడి ఉంటుంది. రైలు కూతను బట్టి బండి వస్తుందని అర్థం చేసుకోవాలి. ప్రకృతి రమణీయత మధ్య అలరారే ఆ స్టేషన్ కర్ణాటక రాష్ట్రంలో ఉంది. పేరు కార్వార్ రైల్వేస్టేషన్. ఉత్తర కన్నడ జిల్లాలో ఉంటుంది. కొంకణ్ రైల్వేలో భాగం.

### కర్ణాటక కాశ్మీర్ అంటారు

కార్వార్ ను కర్ణాటక కాశ్మీర్ అని పిలుస్తారు. ఇక్కడి రైల్వేస్టేషన్ ను 1994లో నిర్మించారు. ఇక్కడి నుంచి జైపూర్, బెంగళూరు, ఢిల్లీ, ఎర్నాకుళం, ముంబయి, ఇండోర్, కోయంబత్తూరు, అజ్మీర్, తిరువనంతపురం, రత్లాం, మధురై లాంటి ప్రధాన నగరాలను కలుపుతూ కొంకణ్ రైల్వే ద్వారా అనుసంధానం చేయబడింది.

ఈ స్టేషన్ ను వీక్షించేందుకు, చుట్టుపక్కల అందమైన ప్రదేశాలను తిలకించేందుకు పర్యాటకులు భారీ సంఖ్యలో వస్తుంటారు. కొంకణ్ రైల్వే మార్గంలో ప్రయాణం చేయాలని ప్రతి భారతీయుడి కల. అత్యంత కఠినమైన పరిస్థితులను తట్టుకొని ఈ రైల్వేమార్గాన్ని భారతీయ రైల్వే నిర్మించింది.

### అన్నీ అధునాతన సౌకర్యాలే

మారుతున్న కాలానికి అనుగుణంగా భారతీయ రైల్వే ప్రయాణికులకు ఆహ్లాదకరమైన ప్రయాణ అనుభూతిని అందుబాటులోకి తెస్తోంది. అందుకు రైళ్లల్లో అధునాతన సౌకర్యాలను కల్పిస్తోంది. త్వరలోనే ప్రవేశపెట్టబోతున్న వందే భారత్ స్లీపర్ రైలులో అన్నీ ఆటోమేటిక్ డోర్లే ఉంటాయి. అలాగే టాయిలెట్లలో కొత్త సౌకర్యాలను ప్రవేశపెట్టారు.

సీసీ కెమెరాలతోపాటు రాబోయే స్టేషన్ అనౌన్స్ మెంట్, ఫస్ట్ ఏసీలో వేడినీటి షవర్, మాడ్యులర్ టాయిలెట్, మాడ్యులర్ ప్యాంట్రీ లాంటివి ఉన్నాయి. లోపలికి దుమ్ము రాదు. క్రాష్ బఫర్లు, కప్లర్లు అమర్చారు


# బ్రగాంజా ఘాట్లు, కర్ణాటక-గోవా సరిహద్దు



బ్రగాంజా ఘాట్లు కర్ణాటక–గోవా సరిహద్దులో ఉన్న ఒక ఆహ్లాదకరమైన పర్వత మార్గం. ఇది అద్భుతమైన దృశ్యాలు, పచ్చని అడవులు, మరియు సమృద్ధిగా ఉన్న అడవి జంతువులతో ప్రసిద్ధి చెందింది.
పశ్చిమ కనుమల్లో ఉన్న ఈ ప్రాంతం ప్రత్యేకంగా వర్షాకాలంలో అద్భుతమైన అందాలను ప్రదర్శిస్తుంది. ఈ సమయంలో కొండల నుంచి జలపాతాలు ప్రవహిస్తాయి, మరియు అడవి జీవం పచ్చదనంతో కళకళలాడుతుంది.
బ్రగాంజా ఘాట్లు ఒక ముఖ్యమైన రైల్వే మార్గంగా కూడా ప్రసిద్ధి చెందింది, ఇది కర్ణాటకలోని లోండాను గోవా తీర ప్రాంతంతో కలుపుతుంది. ఈ రైల్వే మార్గం ప్రయాణికులు మరియు ఫోటోగ్రాఫర్ల మధ్య ఎంతో ప్రాచుర్యం పొందింది. ఇది ఘాట్లను చుట్టుముట్టిన సాంద్రమైన అడవులు, సొరంగాలు, మరియు వంతెనల ద్వారా వెళుతూ పశ్చిమ కనుమల అద్భుతమైన ప్రకృతి దృశ్యాలను ఆవిష్కరిస్తుంది.

# వరల్డ్ క్లాస్ ఫెసిలిటీస్‌తో ఉస్మా "నయా హాస్పిటల్"

- 30 లక్షల స్క్వేర్ ఫీట్ల కెపాసిటీతో హాస్పిటల్ బిల్డింగ్స్
- స్టాఫ్, మెడికల్ స్టూడెంట్స్ కోసం ప్రత్యేక భవనాలు
- ప్రతి గదిలో గాలి, వెలుతురు ఉండేలా డిజైన్లు
- రెండు ఫ్లోర్లలో సెల్లార్ పార్కింగ్ వ్యవస్థ
- అత్యాధునిక టెక్నాలజీతో కూడిన మార్చురీ
- ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా నలువైపులా రోడ్లు
- అన్నిరకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు
- ప్రతి డిపార్ట్‌మెంట్‌కు ప్రత్యేకంగా ఆపరేషన్ థియేటర్లు
- ప్రతి థియేటర్‌కు అనుబంధంగా పోస్ట్ ఆపరేటివ్, ఐసీయూ వార్డులు
- గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒకే చోట అన్నిరకాల డయాగ్నసిస్ సేవలు
- పేషెంట్ అటెండెంట్ల కోసం ఆస్పత్రి ఆవరణలోనే ధర్మశాల
- స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఫెసిలిటీస్ కూడిన ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ యూనిట్
- పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు, గోషామహల్ ప్రజలకు మంత్రి దామోదర ప్రత్యేక కృతజ్ఞతలు
- హాస్పిటల్ నిర్మాణంపై అధికారులతో సెక్రటేరియట్‌లో మంత్రి రివ్యూ




హైదరాబాద్ వెలుతురు జనవరి 29: అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యాధునిక టెక్నాలజీతో కొత్త ఉస్మానియా హాస్పిటల్‌ను రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది, కోట్ల మంది ప్రజలు కొత్త ఉస్మానియా కోసం దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్నారని, వారందరి కలను నెరవేర్చుకునే సమయం వచ్చిందన్నారు. హాస్పిటల్ నిర్మాణంలో ఎటువంటి పొరపాట్లకు తావు ఇవ్వకూడదని అధికారులకు మంత్రి సూచించారు. తమకు ఉన్న 38 ఎకరాల స్థలంలో, 26.30 ఎకరాలను హాస్పిటల్ కోసం ఇచ్చిన పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు, గోషామహల్ ప్రజలకు మంత్రి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మిగిలిన స్థలంలో పోలీసులు తమ కార్యకలాపాలను యథావిధిగా నిర్వహించుకోవచ్చునని మంత్రి సూచించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన హాస్పిటల్‌కు వేదిక అవుతున్న గోషామహల్ ప్రజలు ఎంతో అదృష్టవంతులని, ఈ ప్రాంతం పేరు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందుతుందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు అన్నిరకాల వైద్య సేవలు వాకిట్లోనే అందుబాటులో ఉంటాయన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డిగారి ఆదేశాల మేరకు బుధవారం సెక్రటేరియట్‌లో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉస్మానియా హాస్పిటల్‌కు పునర్వైభవాన్ని తీసుకొస్తామన్నారు. 26.30 ఎకరాల విస్తీర్ణంలో, 32 లక్షల స్క్వేర్ ఫీట్ సామర్థ్యంతో విశాలమైన హాస్పిటల్ భవనాలు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. ఈ హాస్పిటల్ మొత్తం 2 వేల పడకలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రస్తుతం ఉన్న ఉస్మానియా హాస్పిటల్‌లో 22 డిపార్ట్‌మెంట్లు ఉండగా, అదనంగా మరో 8 డిపార్ట్‌మెంట్లు కొత్త ఉస్మానియాలో ప్రారంభిస్తామని తెలిపారు. హాస్పిటల్‌లో ప్రతి గదిలోకి గాలి, వెలుతురు వచ్చేలా హాస్పిటల్ భవనాలను డిజైన్ చేయించామని మంత్రి తెలిపారు. హాస్పిటల్‌కు వచ్చే పేషెంట్లకు, స్థానికులకు ట్రాఫిక్ ఇబ్బంది తలెత్తకుండా హాస్పిటల్‌కు కేటాయించిన స్థలంలోనే నలువైపులా విశాలమైన రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. వాహనాల పార్కింగ్ కోసం సెల్లార్‌లో రెండు అంతస్తులను డిజైన్ చేశామన్నారు. దేశంలోనే అత్యంత విశాలమైన పార్కింగ్ వ్యవస్థ కలిగిన హాస్పిటల్‌గా ఉస్మానియా రికార్డుల్లోకి ఎక్కబోతున్నదన్నారు. హాస్పిటల్‌కు వచ్చే పేషెంట్లకు ఆహ్లాదకర వాతావరణం ఉండేలా, గార్డెనింగ్, ల్యాండ్ స్కేప్ ఉండాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అంతర్జాతీయ ప్రమాణాలు, అత్యాధునిక టెక్నాలజీ, వసతులతో కూడిన మార్చురీని నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డిగారు ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పేషెంట్ల సౌకర్యార్థం అన్ని రకాల డయాగ్నసిస్ సేవలను ఒకే చోట అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్‌లో ఓపీ సేవలు అందించాలని సూచించారు. పేషెంట్ల కోసం విశాలమైన వెయిటింగ్ హాల్స్ ఉండాలని, కనీసం రోజూ 3 వేల నుంచి 5 వేల మంది పేషెంట్లు వచ్చే అవకాశం ఉన్నందున, ఇందుకు అనుగుణంగా ఓపీ కౌంటర్లు ఉండాలని సూచించారు. ఓపీ కోసం గంటల తరబడి లైన్‌లో నిలబడే ప్రసక్తే ఉండకూడదన్నారు. కొత్త ఉస్మానియాలో నర్సింగ్, డెంటల్, ఫిజియో థెరపీ కాలేజీలు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు. స్టూడెంట్ల కోసం హాస్పిటల్ ఆవరణలోనే హాస్టల్స్‌ను నిర్మిస్తున్నామన్నారు. 750 సీట్లతో కూడిన భారీ ఆడిటోరియం అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. ప్రతి డిపార్ట్‌మెంట్ కోసం స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఫెసిలిటీస్‌తో కూడిన ఆపరేషన్ థియేటర్లు, పోస్ట్ ఆపరేటివ్ వార్డులు, ఐసీయూ వార్డులు అందుబాటులో ఉంటాయన్నారు. కిడ్నీ, లివర్, స్కిన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ల కోసం అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ట్రాన్స్‌ప్లాంటేషన్ విభాగం కొత్త ఉస్మానియాలో అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి వెల్లడించారు. పేషెంట్ల సహాయకుల కోసం ఆస్పత్రి ఆవరణలోనే ధర్మశాలను నిర్మించబోతున్నామని మంత్రి వెల్లడించారు. ఇక్కడ ఉచిత భోజన సదుపాయం కల్పిస్తామన్నారు. హాస్పిటల్ సానిటేషన్, టాయిలెట్ల నిర్వాహణ కోసం ప్రత్యేక వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తామని, కార్పొరేట్ హాస్పిటల్స్ స్థాయిలో కొత్త ఉస్మానియా ఉంటుందన్నారు. ఫైర్ స్టేషన్, పోలీస్ అవుట్ పోస్ట్ కూడా కొత్త ఉస్మానియాలో అందుబాటులో ఉంటాయన్నారు.

# మందకృష్ణ ప్రజల నాయకుడు

## - ఏనుగు సుదర్శన్ రెడ్డి



**మేడిపల్లి, వెలుతురు:-**
దశాబ్దాల సామాజిక పోరాట ఉద్యమ కెరటం మందకృష్ణ మాదిగ అని మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి కొనియాడారు.. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డుల్లో పద్మశ్రీ అందుకున్న సందర్భంగాన బుధవారం ఆయనను శాలువాతో సన్మానించారు.. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... ఆరోగ్యశ్రీ ప్రదాత, వికలాంగులు వితంతు, వృద్ధాప్య పింఛన్లు కొరకు పోరాటం చేసిన యోదుడు అని కొనియాడారు.. ఎస్సీలలో అణగారిన వర్గాల పక్షాన న్యాయమైన అవకాశాల కొరకు మూడు దశాబ్ధాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నారని తెలిపారు.. మందకృష్ణ ప్రజల నాయకుడని వివరించారు.. ప్రజల్లో పుట్టి ప్రజల అభ్యున్నతికి జీవితాన్ని త్యాగం చేసిన మందకృష్ణకు పద్మశ్రీ ఇవ్వడం న్యాయమైన చర్య అని పేర్కొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం

## - వజ్రేష్ యాదవ్







**మేడిపల్లి, వెలుతురు:**
ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతో మంది నిరుపేదలు వైద్య సేవలు పొందుతున్నారని మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.. బుధవారం మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాలకు చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కలను అందచేశారు.. ఈ సందర్భంగా గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీకి చెందిన సాకారబోయిన రాంబాబుకు 37,500, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన హేమంత్ రెడ్డికి 60,000, షామీర్పేట్ మండలం పరిదిలోని అలియాబాద్ కు చెందిన ఎక్కలుదేవి ముత్యాలుకు 30,000, శామీర్ పేట్ మండలంలోని కొల్తూరు గ్రామానికి చెందిన రమేష్ కు 47,000, శామీర్ పేట్ గ్రామానికి చెందిన పద్మకు 60,000, మురళికి 60,000, కీసర గ్రామానికి చెందిన రేపల్లి హనుమాన్ కు 60,000 రూపాయల చెక్కులను ఆయన అందచేశారు.. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ అనంతరం ఆయన వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదల అభివృద్ధికి పాటు పడుతోందని కొనియాడారు.. నిరుపేదల వైద్య సహాయానికి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎంతో ధైర్యాన్నిస్తుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని వివరించారు.

# ఆవు దూడ గుర్తుపై ఓటేసి చంద్రారెడ్డిని గెలిపించాలి

## -బస్తి నేతల పిలుపు



**కూకట్ పల్లి జనవరి 29 వెలుతురు:**
కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో ఫిబ్రవరి 7న జరిగే ఎన్నికల్లో మాజీ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డిని మరో మారు అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న ఆవు దూడ గుర్తుపై బస్తి వాసులు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బుధవారం పలువురు బస్తి నేతలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నాలుగు పర్యాయాలు అధ్యక్షునిగా గెలుపొందిన తనను బస్తీకి ఎనలేని సేవలు అందించిన విషయాన్ని గుర్తు పెట్టుకొని 07 న జరిగే ఎన్నికల్లో మరోమారు గెలిపిస్తే బస్తీ మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. బస్తీలో నీటి శోఖాన్ని సృష్టించేందుకు బస్తి అధ్యక్షునిగా పోటీలో ఉండి పులి గుర్తుతో బస్తి వాసులు అందర్నీ మింగేసే ప్రయత్నం చేస్తున్న ప్రత్యర్థిని బస్తివాసులు తరిమి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. బస్తి లో తిరిగే పులి అనే మృగాన్ని తరిమికొట్టి సాధు జంతువైన ఆవు దూడలను ఆదరించాలని ఈ సందర్భంగా వారు స్పష్టంచేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నేతలు, బస్తి వాసులు పెద్దఎత్తున పాల్గొని చంద్రారెడ్డి ని శాలువతో సత్కరించి ఆవు దూడ గుర్తుపై ఓటు వేస్తామంటూ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ఆవు దూడ గుర్తుపై ఓటు వేయాలని తెలియజేశారు.

# కూకట్‌పల్లి జంట సర్కిళ్ల డిసి లపై జర్నలిస్టుల ఆగ్రహం

- **జర్నలిస్టుల బూచితో వసూళ్ళకు పాల్పడుతున్న టౌన్‌ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి...**
- **బదనాం చేస్తే ధర్న చేస్తాం హెచ్చరించిన కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్..**

**కూకట్ పల్లి జనవరి 29 వెలుతురు:**
విలేకరులను బూచిగా చూపిస్తు ఇళ్ళ నిర్మాణదారులను టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు కూకట్‌పల్లి, మూసాపేట జంట సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌లను కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగ జర్నలిస్టులు మాట్లాడుతూ టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది వ్యవహారశైలితో సమాజంలో జర్నలిస్టుల విలువలు దిగజారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విలేకరులకు డబ్బులు ఇవ్వాలంటూ నిర్మాణదారుల వద్ద నుంచి పెద్ద మొత్తంలో వసూళ్ళకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సోషల్ మీడియాలో రాతలు



రాయించి వాటిని విలేకరులు రాస్తున్నారంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టౌన్‌ప్లానింగ్ సిబ్బంది, అధికారులే వారి అవసరాల కోసం సోషల్ మీడియాలో ఉన్నవారిని విలేకరులుగా ప్రచారం చేస్తున్నారని డిసిల దృష్టికి తీసుకువచ్చారు. భవనాల వద్ద డబ్బులు ముడితే ఒక విధంగా ముట్టకపోతే మరోలా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. విలేకరులకు డబ్బులు పంచుతున్నామని చెప్పుకుతిరుగుతున్న టౌన్‌ప్లానింగ్ అధికారిపై తగిన చర్యలు తీసుకోవాలని మూసాపేట డిసి గంగాధర్‌ను డిమాండ్ చేశారు. తప్పుడు ప్రచారం చేస్తున్నవారిపై తగిన చర్యలు తీసుకోకపోతే సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతామని హెచ్చరించారు. కూకట్‌పల్లి సర్కిల్ టౌన్‌ప్లానింగ్‌లో ఉన్న అవినీతి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఉపకమిషనర్ వంశీకృష్ణకు సూచించారు. ఈ సందర్భంగా డిసిలు వంశీకృష్ణ, గంగాధర్‌లు మాట్లాడుతూ ఆయా విషయాలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, రాష్ట్ర నాయకులు ఆర్ కె దయాసాగర్, నిమ్మల శ్రీనివాస్, కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎంఏ కరీం, జర్నలిస్టు సంఘం నాయకులు మాణిక్యరెడ్డి, గంగరాజు, సదా మహేశ్, శ్రీనివాస్‌యాదవ్, చంద్ర, భాస్కర్ చారి, పవన్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ సిటిజన్ల సేవలు అమూల్యమైనవి

- **పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి.**



**మేడిపల్లి వెలుతురు:**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో సీనియర్ సిటిజెన్స్ చేస్తున్న సేవలు, వారి సలహాలు,సూచనలు అమూల్యమైనవని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ అల్ సీనియర్ సిటిజన్ అస్సోసియేషన్ అధ్యక్షులు పీ.నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిధిగా మాజీ మేయర్ పాల్గొన్నారు. వృద్ధులు తమ ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎన్నో సంవత్సలుగా ఎదురుచూస్తున్న శాశ్వత భవనం కల త్వరలోనే నెరవేరనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అందులో భాగంగా పాలక మండలి సుమారు రూ. 30లక్షలతో తీర్మాణం చేయడం జరిగిందని త్వరలోనే నిర్మాణానికి అవసరమైన కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. నగర ప్రజలకు సేవ చేసే అవకాశం కలిపించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ సీనియర్ సిటిజెన్ భవన నిర్మాణానికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మద్ది యుగేందర్ రెడ్డి, అస్సోసియేషన్ గౌరవ అధ్యక్షులు కృష్ణ రెడ్డి,ఉపాధ్యక్షులు నరేందర్,ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నిస్వార్థ ప్రజా నాయకుడు సింగిరెడ్డి పద్మా రెడ్డి.



**బోడుప్పల్ వెలుతురు:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5 వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి సమాజసేవే పరమావధిగా భావిస్తూ 5 వ డివిజన్ తోపాటు మనచుట్టూ ఉండేవారు అందరూ మనవాళ్లే అనుకొనే మనస్తత్వం, మానవత్వం కలిగిన మహానుభావుడు ప్రజల సమస్య తన సమస్యగా భావించే వ్యక్తి, మా 4 వ డివిజన్ లోని అనఘాపురి కాలని సంక్షేమము కొరుకుంటు అత్యుత్తమ సేవలు అందించి 5 సంవత్సరాలు విజయవంతంగా పూర్తిచేసిన సందర్భంగా సింగిరెడ్డి పద్మారెడ్డికి అనఘాపురి కాలని కుటుంబ సభ్యుల తరుపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ముందు ముందు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంన్నారు. అనంతరం ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనఘపురి కాలని సంక్షేమ సంఘం కాలనీవాసులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

**పెద్దపల్లి,జనవరి29( వెలుతురు):**
పెద్దపల్లి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి వద్ద కారు కల్వర్టును ఢీ కొట్టింది. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న 9 మందిలో ఇద్దరు స్పాట్ లోనే చనిపోయారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరి చనిపోయారు. దీంతో మృతుల సంఖ్య ముగ్గురికి చేరింది. మిగిలిన వారికి తీవ్ర గాయాలయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కూడా రోడ్డు ప్రమాదం జరిగింది. మహదేవపూర్ అయ్యప్ప స్వామి ఆలయం దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. 353 నేషనల్ హైవేపై అదుపుతప్పి మైలురాయిని బైక్ కొట్టింది. ఒకరికి తీవ్రగాయలు కాగా, మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి. ఇద్దరినీ ఆసుపత్రికి తరలించారు.



# బాలికల సాధికారత కోసం సేవా భారతి రన్ కార్యక్రమం

- ఫిబ్రవరి 02న రన్ ఫర్ ఏ గర్ల్ చైల్డ్
- అండగా నిలిచిన పలు కార్పొరేట్ కంపెనీలు

**వెలుతురు హైదరాబాద్, జనవరి 29:**
సమాజ సేవకు, సంక్షేమానికి అంకితమైన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ, సేవా భారతి తన వార్షిక నిధుల సేకరణ కార్యక్రమం 'రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్' 9వ ఎడిషన్ ను 2025 ఫిబ్రవరి 02 ఆదివారం హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్నది. ఇందులో భాగంగా ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు, టీ షర్ట్స్, బిబ్స్ ను ఫ్రీడమ్ ఆయిల్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, జీ ఎం చేతన్, గ్లోబల్ డాటా డైరెక్టర్ స్వప్న మహేరియా, ప్రసన్న కాంత్, సేవా భారతి ఉపాధ్యక్షురాలు డాక్టర్ సుమలత, సంయుక్త కార్యదర్శి జయప్రద, సైబరాబాద్ సేవా భారతి అధ్యక్షురాలు ఉషా అయ్యర్, రన్ అంబాసిడర్ సరిత నర్మెట్ట, శ్రీనివాస్ తాడూరి, అఖిల్ తదితరులు హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బుధవారం జరిగిన సన్నాహక సమావేశంలో ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి, చేతన్ మాట్లాడుతూ, ఈ రన్ లో పాల్గొనేందుకు ఇప్పటికే 10 వేల మంది తమ పేరు నమోదు చేసుకున్నారన్నారు. సామాజిక బాధ్యతగా సేవా భారతి సంస్థ సేవలకు సహకారంగా ఉంటున్నందుకు గర్వపడుతున్నామన్నారు. స్వప్న మహేరియా, ప్రసన్న కాంత్ లు మాట్లాడుతూ, సేవా భారతి సేవలను కొనియాడారు. బాలికల సాధికారత కోసం ప్రతి ఒక్కరం కలిసికట్టుగా పని చేయాలన్నారు. అందుకు మా సహకారం ఎల్లవేళలా ఉంటుందని హామీ ఇచ్చారు. జయప్రద దేవి మాట్లాడుతూ, 2004 లో కేవలం 11 కేంద్రాలతో ప్రారంభమై, ఇవ్వాళ 300 కిషోరీ వికాస కేంద్రాలను ఏర్పాటు చేశాం అన్నారు.




డాక్టర్ సుమలత మాట్లాడుతూ, సమాజంలో ఉన్న అవసరాలను బట్టి వివిధ రంగాల్లో సేవా భారతి సేవలు అందిస్తున్నది. కిషోరీ వికాస యోజన తో సేవా భారతి చదువు, వ్యక్తిత్వ వికాసం, ఆరోగ్యంలో తోడ్పాటు ఇస్తున్నాం. సేవా భారతి 300 బస్తీల్లో 20 ఏళ్లుగా పని చేస్తోంది. ఇలాంటి వాటితోనే సమాజంలో మార్పు సాధ్యం. ఫిబ్రవరి 2న, గచ్చిబౌలి లో జరిగే 9వ విడత రన్ ఫర్ గర్ల్ చైల్డ్, మరియు ఫిబ్రవరి 1న అద్భుతంగా ఉండే ఉడాన్ ఉత్సవంలో పాల్గొనాలని, అదే ఉత్సవంలో రన్నర్స్ కు టీ షర్ట్స్, బిబ్స్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్' కార్యక్రమం ద్వారా వచ్చే ఆదాయాన్ని సేవాభారతి కిశోరి వికాస్ యోజన ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ లోని మురికి వాడల్లోని ఆడపిల్లల అభ్యున్నతికి కోసం ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. కిశోరి వికాస్ యోజన ప్రాజెక్టు ద్వారా ఇప్పటివరకు ప్రతి ఏడాది 10 వేల మంది బాలికలకు సాధికారత కల్పించిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 2030 నాటికి లక్ష మంది ఆడపిల్లలకు భవిష్యత్ ప్రణాళికల ద్వారా సాధికారత సాధించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. ఈ రన్ కు సహకరిస్తున్న ఫ్రీడమ్ ఆయిల్, గ్లోబల్ డేటా, ఇన్ఫోసిస్, పాల్ టెక్, జీఈపీ, హెల్త్ ఎడ్జ్, ఫిల్ట్రేషన్ గ్రూప్, యు ఎస్ టి సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్, బీడీఎల్ వంటి సంస్థలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కార్యక్రమాల ద్వారా తర్వాత జరిగే "రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్" కార్యక్రమంలో పాల్గొనాలని వివిధ కార్పొరేట్ సంస్థలను కోరారు. నిరుపేద ఆడపిల్లల భవిష్యత్ ను మార్చే లక్ష్యానికి సేవాభారతి కట్టుబడి ఉందని, మా లక్ష్యానికి 'రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్' కార్యక్రమం నిదర్శనమన్నారు.




అలాగే 'రన్ ఫర్ ఎ గర్ల్ చైల్డ్' కార్యక్రమానికి దాతలు, రన్నర్లు అధికారిక వెబ్సైట్: www.runforagirlchild.org ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని సేవాభారతి ఇతర సభ్యులు పిలుపునిచ్చారు. ఆసక్తిగల వారు మరిన్ని వివరాలకు అపర్ణ గారిని 91 98480 34767 సంప్రదించగలరని విజ్ఞప్తి చేశారు.

## ఎన్టీఆర్ నగర్ మార్కెట్ లో ఉద్యోగుల డైరీ ఆవిష్కరణ మంత్రి తుమ్మల



( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 29:**
వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం డైరీ ,క్యాలెండర్ ఆవిష్కరణ ను మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేశారు. ఈ కార్యక్రమం మహేశ్వరం నియోజకవర్గం లోని ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ మార్కెట్ లో జరుగగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జికిచ్చెన్నగారిలక్ష్మారెడ్డి ,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి , మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తుల్జా భవాని అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పూజలు



**వెలుతురు, హైదరాబాద్, జనవరి 29:**
మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బుధ వారం నాడు ఆరాధ్య దైవం మహారాష్ట్రలో వెలిసిన శక్తిపీఠం అమ్మ తుల్జా భవాని మాత సేవలో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు,అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తో పాటు ఆమె కుటుంబ సభ్యులు పాల్గొన్నారు, అలాగే ఈ పూజ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ%శీ% లోని ఎమ్మెల్యే అనుచరులు భారీగా తరలివచ్చారు, దీంతో తుల్జా భవాని మాత ఆలయం సందడి నెలకొంది అనంతరం భవానీ మాత దర్శనం చేసుకుని వారంతా సబితా ఇంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

## డ్రైనేజీ ట్రంక్ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం



**వెలుతురు, హయత్ నగర్, జనవరి 29:**
హయత్ నగర్ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధ వారం జలమండలి అధికారులతో కలిసి పనులను పరిశీలించారు,డివిజన్ లోని తెలంగాణ పద్మావతి కాలనీ లో జరుగుతున్న నూతన భూగర్భ డ్రైనేజీ ట్రంక్ లైన్ పనులను ఈ సందర్భంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నవ జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ ,వేణు గోపాల్ ,ఇన్స్పెక్టర్ రమేష్ , సూపెర్వైసోర్ బాలు మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండలోని జలాభిషేక రుద్రుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాచాప్ప సమితి

**సంస్థాన్ నారాయణపురం వెలుతురు జనవరి 29:**
సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని రాచకొండ ప్రాంతంలో జలాభిషేక రుద్రుడికి మౌని అమావాస్య సందర్భంగా రాచప్ప సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. రాచకొండలో 700 సంవత్సరాల క్రితం సింగభూపాలుడు పూజించినటువంటి శివలింగానికి మహర్దశ రానున్నది ఎన్ని సంవత్సరాలుగా కనబడని శివలింగం ఇప్పుడు పూజలు అందుకుంటున్నది. నిత్యం జలంతో అభిషేకం చేసుకునే దిశలో ఈ శివలింగం నిర్మించబడింది. రాచకొండలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపాన శివలింగం దర్శనమిస్తుంది. భక్తులు శివలింగం వద్దకు చేరుకొని పూజలు చేయుటకు అనువుగా ఉంటుంది. అద్భుతమైన ప్రదేశంలో శివలింగం నిర్మించబడ్డది రెండు గుట్టల మధ్యన జాలువారే బండ పక్కన ఈ శివలింగం ఉన్నది. రాబోవు మహా శివరాత్రికి వరకు భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించుటకు రాచాప్ప సమితి ప్రయత్నాలు చేస్తుంది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బద్దుల కృష్ణ కుమార్, ప్రధాన కార్యదర్శి సూరపల్లి వెంకటేశం, ప్రచార కార్యదర్శి బాల్యం పవన్ కుమార్, సభ్యులు సాయికుమార్, పెరా రమేష్ ఆలయ పూజారి లక్ష్మణాచార్యులు, గౌతమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ వాసి మృతి

**హైదరాబాద్,జనవరి29( వెలుతురు):**
అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్కు చెందిన యువకుడు మృతి చెందాడు. ఖైరతాబాద్ ఎం.ఎస్ మక్తాకు చెందిన మహమ్మద్ వాజిద్ ఉన్నత చదువుల కోసం నాలుగేళ్ల క్రితం అమెరికా వెళ్లాడు. నిరుపేద కుటుంబానికి చెందిన వాజిద్ స్వయం కృషితో పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేస్తూనే విద్యాభ్యాసం కొనసాగించాడు. గతంలో కాంగ్రెస్పార్టీ ఖైరతాబాద్ డివిజన్ యువజ నాయకుడిగా కూడా పని చేశాడు. ఎన్ఆర్ఐ కాంగ్రెస్ మైనారిటీ విభాగంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. భారత కాలమానం ప్రకారం.. బుధవారం ఉదయం చికాగాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వాజిద్ మృతి చెందినట్టు కుటుంబ సభ్యులకు సమాచారమందింది. సికింద్రాబాద్ ఎంపీ అనిల్ కుమార్, పలువురు కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## టీపీసీసీ అధ్యక్షుని కలిసిన మేకపోతుల

**హైదరాబాద్ వెలుతురు జనవరి 29:**
టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారిని హైదర్ గూడ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కలిసిన తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ గార్లు వినతిపత్రం అందజేశారు.
కాంగ్రెస్ పార్టీ మ్యానిపేస్టోలో ప్రకటించినట్లుగా కాంగ్రెస్ జాతీయ నాయకులు పార్లమెంట్ పక్ష నేత రాహుల్ గాంధీ గారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సామాజిక న్యాయ సాధన ఆలోచన మేరకు
1)స్థానిక సంస్థల్లో, గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్,మునిసిపాలిటీలలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిచాలి.
2)కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలి.
3)ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ & టీచర్లు ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు టికెట్స్ కేటాయించాలి.
4)మహాత్మా జ్యోతిరావు పూలే ఓవర్సిస్(బీసీ విదేశీ విద్యానిది స్కిం) గత ప్రభుత్వం నుంచి పెండింగ్ లో ఉన్న నిధులు వెంటనే విడుదల చెయ్యాలి.
5)బీసీ విద్యార్థుల ఫీజు రిఅంబేర్స్మెంట్, స్కాలర్షిప్స్ పెండింగ్ బకాయిలు వెంటనే రేలీజ్ చెయ్యాలి,



6) రాష్ట్రంలోనీ కాంట్రాక్టుల్లో 42% బీసీ లాకు కేటాంచాలి.
మరియు అనేక సమస్యలు పై పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు వినతిపత్రం సమర్పించారు.
ఈ కార్యక్రమంలో " పేదల రిజర్వేషన్ పోరాట సమితి" రాష్ట్ర అధ్యక్షులు ( PRPS ) గిరగాని భిక్షపతి గౌడ్, టిబిఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్, టిబిఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తౌటం సత్యం నేత, మహేష్ ముదిరాజ్ ,రాకేష్ యాదవ్ , అభిషేక్ పటేల్, సలీమ్ పైల్మాన్, లక్మి ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు...

## కోహెడ మార్కెట్ కు అంతర్జాతీయ గుర్తింపు : మంత్రి తుమ్మల

- వ్యవసాయదారులను అప్పుల నుంచి బయటపడేయాలి
- 1న జీతాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంది: మార్కెట్ ఉద్యోగులు

**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, జనవరి 29:**
రంగారెడ్డి జిల్లాలో అతిపెద్ద మార్కెట్ కొహెడాను గత బీఆర్ ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్ని మాట్లాడారు,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ,కేఎల్ఆర్ లు పాల్గొన్నారు , ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.మార్కెటింగ్ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయదారులను అప్పుల ఊబి నుంచి బయటపడేసేందుకు మార్కెటింగ్ ఉద్యోగులు, కృషి చేయాలని మంత్రి తుమ్మల అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన రైతన్నకు.వ్యవసాయ శాఖ ఉద్యోగులు అండగా ఉండి గౌరవించాలని తుమ్మల కోరారు. కర్షకులతోపాటు కూలీలకు రైతు భరోసా,



ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్న రైతన్న.తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కొహెడా మార్కెట్ ను రూ. 2 వేల కోట్లతో అభివృద్ధి చేసి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. అందుకు మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు, ఉన్నతాధికారులు, కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గద్దర్ ను విమర్శించడం అంటే తెలంగాణ సమాజాన్ని ఉద్యమాన్ని కించపరచినట్లు

- డీసీసీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ

**సంస్థాన్ నారాయణపురం వెలుతురు జనవరి 29:**
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రజా యుద్ధనౌక గద్దర్ ను అవమానపరిచేలా అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆ వ్యాఖ్యలను బండి సంజయ్ వెనక్కి తీసుకోవాలని ,క్షమాపణ చెప్పాలని అన్నారు. సాహిత్య కళారూపం ద్వారా తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకముగా ప్రజలను చైతన్య పరుస్తూ పోరాడిన ప్రజా గాయకుడు గద్దర్ . గద్దర్ పై అర్థరహితంగా బండి సంజయ్ మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. బిజెపి నేతలను హత్య చేయించిన గద్దర్ కు అవార్డు ఇవ్వకూడదని నిరాధారమైన ఆరోపణలు చేస్తూ మీడియా సాక్షిగా మాట్లాడిన బండి సంజయ్ ను కేంద్రమంత్రిగా ఉంటూ ప్రజాస్వామికంగా ఖూనీ చేశారని . అందుకే బండి సంజయ్ బహిరంగ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఆకాశం అంత ఎత్తుకు ఎదిగిన గద్దర్ ఈ భూమి ఉన్నత వరకు ప్రజల గుండెల్లో పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలం గా ఉంటారని అన్నారు. కాషాయ మనువాద మతోన్మాద బానిసలకు బానిసలరా లేండిరా అంటూ తిరుగుబాటు చేసి భారత రాజ్యాంగ మై రక్షణ కావచమై ప్రజల గొంతుకై ఉంటాడన్నారు. ఈ కార్యక్రములో డీసీసీ ప్రధాన కార్యదర్శి కరెంటోతూ బిక్షపతి నాయక్, డీసీసీ కార్యదర్శి ఏపూరి సతీష్ , జిల్లా నాయకులు కత్తుల లక్ష్మయ్య, కరెంటోతూ శ్రీరామ్ నాయక్, కరెంటోతూ బంన్సీ నాయక్, గోపి నాయక్, కురిమిద్దె యాదయ్య, మంచాల ఇమాలి, కరెంటోతూ రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.



## బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు ప్రకటించడం హర్షణీయం

- తెలంగాణ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె. దశరథ్ హర్షం వ్యక్తం

**వెలుతురు, హైదరాబాద్ 29, జనవరి:**



ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రముఖ సినీనటుడు నందమూరి బాలకృష్ణకు పద్మ భూషణ్ ప్రకటించడం పట్ల తెలంగాణ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్ బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1974లో తాతమకల చిత్రం ద్వారా వెండితెరకు బాలనటుడుగా పరిచ యమై 50ఏళ్ళ పూర్తయి తెలుగు చలన చిత్రరంగంలో రాణిస్తున్న బాలకృష్ణ స్వశక్తితో ఎదిగిన బ హుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియా డారు. సినిమా, రాజకీయ, సేవారం గాల్లో బాలయ్య అంకితభావం, ప్ర జా సంక్షేమాన్ని కాంక్షించి పని చేశా రని ఉద్ఘాటించారు. ఆయన చిత్రప రిశ్రమలోనే కాక రాజకీయంగా అ నంత పురం జిల్లా హిందూపురం అ సెంబ్లీ నుండి మూడు సార్లు వరుస గా ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధిం చారని పేర్కొన్నారు. అదేవిధంగా తన తల్లి పేరున స్థాపించిన బసవ తారకం క్యాన్సర్ ఆస్పత్రి చైర్మన్ గా పేదలకు ఉచిత వైద్యం అందిస్తూ సేవ చేయడంలో పద్మ భూషణ్ అ వార్డు హీరోను వరించిందని అభినం దనలు తెలుపుతూ...భవిష్యత్తులో బాలకృష్ణ మరెన్నో అత్యున్నతమైన అవార్డులు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## నక్సల్స్ పై కేంద్ర ప్రభుత్వం రాక్షస విధానాలను ఎండగట్టాలి

- బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన సదస్సు




(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 29:**
నక్సల్స్ పై కేంద్ర ప్రభుత్వం రాక్షస విధానాలని ఖండిద్దాం ప్రశ్నించే గొంతుకలను కాపాడుకుందాం అనే అంశంపై బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో సదస్సు నిర్వహించారు,ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి , కొత్తగూడెం నియోజక వర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సభాధ్యక్షులుగా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ అరగోపాల్ , ప్రొఫెసర్ .కే నాగేశ్వరరావు ,ఆంధ్రజ్యోతి దినపత్రిక మాజీ సంపదకులు కే శ్రీనివాస్ ,ప్రెస్ అకాడమీ చైర్మన్ కే .శ్రీనివాసురెడ్డి లతో పాటు రాష్ట్ర ప్రజా నాట్యమండలి అధ్యక్షుడు కురిమిద్దె శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు,



## మృతుడి కుటుంబానికి సరుకులు అందించిన బి.ఆర్.ఎస్ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్



**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు జనవరి 29:**
గ్రామంలో ఎవరికీ ఎప్పుడు ఎలాంటి ఆపద వచ్చినా నేను ఉన్నాను అంటూ మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఆదుకుంటున్నారని బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం అన్నారు. సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన సోమనబోయిన అశోక్ యాదవ్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కర్నే ప్రభాకర్ అతని దశదినకర్మకు క్వింటాల్ బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, చిలువేరు బిక్షపతి బీఆర్ఎస్ పార్టీ నాయకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు రాచకొండ గిరి గుండమల్ల సతీష్ కుమార్ ఎండ్ల సత్తయ్య బొమ్మన గోని రమేష్ సంద శ్రీకాంత్ బండి సుధాకర్ సోమనబోయిన చంద్రశేఖర్ యాదవ్, లింగ స్వామి యాదవ్ శంకర్ బాబు నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ చీఫ్ ను కలిసిన పలువురు కాంగ్రెస్ నేతలు



**వెలుతురు, హైదరాబాద్, జనవరి 29:**
హైదరాబాద్ నార్సింగ్ లోని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ స్వగృహం లో బుధ వారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి, బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించిన టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ఏనుగు రవీందర్ రెడ్డి, ఆకుల లలిత లు పాల్గొన్నారు, ఈ సందర్భంగా పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని మహేష్ కుమార్ గౌడ్ కోరారు.

## తెలంగాణ స్టేట్ కన్స్ట్రక్షన్ మజ్దూర్ సంఘ్ నూతన కమిటీ నియామకం.

### రాష్ట్ర కార్యదర్శిగా కర్ణ కంటి సత్యం, కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా మొగిలిపాలెం తిరుపతి...





**కరీంనగర్ వెలుతురు జనవరి 29:**
భారతీయ మజ్దూర్ సంఘ్ (బి.ఎం.ఎస్ )అనుబంధ సంఘమైన తెలంగాణ కన్స్ట్రక్షన్ మజ్దూర్ సంఘ్ ద్వితీయ రాష్ట్ర మహాసభలు సిద్దిపేట లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి దాదాపు 500 మంది భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు. తదనంతరం నూతన కార్యవర్గాన్ని , రాష్ట్ర కమిటీని బిఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి తూర్పు రామ్ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యవర్గంలో కరీంనగర్ చెందిన కర్ణకంటి సత్యం కితెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా,కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా మొగిలిపాలెం తిరుపతి నియామకమయ్యారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తామని, బిఎంఎస్ బలోపేతానికి , కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు.

## 48 డివిజన్ మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు సన్మానం..



**కరీంనగర్ వెలుతురు జనవరి 29:**
కరీంనగర్ నగరపాలక సంస్థ 48వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ దురిశెట్టి అనూప్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. 48 డివిజన్లో జరిగిన ఈ కార్యక్రమానికి తాజా మాజీ మేయర్ సునీల్ రావు ముఖ్యఅతిథిగా హాజరై పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ నగరపాలక సంస్థలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివన్నారు. కరీంనగర్ పట్టణం పరిశుభ్రతకు మారుపేరుగా నిలుస్తుందని, దీనికి ప్రధాన కారణం పారిశుద్ధ్య కార్మికులేనన్నారు. 48వ డివిజన్ పరిధిలో విధులు నిర్వహించిన పారిశుద్ధ్య కార్మికులను కార్పొరేటర్ అనూప్ వారి సేవలను గుర్తుంచుకొని సన్మానించి, అభినందన కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.

# నక్సల్స్ చేతిలో బలైన కార్యకర్తల కుటుంబాల ఆవేదనను దృష్టిలో ఉంచుకొనే బండి సంజయ్ వ్యాఖ్యలుగా చూడాలి

- **యాదాద్రి భువనగిరి జిల్లా బి.జే.వై.యం అధికార ప్రతినిధి ఎలిజాల శ్రీను**
- **రేవంత్ రెడ్డి విప్లవకారులను బీజేపీ పైకి ఉసిగొలుపుతున్నాడు**
- **ఎన్నికల వ్యవస్థను వ్యతిరేకించిన వ్యక్తులకు ప్రభుత్వ అవార్డులు ఎందు**

**సంస్థాన్ నారాయణపురం వెలుతురు జనవరి 29:**
భారతీయ జనతా పార్టీ భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ప్రజాస్వామ్య బాటలో నడుస్తుంది. ఇటీవల పద్మశ్రీ అవార్డుల జాబితాలో గద్దర్ పేరు లేకపోవడాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారతీయ జనతా పార్టీని తప్పుపడుతూ విప్లవ భావజాలాలు కలిగిన వ్యక్తులను భారతీయ జనతా పార్టీ మీదికి ఉసిగొల్పే పనిలో భాగం రేవంత్ రెడ్డి మాట్లాడారు. గద్దర్ తెలంగాణ ఉద్యమ కారుడు, కళాకారుడు, గద్దర్ కలంతో ఉద్యమాన్ని ఉగ్రరూతలూగించిన వ్యక్తి,కానీ తన ఆటా పాట తో విప్లవ భావాల తో యువకులను నక్సలిజం వైపు వెళ్లేలా చేశారు. తను విప్లవ భావజాలనికి కొమ్ముకాస్తూ అమాయకులైన ఏబీవీపీ, బిజెపి జాతీయభావాలు కలిగిన యువకులను హతమార్చుటకు మద్దతు పలికాడు. ఆనాటి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గుండగొని మైసయ్య గౌడ్ ను తెరట్పల్లి గ్రామంలో , మంచాల మండలం తాళ్ళగూడెం గ్రామానికి చెందిన మహేందర్ గౌడ్ ను కాల్చి చంపారు. అనేక మంది బీజేపీ నాయకులను,కార్యకర్తలను హింసించారు. కాబట్టి సగటు బీజేపీ కార్యకర్తల ఆవేదనను బండి సంజయ్ ప్రస్తావించారు. సంస్థాన్ నారాయణపురం మండలం పరిధిలో అనేక మంది కాంగ్రెస్ సహా వివిధ రాజకీయ పార్టీలలో హింసించ బడ్డ వారు నేటికీ ఉన్నారు. అలాంటి



వారందరూ ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకొని రాజకీయాలు మాట్లాడాలి. గతంలోని పాలకుల నిర్బంధాలకు , ఆధిపత్య వర్గాల జులుం కు గద్దర్ తుపాకి తోని రాజ్యాధికారం సాధించవచ్చు అని అమాయకులైన యువకులను విద్యకు దూరం చేసి తల్లిదండ్రులకు, సమాజానికి దూరం చేసి అడవులలో తిప్పుతూ ప్రజాస్వామ్యం పై పరోక్షంగా దాడి చేశాడు. అమాయక ప్రజలు పిల్లల చేతికి విప్లవ పాఠాలు నేర్పించి వాళ్ల చేతికి కలం బదులు ఆయుధాలు పట్టేలా చేశాడు. తన కుటుంబ పిల్లలను ఉన్నత చదువులకై అమెరికా పంపించిన ఘనత గద్దర్ .నిజంగా గద్దర్ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడకపోతే ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గద్దర్ శరీరంలో తుపాకీ గుండ్లు ఎందుకు దించింది. ఆనాడు ఏ ప్రభుత్వం అధికారం లో ఉంది అనే సమాధానం చెప్పాలి కాంగ్రెస్ పార్టీ. భారత భారత రాజ్యాంగాన్ని గౌరవించిన వ్యక్తి గద్దర్ ఐతే. తాను ఎన్నిసార్లు ఓటు హక్కును వినియోగించుకున్నాడు అనే అంశాన్ని పరిగణనలోకి తీసుకుని మాట్లాడాలి.

## కాంగ్రెస్ సర్కార్ పై భగ్గుమన్న బిజెపి శ్రేణులు..

# రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం...

- **ఎన్నికలైన ఏడాది తర్వాత ప్రజల్ని ఇంకా మోసం చేస్తుంది...**
- **మండలానికి ఒక్క ఊరిలోనే పథకాలు అని ఎన్నికల మ్యానిఫెస్టోలో ఎందుకు పెట్టలే...?**

**కరీంనగర్ వెలుతురు జనవరి 29:**
కాంగ్రెస్ ఎన్నికల వాగ్దానాలు హామీలను అమలు చేయడంలో విఫలమైందని, నాలుగు గ్యారెంటీలను పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తామన్న కాంగ్రెస్ సర్కార్ వైఖరిపై బిజెపి శ్రేణులు భగ్గుమన్నారు. బుధవారం రోజున మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి మాట్లాడుతూ వంద రోజుల్లోనే హామీలు అమలుచేస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు.. వన్ ఇయర్ తర్వాత వన్ విలేజ్ అనడం తెలంగాణ ప్రజలకు వెన్నుపోటు పొడవడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలానికి ఒక్క గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని ఆ గ్రామంలో 4 పథకాలను అమలు చేస్తాం’ అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలపై ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తంచేశారు. అన్నీ ఇస్తామని మభ్యపెట్టి ఏడాది తర్వాత ఒక్క గ్రామమే అని పేర్కొనటం సర్కార్ దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రతి మండలం, ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటా అబద్ధపు హామీలు ఊదరగొట్టి, గద్దెనెక్కి నాన్చి నాన్చి ఇప్పుడు మండలానికి ఒక గ్రామంలోనే పథకాలను ప్రారంభించడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద ఒకే గ్రామంలో మాత్రమే




పథకాలు ప్రారంభించి చేతులు దులుపుకోవాలని చూస్తుందని, ఇది ముమ్మాటికి ప్రజలను మోసం చెయ్యడమేనన్నారు .ప్రజలను వంచించిన కాంగ్రెస్‌ను ప్రజలు క్షమించరని, ఇప్పటికైనా బుద్ధి మార్చుకోకపోతే కాంగ్రెస్కు తగిన శాస్తి జరుగుతుందని హెచ్చరించారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరుతో కాంగ్రెస్ చేసిన నయవంచనను తెలంగాణ ప్రజలు క్షమించబోరని స్పష్టంచేశారు. అన్ని గ్రామాల ప్రజలు కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను గుర్తుపెట్టుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ చేతిలో మోసపోయిన ప్రతి గ్రామానికి, ప్రజలకు బిజెపి అండగా ఉంటుందని , కాంగ్రెస్ చేసిన ఈ దుర్మార్గానికి, మోసానికి అనేక రకాలుగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని హెచ్చరించారు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే మండలానికి ఒక ఊరు అనే మోసపూరిత విధానాన్ని పకనపెట్టి అన్ని గ్రామాల్లో స్యాచురేషన్ పద్ధతిలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులను ప్రజలు తరిమికొట్టే పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర ,మండల సీనియర్ నాయకులు ఎడ్ల జోగి రెడ్డి , న్యాలగొండ శ్రీనివాస్ , చింతం శ్రీనివాస్, బోనాల మోహన్ ,ఎర్రోజు లక్ష్మణ్ ,కొయ్యడ శ్రీనివాస్ ,వేల్పుల రవీ ,తిరుపతి రెడ్డి ,గడ్డం అరుణ్, దురిశెట్టి రమేష్, పబ్బ తిరుపతి ,తమ్మన్నవేణి రాజు, గడ్డం శ్రీనివాస్ రెడ్డి ,బుర్ర శ్రీనివాస్, అన్నాడి రమణారెడ్డి ,గొల్ల గణేష్ బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కాదు... బిత్తిరి పాలన...

- **చెప్పేవాటికి.. చేసేవాటికి పొంతన ఉండటం లేదు..**
- **ఆరు గ్యారంటీల పేరుతో జనాన్ని ఆగం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు**
- **వెంటనే ఆరు గ్యారంటీలు రాష్ట్రం అంతటా అమలు చేయాలని బిజెపి ధర్నా**



**కరీంనగర్ వెలుతురు జనవరి 29:**
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి రాష్ట్రంలో 6 గ్యారంటీల అమలు పేరుతో సామాన్య జనాన్ని ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిప్పుకుంటూ ఆగం చేస్తుందని, రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో అర్హులైన అందరికీ ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కేవలం మండలానికి ఒక్క గ్రామంలోనే అమలు చేయడానికి నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ శంకరపట్నం మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం



ఏర్పడిన నుండి 6 గ్యారంటీల అమలు పేరుతో ప్రజలను ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తినిపించుకుంటూ ఆగం చేస్తుందని, వారు హామీ ఇచ్చిన ఏ ఒక్క గ్యారెంటీని సక్రమంగా అమలు చేయలేదని తద్వారా ప్రజలు అయోమయంతో పాటు ఆగమవుతున్నారని వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి గ్రామంలో ఆరు గ్యారెంటీలకు సంబంధించిన పథకాలను అందించాలని లేనిపక్షంలో అన్ని గ్రామాల రైతులతో పాటు లబ్దిదారులతో ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు అర్థం పర్థం లేకుండా చెప్పే వాటికి చేసే వాటికి పొంతన లేకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని ఇటీవల ప్రకటించిన నాలుగు పథకాలకు సంబంధించి కాంగ్రెస్ రాబోయే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఆడుతున్న రాజకీయ క్రీడ మాత్రమేనని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు కార్యక్రమాన్ని ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో రైతులకు రెండు పంటల పెట్టుబడి బాకీ పడిందని, ప్రస్తుతం మండలానికి ఒక గ్రామం అంటూ రాష్ట్రంలో 612 గ్రామాలకు మాత్రమే రైతు భరోసా నిధులు విడుదల చేయడం మిగతా 12157 గ్రామాలకు ఎగనామం పెట్టడం లో ఆధ్వర్యంలో ఏమిటని, ఇక ఇందిర ఇండ్ల విషయానికి వస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో పథకాన్ని కొనసాగిస్తామని చెబుతున్న కాంగ్రెస్ పెద్దలు కేవలం వారి కాంగ్రెస్ నాయకులతో ఇందిరమ్మ కమిటీలు వేసి కాంగ్రెస్ కార్యకర్తలకు వారికి అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే పథకాలను అందించే ప్రయత్నం చేస్తుందని, దీనిని బిజెపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య మాట్లాడుతూ సంక్షేమ పథకాలు రాష్ట్రమంతటా అమలు చేకపోవడంతో తన వైఫల్యాలపై ప్రజలు ఏడ తిరగబడతారో అని పద్మశ్రీ అవార్డుల విషయం తెరపైకి తెచ్చి రెచ్చగొడుతున్నారని, ఇటీవల మందకృష్ణ మాదిగ గారికి పద్మశ్రీ అవార్డు ఇవ్వడాన్ని జీర్ణించుకోలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలవర్గం మెప్పు పొందేందుకు మాత్రమే గద్దర్ పేరును ప్రస్తావిస్తూ రాజకీయం చేస్తున్నారని, మాల మాదిగల మధ్య వైశమ్యాలను పెంచేందుకు కాంగ్రెస్ నాయకులు కుటిల రాజకీయాలు చేస్తున్నారని వారి పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్రమంతటా అన్ని గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు దాసరపు నరేందర్ కొయ్యడ అశోక్ యాదవ్ జిల్లా కార్యవర్గ సభ్యులు జంగ జైపాల్, నాయకులు దొంగల రాములు, కోయడ కుమార్ యాదవ్, రాసమల్ల శ్రీనివాస్, బిజిలి సారయ్య, కొండల్ రెడ్డి, చుక్కల శ్రీకాంత్, నిమ్మశెట్టి సంపత్, గూళ్ళ రాజు, పోతునూరి రాజు, బొజ్జ సాయి ప్రకాష్, దాసరి సంపత్, మహిపాల్, సందీప్, సాయిలతో పాటు వివిధ గ్రామాల బిజెపి నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర జలాన్ని పంపిణీ చేసిన గణపతి గుడి ఆలయ కమిటీ సభ్యులు

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 29:**
బుధవారం రోజున అమావాస్య సందర్భంగా 144 సంవత్సరాల తర్వాత ఇటువంటి మహా కుంభమేళా జరగడం మనందరి అదృష్టం అక్కడికి వెళ్లి దర్శనం చేసుకుని వారికి వారి కోసం గణపతి గుడి అర్చకులు అక్కడికి వెళ్లి అక్కడి గంగాజలాన్ని ఆదిలాబాద్ ప్రజలకు అందజేయాలని ఆలోచనతో అక్కడికి వెళ్లి తీసుకొచ్చి బుధవారం రోజున గణపతి గుడిలో ప్రజలకు ఆ జలాన్ని ఇవ్వడం జరిగింది



# మహిళ రక్షణ... మా ప్రధాన లక్ష్యం.

**మంచిర్యాల, జనవరి 29 వెలుతురు ప్రతినిధి :**
మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలలు, బాలికల మరియు మహిళా వసతి గృహాల వద్ద సిసి టివి కెమెరాలు, సెక్యూరిటీ గార్డ్స్ ఏర్పాటు తప్పనిసరి: మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., బాలికల, మహిళల రక్షణ, భద్రత మంచిర్యాల జోన్ పోలీస్ ప్రధాన బాధ్యత మరియు లక్ష్యం అని మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ ఐపిఎస్. పేర్కొన్నారు కమిషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం యం.శ్రీనివాస్ ఐ.పి.యస్., ఆదేశాలను అనుసరించి మంచిర్యాల ఎగ్గడి భాస్కర్, ఐ.పి.యస్., డి.సి.పి., మంచిర్యాల మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ మహిళా కళాశాలల ప్రిన్సిపాళ్ళు, బాలికల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ బాలికల, మహిళా వసతి గృహాల కు సంబంధించిన బాధ్యులను మరియు వార్డెన్ లను సమావేశపరచడం జరిగన్నారు. ఈ సమావేశములో హాస్టల్ లలో తీసుకోవాల్సిన భద్రతా పరమైన చర్యల గురించి, సి.సి.టి.వి., కెమెరా ల ప్రాముఖ్యత గురించి, సెక్యూరిటీ గార్డ్స్ ఏర్పాటు గురించి వివరంగా చర్చించి తగు సూచనలు, ఆదేశాలు ఇవ్వడం జరిగన్నారు. మహిళా కళాశాలల ప్రిన్సిపాళ్లు, బాలికల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, బాలికల మరియు మహిళల



హాస్టల్ వార్డెన్ లకు డీసీపీ సూచనలు ఇస్తూ, హాస్టల్ యాజమాన్యం తమ హాస్టల్ లో తప్పనిసరిగా సి.సి.టి.వి. కెమెరాలు 30 రోజుల నిలివిడి సామర్థ్యం కలిగినవి, రిసెప్షన్, కారిడార్, నలువైపులా పరిసరాలు క్షుణ్ణంగా కనిపించే విధంగా బిగించు కోవాలని, హాస్టల్ పరిసరాలు వెలుతురు కలిగి ఉండాలని, హాస్టల్ లో పనిచేస్తున్న సిబ్బంది యొక్క పూర్తి సమాచారం కలిగి ఉండాలని తెలియపరచడం జరిగిన్నారు. అదే విధంగా బాలికల యొక్క ప్రవర్తన, వారి కదలికలు గమనిస్తూ వారితో ప్రేమగా మనసువిప్పి మాట్లాడి వారి మానసిక ప్రవర్తనను గమనించి వారికి ఏవైనా ఇబ్బంధులు ఎదురైనచో తల్లి తండ్రి దృష్టికి తీసుకువెళ్లడం లేదా ఏదైనా ఇబ్బందికరమైన, ప్రమాదకరమైన పరిస్థితి ఉంటే, హాస్టల్స్, వసతి గృహాల ప్రాంతం లో ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన, ఇబ్బందులకీ గురిచేస్తున్నారనే సమాచారం ఉన్నా వెంటనే పోలీస్ వారి దృష్టి కి తెచ్చినచో తగు చర్యలు చేపట్టగలమని ఎల్లప్పుడూ పోలీస్ అందుబాటులో ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ సమావేశం లో డి. సి. పి., ఎగ్గడి భాస్కర్, ఐ.పి.యస్., డి.సి.పి., మంచిర్యాల ఆర్. ప్రకాష్, ఎ.సి.పి., మంచిర్యాల, యస్.ప్రమోద్ రావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మంచిర్యాల, హైమ, షి టీం ఇంచార్జ్ పాల్గొన్నారు.

# రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

- **నిర్లక్ష్యం గా, అజాగ్రత్త గా వాహనాలు నడపడం వల్లనే అధిక రోడ్డు ప్రమాదాలు**
- **రోడ్ భద్రత మాషోత్సవాలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్... జనవరి 29:**



రోడ్ భద్రత మాషోత్సవాల సందర్భంగా పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణ కేంద్రం లోని ఐటిఐ కళాశాల ఆవరణలో ఆటో డ్రైవర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం



ఐటిఐ కళాశాల, బస్ స్టాండ్, కమాన్ చౌరస్తా నుండి, కలెక్టరేట్ అక్కడ నుండి ఆర్ టి ఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. ఖాకీ చొక్కా విధిగా ధరించడంతో పాటు లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనానికి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల, సైనేజ్ ల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాదాలకు కారణం కావద్దని డ్రైవర్లకు సూచించారు. ఆటో డ్రైవర్లు ప్రయాణికులతో సత్ప్రవర్తనతో మెలుగాలని, ప్రమాదాల నివారణకు సహకరిస్తూ ప్రమాదరహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలని సీఐ కోరారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని, రోడ్ల మీద ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపవద్దని సూచించారు. ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకునే సమయంలో, దింపే సమయంలో రోడ్డు పక్కన ఆపాలని, తద్వారా ప్రయాణికుల భద్రత లక్ష్యంగా మన్ననలు పొందాలని సూచించారు. ఎక్కడ పడితే అక్కడ ఆటోలు నిలపకుండా ఆటో స్టాండ్ లలో మాత్రమే నిలపాలని కోరారు. వాహనం నడిపే సమయంలో డ్రైవింగ్ పై శ్రద్ధ వహించాలని, అలా కాకుండా భారీ శబ్దాలతో కూడిన మైక్ సెట్లను అమర్చి ప్రయాణికులకు అసౌకర్యం కల్పించవద్దని కోరారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సామజిక బాధ్యత గా క్షతగాత్రులను దగ్గర లో ఉన్న ఆస్పత్రికి తరలిస్తే వారిని బతికించుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, జిల్లా రవాణా అధికారి రంగా రావు, ఏఎంవిఐ మధు మరియు సిబ్బంది, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు బొంకూరి నర్సయ్య, తహేర్, అజ్గర్, రెడ్డి మరియు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 2న వరంగల్ లో జరిగే బీసీ గర్జన సభను జయప్రదం చేయండి

- **ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్**



**వెలుతురు న్యూస్ సూర్యాపేట జనవరి 30**
ఫిబ్రవరి 2న వరంగల్ లోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగే బిసి గర్జన సభను జయప్రదం చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసి ఎంఎస్ మాజీ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ లో బుధవారం ఆయన నివాసం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 60 శాతం పై ఉన్న బీసీలు రాజకీయ, ఆర్థిక, విద్యాపరంగా, సిని రంగంలో బీసీలు అణచివేతకు గురవుతున్నారని తక్కువ శాతం అగ్ర కులాలు పెత్తనం చెలాయిస్తూ బీసీ ఓట్లను పావులుగా వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచిన కానీ వెనుకబడిన వర్గాల జీవితంలో మార్పు లేదని అగ్రకుల పేద విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యుసి రిజర్వేషన్ ను వర్తింపజేయడం వలన బీసీ విద్యార్థులు అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం లో రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇచ్చిందని పూర్తిస్థాయిలో ఏ ఒక్క హామీను కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందని విమర్శించారు. బీసీ ప్రధాని ఉండి కూడా బీసీలను కు న్యాయం జరగడం లేదని వాపోయారు. బీసీలను ద్రోహం చేస్తున్న పార్టీల వైఖరిని ఎండగట్టి బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా చైతన్యం తీసుకొస్తామని చెప్పారు. బీసీ మహా గర్జనకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీసీ మేధావులు, బీసీ సంఘాల నాయకులు హాజరవుతున్నారని పార్టీలకతీతంగా బీసీలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగస్వామి, చాంద్ పాషా, వల్లాల సైదులు, ఆవుల అంజయ్య యాదవ్, గండమల్ల వెంకన్న, మామిడి శోభన్, జానకీరాములు, వల్లాల బుచ్చయ్య, సుమన్, విజయ్, కోటేష్, బూర కిరణ్, తదితరులు పాల్గొన్నారు

## ఏసీబీ వలలో కామారెడ్డి జిల్లా లింగం పేట ఎస్.ఐ. సుధాకర్




**వెలుతురు కామారెడ్డి జిల్లా జనవరి 29:**
వాహనాలు అమ్మకాలు, కొనుగోలు చేసే వ్యాపారి నుంచి 12 వేలు లంచం అడిగిన ఎస్.ఐ. జిల్లా కేంద్రంలోని హనుమాన్ జంక్షన్ వద్ద 12 వేలు లంచం తీసుకుంటూ రెండ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ ఎస్.ఐ. సుధాకర్.

# ఆదిలాబాద్ మున్సిపాలిటీలో వీలినమైన కాలనీలు మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తాను

- **ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 29:**



ఆదిలాబాద్ మున్సిపాలిటీలో వీలినమైన కాలనీలు మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు పేర్కొన్నారు. పట్టణంలోని సర్వే నంబర్ 170 కాలనీ. టీచర్స్ కాలనీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను బుధవారం ఎమ్మెల్యే గారు పరిశీలించి మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనులు కాలనీలో కొనసాగుతున్న అన్నారు. ఇటీవల కాలనీలో మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలుమార్లు కాలనీవాసులు తమ దృష్టికి తీసుకోవచ్చారన్నారు. కోటి 60 లక్షలు ఆదిలాబాద్ మున్సిపాలిటీ నిధులతో ప్రత్యేకంగా వీలిన కాలనీలా అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు కార్యక్రమంలో అధికారులు పట్టణ బిజెపి నాయకులు స్వామి రెడ్డి . ఆదేల్లు కృష్ణ యాదవ్ .దారట్ల జీవన్. అశోక్ రెడ్డి విజయ్ తదితరులు పాల్గొన్నారు









# సూర్యాపేట జిల్లాలోని నాలుగు ఎత్తిపోతల పథకాలకు భూసేకరణ

- **రాష్ట్ర భూసేకరణ ఆర్ & ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి**




**వెలుతురు న్యూస్ సూర్యాపేట జనవరి 30**
జిల్లాలోని నాలుగు కొత్త ఎత్తిపోతల పథకాలకు భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని రేవెన్యూ,ఇరిగేషన్ అధికారులతో కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. బుధవారం సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ సమావేశ మందిరము నందు ఇరిగేషన్ అధికారులతో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో మంజూరైన నాలుగు ఎత్తిపోతల పథకాలైన, బెట్ట తండా లిఫ్ట్ ఇరిగేషన్ పాలకీడు మండలం, రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం చింతలపాలెం మండలం, రెడ్ల కుంట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కోదాడ మండలం, ఉత్తమ్ పద్మావతి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ అనంతగిరి మండలం చెందిన నాలుగు ఎత్తిపోతల పథకాలు జిల్లాకు మంజూరు అయ్యాయని, వీటి ఏర్పాటు కొరకు భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేసి ఇరిగేషన్ శాఖకు అప్పగించాలని అలాగే ఇరిగేషన్ అధికారులు ఈ నాలుగు ఎత్తిపోతల పథకాల పనులు త్వరగా పూర్తి చేయవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబు, ఇరిగేషన్ ఎస్సీ శివ ధర్మ తేజ, కోదాడ సత్యనారాయణ, రామకిషోర్, డీఐఓ ప్రేమ్చంద్, భూ సేకరణ విభాగం సూపర్ సీనియర్ అసిస్టెంట్ ఆకాష్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# చట్టసభలకు ఎన్నికైన వారు రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారు.

- **ఫిబ్రవరి 23 న భహిరంగ సభ ను విజయవంతం చేయండి.**
- **కలవేన శంకర్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు**




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ జనవరి 29:**
సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా పార్టీ కార్యాలయం లో జోగుల మల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలవేన శంకర్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ సిపిఐ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఫిబ్రవరి 23 న బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. చట్టసభలకు ఎన్నికైన వారు కేంద్రంలో ప్రధాన బాధితుల్లో ఉన్న మంత్రులు రాజ్యాంగానికి విరుద్ధంగా రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ మాట్లాడడం సరికాదని తెలియజేస్తున్నాము. దేశంలో సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా తిరగబడితేనే జరుగుబాటు జరిగింది అప్పుడే స్వాతంత్రం సిద్ధించింది. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ సెక్యులర్ భావజాలానికి తూట్లు పొడిచే విధానాలు మానుకోవాలని బిజెపి ప్రభుత్వాన్ని కోరారు. ఈ దేశంలో కమ్యూనిస్టు పార్టీ దున్నేవానికి భూమి లక్ష్యంగా సమసమాజ స్థాపన కోసం సెక్యులర్ భావజాలంతో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ ముందుకు వెళ్లాలనీ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సంపూర్ణ స్వాతంత్రం కోసం ఏర్పడ్డ కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఫిబ్రవరి 23న భహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజల్ని కోరారు. ఎస్ సి. వర్గీకరణ కు సిపిఐ అనుకూలం సిపిఐ జాతీయ సమితి నిర్ణయం గతంలో నే జాతీయ పార్టీ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం చేసింది. సుప్రీంకోర్టు తీర్పు కనుకూలంగా ఎస్సీ వర్గీకరణకు సిపిఐ పార్టీ అనుకూలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామడుగు లక్ష్మణ్ జిల్లా కార్యదర్శి, జోగుల మల్లయ్య,మేకల దాసు,రేగుంట చంద్రశేఖర్,చిప్ప నర్సయ్య,బొల్లం పూర్ణిమ,భీమనదుని సుదర్శన్, దాగం మల్లేష్,మిట్టపల్లి శ్రీనివాస్, ఖలిందర్ ఆలీ ఖాన్ లు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి

**- అనంత చంద్ర శేఖర్ గౌడ్**

**చండూర్ వెలుతురు జనవరి 29:**



చండూర్ మండల తహసీల్దార్ ఆఫీస్ నందు 55 మంది కల్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు చెక్కులను పంపిన చేసిన తహసీల్దార్ దశరథ నాయక్ కార్యక్రమంలో పాల్గొన్న చండూర్ పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్ మాజీ సర్పంచులు కోడి గిరి బాబు,నల్లగంటి మల్లేశం, మరియు భూతరాజు దశరథ, గుండూరి జనార్ధన్, ఎండీ ముజ్జు, పన్నాల లింగయ్య,ఐతరాజు మల్లేష్, కారింగు రామూర్తి, భూతరాజు వేణు, బోడ వెంకటేశం,బెల్లంకొండ శేఖర్,ఇరిగి వెంకటేశం,చొప్పరి లింగయ్య, కన్నెబోయిన నాగరాజు, ఇరిగి చరణ్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు



## నిరాధారణ వార్తలు రాస్తే పట్టాలమీద పండబెడుతా

● మీడియా ప్రతినిధులకు ఎమ్మెల్యే స్ట్రాంగ్ వార్నింగ్




**అమరావతి,జనవరి29( వెలుతురు):**
ఏపీలోని అనంతపురం జిల్లా అధికార పార్టీకి చెందిన గుంతకల్ టీడీపీ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మీడియా ప్రతినిధులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. తన నియోజకవర్గంలో పర్యటించిన ఎమ్మెల్యే అక్కడి విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూనే హెచ్చరికలు జారీ చేశారు. తనకు సంబంధం లేకుండా నిరాధారణ వార్తలు రాస్తే రైలు పట్టాలపై పండబెడుతానని ఘాటుగానే హెచ్చరించారు. మీడియా అంటే నాకు లెక్కలేదని స్పష్టం చేశారు. అన్ని చేసి వచ్చిన వాడిని. ఏం రాసుకుంటారో. రాసుకోండి అంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. తాను తప్పుచేయనని, తప్పు చేసినట్టయితే తన దృష్టికి తీసుకువస్తే సరిదిద్దుకుంటా. తప్పు చేయనట్టయితే తాట తీస్తానని మరోసారి హెచ్చరిస్తున్నాని, వార్తలు రాసేటప్పుడు అన్ని విధాలా ఆలోచించి వార్తలు రాయాలని హితవు పలికారు.

## ఆలయాలపై తప్పుడు ప్రచారాలపై యూట్యూబ్ ఛానళ్లపై కేసు నమోదు



**అమరావతి,జనవరి29( వెలుతురు):**
ఆలయ అధికారులపై తప్పుడు ప్రచారం చేసిన పలు యూట్యూబ్ ఛానళ్లపై పోలీసులు చర్యలు చేపట్టారు. ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు ఇటీవలే తిరుమల ఆలయన సందర్శనకు వెళ్లారు. అయితే, ఆయనకు దర్శన ఏర్పాట్లు కల్పించడంలో టీటీడీ అధికారులు విఫలమయ్యారంటూ ప్రచారం జరిగింది. చాగంటికి వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారని పలు యూట్యూబ్ ఛానళ్లు ప్రసారం చేశాయి. ఇది కాస్తా తిరుమల తిరుపతి దేవస్థానం దృష్టికి వెళ్లింది. దీనిపై అధికారులు సీరియస్ అయ్యారు. ఈ మేరకు ఆయా యూట్యూబ్ ఛానళ్లపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వారి ఫిర్యాదు మేరకు తిరుపతిలోని ఎస్వీ యూనివర్శిటీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఇథనాల్ కంపెనీ ఫ్యాక్టరీ రద్దు కోసం కొనసాగుతున్న దీక్షలు



**జోగులాంబ గద్వాల,జనవరి29( వెలుతురు):**
ఇథనాల్ ఫ్యాక్టరీగా వ్యతిరేకంగా ప్రజల ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద దన్వాడ గ్రామంలో జీఆర్ఎఫ్ ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని గ్రామస్తులు చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు ఏడవ రోజుకు చేరుకున్నాయి. బుధవారం ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కంపెనీ రద్దు అయ్యేంతవరకు మీతో పాటు కృషి చేస్తామన్నారు. ప్రజాభిప్రాయం మేరకు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తామన్నారు. కాగా, వీరి దీక్షకు చుట్టుపక్కల ఉన్న 11గ్రామాలకు చెందిన రైతులు మద్దతు తెలుపుతూ దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ పెద్దధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే మండలంలోని వివిధ గ్రామాల్లోని పంట భూములు నాశనమవుతాయని ఆవేదన వ్య క్తం చేశారు. అంతేకాకుండా పరిశ్రమ నుంచి వచ్చే వ్యర్థాల ద్వారా తుంగభద్ర నదితోపా టు పరిసర గ్రామాల్లో తాగునీరు కూడా కలుషితమయ్యే అవకాశం ఉందన్నారు. ప్రభు త్వం వెంటనే ఫ్యాక్టరీ అనుమతులు రద్దు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

## ఏపీ శకటానికి మూడో స్థానం

**అమరావతి,జనవరి29( వెలుతురు):**
రిపబ్లిక్‌డే వేడుకల సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన పరేడ్‌లో ఆంధ్రప్రదేశ్ నిర్వహించిన శకటానికి మూడో స్థానం దక్కింది. ఏపీ ప్రదర్శించిన ఏటికొప్పాక బొమ్మల శకటం పరేడ్‌ను తిలకించేందుకు వచ్చిన అతిథులు, ప్రజలకు ఎంతగానో ఆకట్టుకుంది. పరేడ్‌లో అన్ని రాష్ట్రాలకు చెందిన శకటాల ప్రదర్శనతో పాటు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. కాగా శకటాల ప్రదర్శనలో ఉత్తరప్రదేశ్‌కు మొదటి స్థానం, త్రిపురకు రెండో స్థానం దక్కిగా ఏపీకి మూడో స్థానం వచ్చినట్లు రక్షణ మంత్రిత్వశాఖ ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ శకటంగా గిరిజన శాఖ శకటం ఎంపికైనట్లు పేర్కొంది. త్రివిధ దళాల్లో జమ్మూకశ్మీర్ రైఫిల్స్ కవాతు బృందం, కేంద్ర బలగాల విభాగంలో ఢిల్లీ పోలీసు కవాతు బృందం ఉత్తమ మార్చింగ్ కంటింజెంట్‌గా ఎంపికయ్యాయి.



## పరువు హత్య కేసులో విస్తుపోయే నిజాలు

**అమరావతి,జనవరి29( వెలుతురు):**
రాష్ట్రంలో సంచలన సృష్టించిన సూర్యాపేట పరువు హత్య కేసులో ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూస్తున్నాయి. వడ్లకొండ కృష్ణ అలియాస్ మాలబంటిని హత్య చేసి మృతదేహాన్ని కారు డిక్కీలో వేసుకుని రాత్రి 8 గంటల పాటు నిందితులు షికారు చేశారు. పరువు హత్యకు భార్గవి నానమ్మే ప్రతీకారమే కారణమని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. కృష్ణను హత్య చేసేందుకు నిందితులు రెండు నెలల క్రితమే ప్లాన్ చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. సూర్యాపేటకు చెందిన కృష్ణ అలియాస్ మాలబంటి, పిల్లలమర్రికి చెందిన నవీన్ ఇద్దరి సాధారణ పరిచయమే ఉంది. నవీన్ సోదరి భార్గవిని ఓ యువకుడు లైంగికంగా వేధించాడు. దీంతో నవీన్.. కృష్ణ సహాయంతో ఆ యువకుడిని బెదిరించారు. ఆ తర్వాత నవీన్.. కృష్ణలిద్దరూ స్నేహితులుగా మారారు. కృష్ణ తరుచూ పిల్లలమర్రిలోని నవీన్ ఇంటికి వస్తూపోతూ ఉండేవాడు. ఇదే క్రమంలో భార్గవి, కృష్ణలు ప్రేమలో పడ్డారు. అయితే భార్గవికి ఓ ప్రభుత్వ ఉద్యోగికి ఇచ్చి పెళ్లి చేసేందుకు కుటుంబ సభ్యులు నిర్ణయించారు. ఇంతలోనే భార్గవి, కృష్ణలు ఆరు నెలల క్రితం ఇంటి నుంచి పారిపోయి స్నేహితుల సమక్షంలో పెళ్లి చేసుకున్నారు. భార్గవి గౌడ కులానికి చెందిన యువతి కాగా, కృష్ణ ఎస్సీ వర్గానికి చెందినవాడు. అయితే వీరి కులాంతర ప్రేమ వివాహాన్ని భార్గవి కుటుంబ సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. కొన్ని నెలలుగా తన కుమారుడు, మనుమళ్లను భార్గవి నానమ్మ



బుచ్చమ్మ రెచ్చగొడుతోంది. స్నేహితుడుగా వచ్చి తన సోదరిని ప్రేమ పేరుతో పెళ్లి చేసుకోవడాన్ని నవీన్ జీర్ణించుకోలే కృష్ణపై రగిలిపోయాడు. దీనికి తోడు భార్గవి ఇంట్లో ఆధిపత్యాన్ని చలాయించే నానమ్మ బుచ్చమ్మ కూడా నవీన్‌ను మరింత రెచ్చగొట్టింది. కృష్ణ అలియాస్ మాలబంటిని హత్య చేసేందుకు రెండు నెలల క్రితమే పథకం వేశాడు నవీన్. తాళ్లగడ్డకు చెందిన మహేశ్ తోపాటు నల్గొండకు చెందిన యువకుడి సాయాన్ని నవీన్ తీసుకున్నాడు. ఈ ప్లాన్ లో భాగంగానే కృష్ణతో మహేశ్ స్నేహం చేస్తున్నట్లు నటించాడు. కృష్ణను హత్య చేసే పథకాన్ని జనవరి 19వ తేదీన అమలు చేయాలని చూసినా సాధ్యం కాలేదు. చివరికి జనవరి 27వ తేదీ ఆదివారం రాత్రి కాపు కాసి హతమార్చారు. స్నేహితుడు బైరు మహేష్ ఫోన్ చేయడంతో కృష్ణ ఆదివారం సాయంత్రం ఐదు గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్ళాడు. సూర్యాపేట శివారులో ఉన్న మహేష్ వ్యవసాయ పొలం వద్ద కృష్ణను నవీన్, మహేష్ మరో నలుగురు కలిసి ఉరి వేసి హత్య చేశారు. రాత్రంతా కారులో మృతదేహంతో షికారు. కృష్ణ మృతదేహాన్ని ఎక్కడ పడవేయాలో తెలియక కారు డిక్కీలో వేసుకుని రాత్రివేళ 8 గంటల పాటు ఆరుగురు నిందితులు తిరిగారు. హత్య చేసిన తర్వాత మృతదేహాన్ని కారులో ఆత్మకూర్(ఎస్) మండలం పాత సూర్యాపేటలో బంధువుల ఇంటి వద్ద ఉన్న బుచ్చమ్మకు చూపించి సంతృప్తి పరిచారు. అనంతరం నల్గొండలో ఉన్న మరో మిత్రుడికి డెడ్ బాడీని చూపారు. మృతదేహాన్ని నల్గొండ పరిసరాల్లోనే వదిలేయాలని భావించినా సాధ్యం కాక తిరిగి సూర్యాపేటకు తీసుకొచ్చారు. చివరికి పిల్లలమర్రి సమీపంలోని మూసీ కాల్వకట్టపై మృతదేహాన్ని వదిలేసి నిందితులందరూ పరారయ్యారని పోలీసులు తెలిపారు. భార్గవి నానమ్మ బుచ్చమ్మ తోపాటు సోదరుడు నవీన్, మహేష్ లతో పాటు మరో నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో ఈ పరువు హత్య కేసులో విస్తుపోయే విషయాలు వెలుగు చూశాయి.

## పోలీసులపై నోరేపారేసుకున్న మక్కన్‌సింగ్

**పెద్దపల్లి,జనవరి29( వెలుతురు):**
రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ బిల్లులో భాగంగా తెలంగాణకు భారత ప్రభుత్వం 2400ల మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా మొదటి విడతలో 800ల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించగా మరో 800ల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం ప్రాజెక్టును నిర్మించనుంది. ఇందులో భాగంగా తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్? ఫేజ్-2 పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లా రామగుండంలోని జ్యోతిగనర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు దాదాపుగా 800ల మంది వరకు పోలీసులను మోహరించారు. పెద్ద ఎత్తున పోలీసు పహరా నడుమ ప్రజాభిప్రాయ సేకరణను పూర్తి చేయగా కార్యక్రమం ప్రారంభానికి ముందే రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను అరెస్టు చేసి మంచిర్యాల జిల్లా జైపూర్ పోలీసు స్టేషన్‌కు తరళించగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన వందల మంది నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టులు, హౌజ్ అరెస్టులు చేశారు. అయితే ఇదే కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన రామగుండం ఎమ్మెల్యే,



పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు మక్కన్ సింగ్ రాజ్‌ఠాకూర్‌తో పాటుగా ఆయన అనుచరులు పోలీసులపై తిరగబడ్డారు. ప్రజాభిప్రాయ సేకరణ వీఐపీ గేట్ వద్దకు ఎమ్మెల్యే తన వాహణ కాన్వాయ్‌తో ప్రవేశించేందుకు ప్రయత్నించగా అక్కడ ట్రాఫిక్ డ్యూటీ నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ జాన్ నర్సింలు వారిని అడ్డుకున్నారు. ఒక్కరే వెళ్లాలని చెప్పడంతో ఎమ్మెల్యేతో పాటుగా ఆయన అనుచరులు ఏసీపీపై తిరగబడ్డారు. నా వాహనాన్ని ఆపిన ఆ పాగల్ గాడు ఎవడంటూ ట్రాఫిక్ ఏసీపీపై ఎమ్మెల్యే మక్కన్ సింగ్ మండిపడ్డారు. ఇదే సమయంలో ఆయన అనుచరులు ఇది కాంగ్రెస్ రాజ్యాంగం అంటూ చేతులతో నెట్టేసి ఏసీపీపై దాడికి దిగే ప్రయత్నం చేశారు. చోద్యం చూస్తూ ఏసిపికే గొడవ వద్దంటూ తోటి పోలీసులు, ఏసీపీ మడత రమేష్‌లు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ వాహనాన్ని ఆ మార్గంలో వెళ్లొద్దని ఆపిన ట్రాఫిక్ ఏసీపీకి పరాభావం ఎదురయ్యింది. తన వాహనాన్ని ఆపిన ఆ పాగల్ గాడు ఎవడంటూ ట్రాఫిక్ ఏసీపీ జాన్ నర్సింహులును ఎమ్మెల్యే తిట్టడంతో ఏసీపీ సైతం అదే స్థాయిలో ప్రతిఘటించడం ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నది.

## యూజీసీ కొత్త నిబంధనలను వ్యతిరేకిస్తున్నాం

● రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్టారెడ్డి

**హైదరాబాద్,జనవరి29( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల్లో ప్రొఫెసర్ పోస్టుల నియామకాలు, పదోన్నతులు, ఉపకులపతుల ఎంపికకు సంబంధించిన తదితర అంశాలపై యూజీసీ జారీ చేసిన ముసాయిదాను వ్యతిరేకిస్తున్నట్లు రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వి బాలకృష్టారెడ్డి తెలిపారు. ఈ మేరకు తాజాగా ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వెల్లడించారు. ఉపాధ్యక్షుడు పురుషోత్తం, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల వీసీల నియామకాన్ని కేంద్రం తన చేతుల్లోకి తీసుకోవడం సరికాదన్నారు. 90 శాతానికిపైగా బడ్జెట్ ఇచ్చే రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర లేకుండా ఉపకులపతులను కేంద్ర ప్రభుత్వం ఎలా నియమిస్తుందని ప్రశ్నించారు. ప్రొఫెసర్‌గా కనీసం పదేళ్ల సర్వీస్ కూడా లేకుండా ఏ రంగంలోని వారినైనా వీసీగా నియమించేలా యూజీసీ నిబంధనలు మార్చడం సరికాదన్నారు. పదోన్నతులకు కేర్ జర్నల్లలో పరిశోధనా వ్యాసాలు ప్రచురించాలని గతంలో చెప్పిన యూజీసీ ఇప్పుడు దాన్ని ఎత్తివేయడం ఏంటని విమర్శించారు. వీటిపై అధ్యయనం చేసి, త్వరలో సీఎం రేవంత్‌రెడ్డికి నివేదిక అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ క్రమంలో అన్ని యూనివర్సిటీలు యూజీసీ నిబంధనలతో విభేదించాలని



పిలుపునిచ్చారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు స్వశక్తిపై నిలబడేలా జాతీయ విద్యా విధానంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో సరికొత్త మార్పులకు ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. దీనిలో భాగంగా 2017లో తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వృత్తి విద్య కోర్సులను మళ్లీ పట్టాలెక్కించే పనిలో పడింది కూటమి సర్కార్. వీటిని పాఠశాల స్థాయి నుంచే నేర్పిస్తే భవిష్యత్తులో ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని భావిస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ పేరుతో పలు రంగాల్లో ప్రత్యేక శిక్షణగా అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

### కుంభమేళా విషాదంపై చంద్రబాబు విచారం



**అమరావతి,జనవరి29( వెలుతురు):**
ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరణించిన కుటుంబాలకు ఆ దేవుడు మనోధైర్యం కల్పించాలని కోరారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాలో తొక్కిసలాట జరిగి 15 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. మౌని అమావాస్య సందర్భంగా అమృత స్నానంలో పాల్గొనేందుకు లక్షల సంఖ్యలో భక్తులు త్రివేణి సంగమానికి చేరుకున్నారు. బుధవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఆ తొక్కిసలాటలో 15 మంది మృతిచెందారు. మరో 50 మందికిపైగా గాయపడినట్లు సమాచారం. ప్రయాగ్‌రాజ్‌లోని స్వరూపరాణి ఆస్పత్రికి మృతదేహాలను తరలించారు.

## ప్రజాప్రతినిధుల మధ్య ఫైట్..

**ఖమ్మం, జనవరి 29, వెలుతురు:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కీలకమైన ప్రాంతం భద్రాచలం నియోజకవర్గం. ఏజెన్సీ ప్రాంతంతో పాటు దక్షిణ అయోధ్యగా పిలువబడే ప్రాంతమిది. ఇలాంటి పుణ్యక్షేత్రాల్లో పోలీస్ పోస్టింగ్ ఉంటే రాజకీయ, అధికారులతో పరిచయాలు పెరుగుతాయి. దర్శనాలు చేయించి అధికారులను మచ్చిక చేసుకోవ చ్చు. అక్కడ పోస్టింగ్ వస్తే చాలు.. ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడైనా కావాల్సిన పనులు చేయించుకోవచ్చు. అలాంటి పోస్టింగ్ కోసం పైరవీలు భారీగా సాగుతాయి.అయితే ఆ పైరవీలు ఇప్పుడు భద్రాచ లంలో ఇద్దరునేతల మధ్య పంతాన్ని రాజేశాయి. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన పొదెం వీరయ్య ఓటమి పాలైయ్యారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచిన డాక్టర్ తెల్లం వెంకట్రావు కొద్దిరోజులకే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అప్పటి వరకు పోదెం వీరయ్య వర్సెస్ తెల్లం వెంకట్రావుగా ఉండే రాజకీయాలు ఒక్కసారిగా.. ఒకే పార్టీలో రెండు వర్గాలుగా మారిపోయాయి. పొదెం వీరయ్యకు భట్టి విక్రమార్క అండదండలు ఉన్నాయి. కార్పొరేషన్ పదవి కూడా తెచ్చుకున్నారు. తెల్లం వెంకట్రావుకు మంత్రి పొంగులేని శ్రీనివాస్‌తో మంచి సాన్నిహిత్యం ఉంది.వీళ్లద్దరి మధ్య ఉన్న పంతానికి భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ పోస్టింగ్‌లే కొలమానంగా మారిపోయాయి. గత




ప్రభుత్వంలో భద్రాచలం పోస్టింగ్ కోసం ఆర్ వెంకటేశ్వర్లు ప్రయత్నించి విఫలమయ్యారు. కొత్త ప్రభుత్వం రాగానే ఎట్టకేలకు భద్రాచలం పోస్టింగ్ తెచ్చుకున్నాడు. అయితే ఆయన బాధ్యతలు చేపట్టి నెల రోజులు కాకముందే ఆర్ వెంకటేశ్వర్లకు బదిలీ ఆర్డర్ వచ్చేసింది. ఈయన బదిలీ వెనుక పొదెం వీరయ్య హస్తం ఉందని లోకల్ టాక్. సంజీవ రావు అనే పోలీస్ ఆఫీసర్ కోసమే.. వెంకటేశ్వర్లను బదిలీ చేయించారని ప్రచారం జరిగింది. సీఐ సంజీవరావు వచ్చి ఏడాది కూడా కాలేదు. ఈయనకు కూడా బదిలీ ఉత్తర్వులు రానే వచ్చేశాయి. దీని వెనుక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు వ్యూహం ఉందనే గాసిప్ బలంగా వినిపిస్తోందిసీఐ సంజీవరావు ప్లేస్‌లో బరపాటి రమేశ్ అనే పోలీస్ ఆఫీసర్‌ను తీసుకుని వచ్చారని లోకల్ గాసిప్. ములుగుకు చెందిన రమేశ్‌కు పొదెం వీరయ్య ప్రత్యర్థి అయిన సీతక్క అండదండలు ఉన్నాయన్న ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. బదిలీ లెటర్ రాగానే రమేశ్ హుటాహుటానా భద్రాచలంలో పీఎస్‌లో రిపోర్ట్ చేశారట. అయితే ఇక్కడే ట్విస్ట్ ఉంది. పాత సీఐ సంజీవరావు బదిలీ అవ్వడానికి ఇష్టపడటం లేదట. తాను వచ్చి కనీసం ఏడాది కూడా కాలేదని అప్పుడే బదిలీ ఎలా చేస్తారంటూ స్వరం వినిపిస్తున్నాడట. ఎలాగైనా తన బదిలీ అప్పించాలంటూ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్యను రిక్వెస్ట్ చేస్తున్నారట.దీంతో కోపంతో ఊగిపోయిన పొదెం వీరయ్య.. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమా ర్కకి ఫిర్యాదు చేశారని తెలుస్తోంది. తాను తీసుకొచ్చిన వ్యక్తిని ఎలా బదిలీ చేస్తారంటూ నిలదీస్తున్నారట. ఇది ముమ్మాటికి తనకే అవమా నమే అంటూ అసంతృప్తి వెళ్లగక్కారట. ఇటు ఎమ్మెల్యే తెల్లం సైతం సీఐ పోస్టు పంచాయితీని మంత్రి పొంగులేటి దగ్గరకు తీసుకువె ళ్లారట. మొత్తానికి భద్రాచలం టౌన్ సీఐ పోస్ట్ పంచాయితీ మంత్రుల ముందుకు వెళ్లింది. ఇక్కడ రమేశ్ సీఐగా వస్తే తెల్లం పంతం నెగ్గినట్టు.. సంజీవరావును సీఐగా కొనసాగిస్తే.. పొదెం వీరయ్యకు మాట నిలబడినట్టు.. మరి రాయయ్య ఊరిలో చెలరేగిన ఈ పోస్టింగ్ పంచాయితీని మంత్రులు ఎలా డీల్ చేస్తారో చూడాలి..

## మహాకుంభమేళాకు మరో ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్,జనవరి29(వెలుతురు):**
మహా కుంభమేళాకు వెళ్లాలనుకునే భక్తులకోసం మరో 4 ప్రత్యేకరైళ్లను నడపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఇందులో రెండు ప్రత్యేక రైళ్లు ఫిబ్రవరి 5, 7 తేదీల్లో చర్లపల్లి నుంచి దానాపూర్‌కు, 7, 9 తేదీల్లో మరో రెండు రైళ్లు తిరుగు ప్రయాణంలో దానాపూర్ నుంచి చర్లపల్లికి రానున్నాయి. మార్గమధ్యంలో ఖాజీపేట్, పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్, బలార్ష, చంద్రాపూర్, సేవాగ్రమ్, నాగ్‌పూర్..తదితర స్టేషన్లలో ఈ ప్రత్యేక రైళ్లకు హాల్ట్ ఏర్పాటు చేసినట్లు సీపీఆర్‌ఓ శ్రీధర్ తెలిపారు.

## విఐపి సంస్కృతి వల్లనే ప్రయాగ్ రాజ్ ఘటన

- కాంగ్రెస్ నేతలు రాహుల్, ఖర్గేల విమర్శలు
- యూపి సిఎం యోగిని తప్పించాలన్న అఖిలేశ్



**న్యూఢిల్లీ,జనవరి29(వెలుతురు):**
ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో తొక్కిసలాట చోటుచేసుకున్న ఘటనలో 20మందిక పైగా మృతి చెందగా, అనేకమంది గాయపడినట్లు తెలుస్తోంది. ఈక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ ఘటనపై స్పందించారు. పాలనా యంత్రాంగం సాధారణ భక్తుల గురించి కాకుండా వీఐపీల తరలింపుపై ప్రత్యేక దృష్టిసారించడమే దీనికి కారణమని ఆయన విమర్శించారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. 'మహా కుంభమేళా లో తొక్కిసలాట ఘటనలో అనేకమంది భక్తులు ప్రాణాలు కోల్పోవడం, గాయాలపాలవడం చాలా బాధాకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నా. పాలనా యంత్రాంగం సాధారణ భక్తుల గురించి కాకుండా.. వీఐపీల తరలింపుపై ఎక్కువ దృష్టిపెట్టడమే ఈ విషాద సంఘటనకు కారణం. ఈ మహా కుంభమేళాలో మహాస్నానాలు ఇంకా అనేకం జరగాలి. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ఇలాంటి విషాదకర ఘటనలు పునారావృతం కాకుండా వ్యవస్థను మెరుగుపరచాలి. వీఐపీ సంస్కృతిని అరికట్టి.. సామాన్య భక్తులకు ప్రాధాన్యమివ్వాలి' అని రాహుల్ రాసుకొచ్చారు. అరకొర ఏర్పాట్లే ఈ ప్రమాదానికి కారణమని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఎక్స్ వేదికగా ఆరోపించారు. రూ.వేల కోట్లు ఖర్చు పెట్టినా ఏర్పాట్లు అంతంతమాత్రంగా ఉండటం శోచనీయమన్నారు. భక్తుల సౌకర్యాల కంటే స్వీయ ప్రచారం పైనే ఎక్కువ దృష్టి పెట్టారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆయన విరుచుకుపడ్డారు. ప్రభుత్వం మేలుకొని సాధారణ భక్తులకు మౌలిక వసతులు కల్పించి.. వీఐపీల రాకపోకలను నియంత్రించాలన్నారు. కుంభమేళాలో జరిగిన ఘటనపై సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ సైతం స్పందించారు. దీని నిర్వహణ నుంచి యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను తొలగించాలని ఆయన ఈసందర్భంగా డిమాండ్ చేశారు. నిర్వహణ లోపమే ఈ ఘటనకు కారణమన్నారు. కుంభమేళా నిర్వహణను సైన్యానికి అప్పగించాలన్నారు. ఈ ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ యోగి రాజీనామా చేయాలని అఖిలేశ్ యాదవ్ డిమాండ్ చేశారు.

## ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

**అమరావతి,జనవరి29(వెలుతురు):**




ఏపీలో మరో రెండు నెలల్లో ఖాళీ కానున్న రెండు పట్టభద్రులు, ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానాన్ని భర్తీ చేసేందుకు భారత ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. ఉభయగోదావరి జిల్లాలు, గుంటూరు, కృష్ణా నియోజకవర్గాల్లో రెండు పట్టభద్రుల స్థానాలకు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాలోని ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం ఏపీలోని పట్టభద్రుల స్థానాలకు ఐలా వెంకటేశ్వరరావు, కెఎస్ లక్ష్మణారావు, టీచర్ ఎమ్మెల్సీగా పాకాలపాటి రఘువర్మ కొనసాగుతున్నారు. ఈ ముగ్గురి పదవికాలం మార్చి 29తో ముగుస్తుంది. ఈ స్థానాలను , భర్తీ చేసేందుకు గాను ఎన్నికల షెడ్యూల్‌ను ఖరారు చేసింది. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ జారీ, 10వ తేదీన నామినేషన్లకు ఆఖరు గడువు, 11న పరిశీలన , 13న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ఉంటుందని ఎన్నికల సంఘం ప్రకటించింది. ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, మార్చి 3న కౌంటింగ్, ఫలితాల వెల్లడి ఉంటుందని స్పష్టం చేసింది.

## ఏపీకి 12 వృద్ధాశ్రమాలు మంజూరు

**అమరావతి,జనవరి29(వెలుతురు):**
కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏపీలోని వృద్ధులకు తీపికబురును అందించింది. తోడులేని అనాధ వృద్ధులకు అండగా నిలిచేందుకు ఏపీలో కొత్తగా 12 వృద్ధాశ్రమాలను మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను పరిశీలించిన కేంద్రం వీటిని ఆయా చోట్ల నెలకొల్పేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.




కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా 32 వృద్ధాశ్రమాలు కేటాయిస్తే ఆంధ్రప్రదేశ్‌కు 12 మంజూరు చేసింది. తిరుపతి జిల్లాలో 4, వైఎస్సార్ జిల్లాలో 2, పార్వతీపురం, అనకాపల్లి , కాకినాడ, శ్రీసత్యసాయి, పల్నాడు, మన్యం, ఎన్టీఆర్ జిల్లాలకు ఒక్కోటి చొప్పున మంజూరు చేసింది. ఒక్కో ఆశ్రమానికి కేంద్రం 25 లక్షలు మంజూరు చేసింది. ఆశ్రమంలో కనీసం 25 మంది ఉంటే కేంద్రం ప్రతి సంవత్సరం రూ.21 లక్షలు మంజూరు చేస్తుంది. వీటిని స్వచ్ఛంద సేవా సంస్థలు నిర్వహించనున్నాయి. కేంద్రం ఆర్థిక సాయంతో రాష్ట్రంలో 68 వృద్ధాశ్రమాలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నడుస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మచిలీపట్నం, చిత్తూరు మాత్రమే నడుస్తున్నాయి. వీటితో పాటు మరో వంద వరకు ప్రైవేట్ నిర్వహణలో పనిచేస్తున్నాయి.

# ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నా ఆగని ఘటనలు

- చరిత్రలో ఎన్నో తొక్కిసలాట సంఘటనలు
- పుకార్లు, తొందరపాటు చర్యలతోనే తొక్కిసలాటలు

**ప్రయాగ్‌రాజ్,జనవరి29(వెలుతురు):**
కుంభమేళాలో మౌని అమావాస్య సందర్భంగా పుణ్యస్నానాలు చేసేందుకు ప్రయాగ్‌రాజ్‌కు భక్తులు పోటెత్తారు. దీంతో బుధవారంతెల్లవారుజామున జరిగిన తొక్కిసలాటలో దాదాపు 20 మంది ప్రాణాలు కోల్పోయారు. మన దేశంలో గతంలో కూడా పర్వదినాలు, మేళాల సందర్భంగా పలుమార్లు దుర్ఘటనలు జరిగాయి. కొన్ని సందర్భాల్లో దాదాపు 200 మందికిపైగా చనిపోయిన ఘటనలు ఉన్నాయి. అతిపెద్ద ఉత్సవాల సమయంలో ప్రభుత్వాలు ఎంత అప్రమత్తంగా వ్యవహరించినా, కొన్ని సందర్భాల్లో ఈ ప్రమాదాలు పదేపదే చోటుచేసుకుంటూనే ఉన్నాయి. వీటిల్లో అత్యధికంగా వదంతులు, భక్తుల్లో భయాలు, కొందరు నాయకుల అత్యుత్సాహం వంటి వాటివల్లే ఇలాంటివి చోటుచేసుకొన్నాయి. దేశానికి స్వాతంత్యం వచ్చాక 1954లో తొలి కుంభమేళా జరిగింది. నాడు ఫిబ్రవరి 3వ తేదీన తొక్కిసలాట చోటుచేసుకొంది. దేశ చరిత్రలో జరిగిన పెను విషాదాల్లో ఇది ఒకటిగా నిలిచింది. ఈ ఘటనలో 800 మంది ప్రాణాలు కోల్పోగా.. 2,000 మంది గాయపడ్డారు. అది కూడా మౌని అమావాస్య నాడే చోటుచేసుకొంది. నాడు ఒక ఏనుగు అదుపుతప్పి దూసుకురావడంతో ఈ ఘటన చోటుచేసుకొన్నట్లు కథనాలు పేర్కొన్నాయి. 1986 ఏప్రిల్ 14న కుంభమేళా సందర్భంగా నాటి యూపీ సీఎం వీర్‌బహదూర్ సింగ్ తనతోపాటు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పార్లమెంట్ సభ్యులను తీసుకొని హరిద్వార్‌లో స్నానాలకు వచ్చారు. ఈ సందర్భంగా రద్దీని నియంత్రించలేకపోయారు. దీంతో తొక్కిసలాట చోటుచేసుకొని 200 మంది మరణించారు. 2003లో కుంభమేళా సందర్భంగా మహారాష్ట్రలోని నాసిక్‌లో గోదావరి నదిలో స్నానాలు చేయడానికి భక్తులు పెద్దసంఖ్యలో వచ్చారు. నాడు జరిగిన తొక్కి సలాటలో 39 మంది మరణించారు. 2013లో అలహాబాద్‌లో జరిగిన కుంభమేళాలో ఫిబ్రవరి 10వ తేదీన తొక్కిసలాట చోటుచేసుకొంది. ఒక ఫుట్ బ్రిడ్జ్ కూలిపోవడమే దీనికి కారణం. ఈ ఘటనలో 42 మంది మరణించారు. గతేడాది ఉత్తరప్రదేశ్‌లోని హాథ్రస్‌లో భోలేబాబా సత్సంగ్‌లో తొక్కిసలాట చోటుచేసుకొంది. దీనిలో 121 మంది ప్రాణాలు కోల్పోయారు. ఫుల్‌రాయ్ గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. దీనికి భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈక్రమంలో బాబా పాదాల వద్ద ఉన్న మట్టిని తీసుకునేందుకు భక్తులు పోటీపడుతున్న సమయంలో ప్రమాదం చోటుచేసుకొంది. 2013 అక్టోబర్ 13న మధ్యప్రదేశ్‌లోని రత్నఘడ్ మందిరంలో నవరాత్రి సందర్భంగా దాదాపు 1,50,000 మంది భక్తులు వచ్చారు. అక్కడ ఓ వంతెన కూలిపోయే స్థితికి వచ్చిందనే వదంతులు రావడంతో.. ఒక్కసారిగా జనం పరుగులు తీశారు. ఈ సందర్భంగా తోపులాట చోటుచేసుకొంది. దీంతో 115 మంది ప్రాణాలు కోల్పోయారు. రాజస్థాన్‌లోని చాముండేశ్వరీ దేవి ఆలయంలో 2008 సెప్టెంబర్ 30న తొక్కిసలాట చోటుచేసుకొంది. దీనిలో 224 మంది ప్రాణాలు కోల్పోయారు. 420 మందికి పైగా గాయపడ్డారు.

బాంబు పేలుడు భయాలు ఈ ప్రమాదానికి కారణమని అప్పట్లో కథనాలు వెలువడ్డాయి. 2008 ఆగస్టులో హిమాచల్‌ప్రదేశ్‌లోని నయనాదేవి ఆలయంలో తోపులాట చోటుచేసుకొని 145 మంది ప్రాణాలు కోల్పోయారు. నాడు కొండచరియలు విరిగిపడుతున్నాయన్న వదంతులే దీనికి కారణమని గుర్తించారు. మహారాష్ట్రలోని మంధరదేవి ఆలయానికి 2005 జనవరిలో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. నాడు ఆలయానికి వెళ్లే మెట్లు జారుడుగా ఉండటంతో ఒక్కసారిగా జనం ఒకరిపైకి మరొకరు పడ్డారు. ఈ సందర్భంగా 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి ఘటనలపై తక్షణ చర్యలతో పాటు, ముందు జాగ్రత్తలుతీసుకుంటున్నా ప్రమాదాలు ఆగడం లేదు. తాజాగా ప్రయాగ్ రాజ్ ఘటన కూడా ఇలాంటిదే.



# కాకినాడలో ఐటి దాడుల కలకలం

- కంపెనీ మేనేజర్ అశోక్ ఇంట్లో అధికారులు సోదాలు

**అమరావతి,జనవరి29(వెలుతురు):**
కాకినాడలో ఐటీ దాడులు కలకలం రేపుతున్నాయి. కాకినాడలో సత్యం బాలాజీ రైస్ కంపెనీపై బుధవారం తెల్లవారుజాము నుంచి ఐటీ అధికారులు దాడులు నిర్వహించారు. కంపెనీ మేనేజర్ అశోక్ ఇంట్లో అధికారులు సోదాలు చేస్తున్నారు. ఇటీవల స్టెల్లా షిప్‌లో రేషన్ బియ్యం లోడ్ చేసి సత్యం బాలాజీ సంస్థ పట్టుబడ్డ విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ సంస్థపై కేసు నమోదు అయ్యింది. తాజాగా సత్యం బాలాజీ రైస్ కంపెనీపై ఐటీ దాడులు జరగడం చర్చనీయాంశంగా మారాయి. కాకినాడ కేంద్రంగా ఆఫ్రికా దేశాలకు లక్షల టన్నుల్లో బియ్యాన్ని సత్యం బాలాజీ కంపెనీ ఎగుమతి చేస్తోంది. ఈ కంపెనీ మేనేజర్ నివాసంలో ముగ్గురు అధికారుల బృందం సోదాలు నిర్వహిస్తోంది. ప్రధానంగా సత్యం బాలాజీ కంపెనీ భారీ ఎత్తున బియ్యాన్ని నిల్వలు చేస్తుంది. దానికి సంబంధించి మూడు గోడౌన్లలో అధికారులు విడివిడిగా తనిఖీలు చేస్తున్నారు. చత్తీస్‌గఢ్ కేంద్రంగా ఈ కంపెనీ బియ్యం వ్యాపారం చేస్తోంది. అందులో భాగంగా చత్తీస్‌గఢ్ నుంచి కాకినాడకు బియ్యాన్ని తీసుకొచ్చి ఇక్కడి నుంచి విదేశాలకు బియ్యాన్ని ఎగుమతి చేస్తున్నారు. గత నెలలో స్టెల్లా షిప్‌లో రేషన్ బియ్యాన్ని గుర్తించిన అధికారులు .. ఆ రైస్ మొత్తం ఈ కంపెనీదే అని నిర్ధారించారు. ఈ నేపథ్యంలో బాలాజీ కంపెనీపై కేసు




నమోదు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన కొత్తలో రేషన్ బియ్యం అక్రమరవాణాపై ఉక్కుపాదంమోపి పలు గోడౌన్లలో తనిఖీలు చేపట్టింది. అందులో కూడా సత్యం బాలాజీ కంపెనీ ఉన్నట్లు అధికారులు తేల్చి కేసులు నమోదు చేశారు. కాకినాడ నుంచి విదేశాలకు బియ్యాన్ని ఎగుమతి చేస్తున్న కంపెనీల్లో సత్యం బాలాజీ సంస్థ కూడా ఉంది.ఈ నేపథ్యంలో ఐటీ దాడులు సాగుతున్నాయి. ఈ కంపెనీ యజమాని చత్తీస్‌గఢ్‌లో ఉన్నందున కొన్ని బృందాలు అక్కడకు కూడా వెళ్లి తనిఖీలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కొంతకాలం క్రితం పెద్దాపురం కేంద్రంగా లలిత రైస్ ఇండస్ట్రీలో అధికారులు దాదాపు నాలుగు రోజుల పాటు సోదాలు నిర్వహించారు. కాకినాడ కేంద్రంగా బియ్యం ఎగుమతులు జరుగుతున్న కంపెనీలపై వరుసగా ఐటీ దాడులు జరగడం కలకలం రేపుతోంది. కాగా.. గత ఏడాది నవంబర్‌లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాకినాడ పోర్టును సందర్శించగా.. స్టెల్లా నౌకలో రేషన్ బియ్యం ఉండటాన్ని గుర్తించారు. వెంటనే స్టెల్లా నౌకను సీజ్ చేయాల్సిందిగా అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. దీంతో దాదాపు 55 రోజుల పాటు స్టెల్లా నౌక కాకినాడ పోర్టులోనే ఉండిపోయింది. స్టెల్లా నౌకలోకి 32,415 టన్నులు లోడవగా అందులో రేషన్ బియ్యం ఉన్నట్లు బయటపడింది. ఆ బియ్యాన్ని లోడ్ చేసింది సత్యం బాలాజీ కంపెనీగా నిర్ధారించారు. దాదాపు నెలరోజుల పాటు నౌకలో లోడింగ్ అయిన రేషన్ బియ్యం ఎంత అనేదానిపై ఆరా తీశారు. 1320 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం ఉన్నట్లు జిల్లా కలెక్టర్ తేల్చారు. అనంతరం రేషన్ బియ్యాన్ని గోడౌన్‌లకు తరలించి.. స్టెల్లా నౌక పయనానికి ఓకే చెప్పడంతో దాదాపు 55 రోజుల తర్వాత పశ్చిమ ఆఫ్రికాకు బయలుదేరి వెళ్లింది.

# మాజీ మంత్రి పెద్దిరెడ్డి భూములపై ప్రభుత్వం విచారణ

- చంద్రబాబు ఆదేశాల మేరకు విచారణకు జాయింట్ కమిటీ ఏర్పాటు

**అమరావతి,జనవరి29(వెలుతురు):**
మాజీ మంత్రి పెద్దిరెడ్డి అటవీ భూముల భక్షణపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ అయింది. దీనిపై పూర్తి స్థాయి విచారణకు ఆదేశించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు విచారణకు జాయింట్ కమిటీ ఏర్పాటు చేశారు. చిత్తూరు జిల్లా కలెక్టర్, ఎస్పీ, అనంతపురం కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు అధికారులతో జాయింట్ కమిటీ ఏర్పాటు అయింది. జాయింట్ కమిటీలో సభ్యులుగా చిత్తూరు కలెక్టర్ సుమిత్, జిల్లా ఎస్పీ మనికంఠ చందోలు, ఐఎఫ్ఎస్ అధికారి యశోద బాయ్ ఉన్నారు. దర్యాప్తు నివేదిక ఆధారంగా ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకోనుంది. మరోవైపు వైఎస్సార్‌సిపి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూముల ఆక్రమణలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీరియస్ అయ్యారు. అటవీ భూముల అక్రమాలపై విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. చిత్తూరు జిల్లా మంగళంపేట సమీపంలోని అడవుల్లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుటుంబం అటవీ భూములు



ఆక్రమణలు చేసినట్లు పెద్ద ఎత్తున వార్తలు వస్తున్నాయి. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం అటవీ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడారు. విచారణ చేసి సత్వరమే ప్రాథమిక నివేదిక ఇవ్వాలని పిసిసిఎఫ్‌కు ఆదేశించారు. అటవీ భూములు ఏ మేరకు ఆక్రమించారు.. అక్కడ ఉన్న అడవులను ఏ విధంగా ధ్వంసం చేశారో విచారణ చేపట్టాలని, పుంగనూరు నియోజకవర్గం పరిధిలో ఉన్న అటవీ భూముల వివరాలు ఇవ్వాలని.. వాటి రికార్డులను పరిశీలించి, ఆక్రమణలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అటవీ భూముల రికార్డులు ఎక్కడైనా తారుమారు చేశారా... చేసిన పక్షంలో అందుకు బాధ్యులెవరు.. తద్వారా లబ్ధి పొందింది ఎవరు.. అనేది నివేదికలో వివరించాలన్నారు. అటవీ భూములు ఆక్రమించినవారిపై చట్టపరంగా ముందుకు వెళ్లాలని సూచించారు. కాగా పుంగనూరు నియోజకవర్గం పులిచర్ల మండలం మంగళంపేట రెవెన్యూ గ్రామ పరిధిలో అటవీ ప్రాంతంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పెద్దిరెడ్డి తన అక్రమ సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారు. ప్రభుత్వం ప్రాజెక్టులకు ఒక్క చదరపు గజం అటవీ భూములు తీసుకోవాలన్నా ఎన్నో అనుమతులు కావాలి. కానీ ఎకరాలకొద్దీ భూములను పెద్దిరెడ్డి కబ్జా చేశారు. అందులో విలాసవంతమైన భవనంతో పాటు వ్యవసాయ క్షేత్రాన్ని కూడా ఏర్పాటు చేశారు. అంతే కాదు అక్కడకు వెళ్లేందుకు ప్రభుత్వ సొమ్ముతో రోడ్డును కూడా వేశారు. ఈ విషయం వెలుగులోకి రావడంతో ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. దీనికి సంబంధించి ప్రాథమిక నివేదిక కూడా ప్రభుత్వానికి చేరింది. పెద్దిరెడ్డి అటవీ భూముల ఆక్రమణలపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

## వైసీపీ నేత నందిగం సురేశ్‌కు భారీ ఊరట

**అమరావతి,జనవరి29(వెలుతురు):**
ఓ మహిళ హత్య కేసులో నిందితుడిగా ఉన్న మాజీ ఎంపీ, వైసీపీ నేత నందిగం సురేశ్‌కు భారీ ఊరట లభించింది. ఈ కేసులో గుంటూరు జిల్లా ప్రత్యేక న్యాయస్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. దీంతో దాదాపు 145 రోజుల తర్వాత ఆయన జైలు నుంచి విడుదలయ్యారు.కాగా, 2020 డిసెంబర్ 27న వెలగపూడిలో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో మరియమ్మ అనే మహిళ మరణించిన విషయం తెలిసిందే. పోలీసులు ఈ ఘటనపై హత్య కేసు నమోదు చేశారు. వైసీపీ అధికారంలో ఉండటంతో కేసు విచారణ ముందుకు సాగలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేసు విచారణ ప్రారంభమైంది. ఈ హత్య కేసులో సురేశ్‌ను గతేడాది అక్టోబర్ 7న పోలీసులు అరెస్టు చేయగా బెయిల్ కోసం ఏపీ హైకోర్టును ఆశ్రయించాడు. కేసు తీవ్రత దృష్ట్యా సురేష్‌కు ఏపీ హైకోర్టు బెయిల్ నిరాకరించింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ నందిగం సురేశ్ సుప్రీంకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేసుకున్నారు. జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలో పిటిషన్ విచారణకు రాగా ట్రయల్ కోర్టు బెయిల్ మంజూరు చేయకపోవడంతో తాము కూడా జోక్యం చేసుకోలేమని సుప్రీం ధర్మాసనం



స్పష్టం చేసింది. ఆ కేసులో చార్జిషీటు కూడా దాఖలైందున బెయిల్ కోసం మరోసారి ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని సూచించింది. దీంతో ఆయన గుంటూరు జిల్లా ప్రత్యేక న్యాయస్థానంలో బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మంగళవారం విచారణ జరిపిన కోర్టు.. రూ.10 వేల పూచీకత్తుతో సురేశ్‌కు బెయిల్ ఇస్తూ తీర్పు వెలువరించింది. కోర్టు తీర్పుతో దాదాపు 145 రోజుల తర్వాత ఆయన జైలు నుంచి బయటకు వచ్చారు. జైలు నుంచి విడుదలైన సురేశ్ పలు ఆరోగ్య సమస్యల కారణంగా చికిత్స కోసం అంబులెన్స్‌లో విజయవాడకు బయల్దేరి వెళ్లారు.

# 15 ఏళ్ల తరువాత పిలుపు వచ్చింది - తాప్సీ

15 ఏళ్లలో తొలిసారి నాకు ఎంతో ఇష్టమైన దర్శకుడి సినిమా వేడుకకు ఆహ్వానం వచ్చిందని అన్నారు హీరోయిన్ తాప్సీ. తాజాగా ఆమె 'బ్యాడ్‌గర్ల్' అనే చిత్ర టీజర్ లాంచ్ వేడుకలో పాల్గొన్నారు. ఈ వేడుక చెన్నైలో జరిగింది. మరి తాప్సీ చెబుతున్న ఆ ఇష్టమైన దర్శకుడు ఎవరు? ఏంటా కథ? అనే విషయంలోకి వస్తే.. బాలీవుడ్ దర్శక నటుడు అనురాగ్ కశ్యప్, కోలీవుడ్ దర్శకుడు వెట్రిమారన్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'బ్యాడ్‌గర్ల్'. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చెన్నై నగరంలో జరిగిన వేడుకలో విడుదల చేశారు. గ్రాస్‌రూట్ ఫిల్మ్ కంపెనీ పతాకంపై తెరకెక్కిన ఈ మూవీకి బాలీవుడ్ సంగీత దర్శకుడు అమిత్ త్రివేది స్వరాలు సమకూర్చారు. ఈయన తమిళ చిత్రానికి సంగీతం అందించడం ఇదే తొలిసారి. దర్శకుడు వెట్రిమారన్ వద్ద 'వడ చెన్నై', 'విచారణై' వంటి సినిమాలకు అసిస్టెంట్‌గా పనిచేసిన వర్షా భరత్ ఈ సినిమా ద్వారా దర్శకురాలిగా పరిచయమవుతున్నారు. 'కమింగ్ ఆఫ్ ఏజ్ ఫ్యామిలీ డ్రామా'గా రూపొందిన ఈ మూవీలో ప్రధాన పాత్రను అంజలి శివరామన్ పోషించగా.. శాంతిప్రియ, హృద్ హారూన్, టీజే అరుణాచలం, శరణ్య రవిచంద్రన్ తదితరులు ఇతర పాత్రలలో నటించారు. ప్రస్తుతం ఈ సినిమా తుదిదశ చిత్రీకరణ జరుపుకుంటోంది.




# తండేల్ అంచనాలకు చేరుకుంటుందా..?

సాయి పల్లవి కుర్రకారులో ఈ పేరుకు ఉన్న క్రేజ్, పాపులారిటీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన 'ఫిదా' చిత్రంతో నాయికగా పరిచయమైన ఈ అందాల తార తొలిచిత్రంతోనే యువ ప్రేక్షకులను ఆకట్టుకుంది. భానుమతి ఒక్కటే పీస్, హైబ్రీడ్ పిల్ల అంటూ తొలిచిత్రంలో సందడి చేసిన సాయి పల్లవి.. మొదటి సినిమాతోనే వచ్చిన క్రేజ్‌ను ఎప్పుడూ క్యాష్ చేసుకోవాలనుకోలేదు. సినిమాల విషయంలో చాలా సెలెక్టివ్‌గా తన మనసుకు నచ్చిన కథలనే చేసుకుంటూ వెళుతుంది. అందుకే ఈ కథానాయికకు తెలుగు నాట కూడా ఇంత క్రేజ్, నానితో నటించిన ఏమ్‌సీఏ, ఇటీవల వచ్చిన 'అమరన్' చిత్ర విజయాల్లో సాయి పల్లవి మ్యాజిక్ వర్కవుట్ అయ్యిందనే చెప్పాలి. ముఖ్యంగా 'అమరన్' చిత్రానికి ఎటువంటి పబ్లిసిటి లేకపోయినా, కేవలం సాయి పల్లవి క్రేజ్‌తోనే ఆ చిత్రం తమిళంలో కంటే తెలుగులోనే ఎక్కువ వసూళ్లను సాధించింది. ఇక తాజాగా ఈ క్రేజీ నాయిక నటిస్తున్న చిత్రం 'తండేల్'. నాగచైతన్య కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి చందు మొండేటి దర్శకుడు. గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 7న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి ఈ రోజు బజ్ రావడానికి సాయి పల్లవి కూడా ఓ ముఖ్య కారణం. తెలుగులో ఆమెకున్న క్రేజ్ ఖచ్చితంగా ఈ చిత్రం మంచి ప్రారంభ వసూళ్లు సాధించడానికి ఉపయోగపడుతుంది. ఇందులో ఎటువంటి సందేహం లేదు. మంగళవారం విడుదలైన ఈ చిత్రం ట్రైలర్‌లో నాగచైతన్య, సాయి పల్లవి మధ్య కెమిస్ట్రీ కూడా చూడ ముచ్చటగా ఉంది. ట్రైలర్ కూడా ఆసక్తికరంగా ఉంది. ఇక సాయి పల్లవి మ్యాజిక్ ఈ చిత్రానికి ఎలాగు ఉంది. కాబట్టి తప్పకుండా ఈ చిత్రం మంచి ప్రారంభ వసూళ్లు సాధిస్తుందని, సాయి పల్లవి ఛరిష్మా, మ్యాజిక్ ఈ చిత్రానికి ప్లస్ అవుతుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.

# వయస్సు సమస్యే కాదు : ప్రగ్యా జైస్వాల్


మిర్చి లాంటి కుర్రాడు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది జబల్ పూర్ సుందరి ప్రగ్యా జైస్వాల్. ఆ తర్వాత వరుణ్ తేజ్‌తో నటించిన కంచె సినిమాతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్‌లో నటించిన లెజెండ్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇటీవలే మరోసారి బాలకృష్ణతో కలిసి డాకుమహారాజ్‌లో మెరిసింది ప్రగ్యా జైస్వాల్. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం మంచి టాక్ తెచ్చుకుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో సీనియర్ హీరో బాలకృష్ణతో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేయడం, నటీనటుల మధ్య ఏజ్ గ్యాప్ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది ప్రగ్యా జైస్వాల్. ఆయన ఒక లెజెండ్, బాలకృష్ణ పేరు చెప్పగానే నాకు పాజిటివిటీ అనే పదం గుర్తొస్తుంది. ఆయన దగ్గర నుంచి నేర్చుకోవాల్సిన విషయాలు చాలా ఉన్నాయి. బాలకృష్ణ అందరినీ ఒకేలా గౌరవిస్తారు.. చాలా మంచి మనిషి. పాత్రకు తగ్గట్టుగా యాక్టర్లను సెలెక్ట్ చేస్తారు తప్ప వారి వయస్సును చూసి సినిమా అవకాశాలివ్వరంది. నా పాత్రకు వందశాతం న్యాయం చేశానా..? లేదా అనేదే ఆలోచిస్తాను. నా దృష్టిలో వయస్సు అనేది అసలు సమస్యే కాదు. అఖండలో మా ఇద్దరినీ స్క్రీన్‌పై చూసి షాకయ్యానంటూ చెప్పుకొచ్చింది. డాకు మహారాజ్ థియేటర్లలో విడుదలైనప్పటి నుంచి అంతా నన్ను డాకు మహారాణి అని పిలుస్తున్నారు. ఆ పాత్రకు ప్రేక్షకులు అంతలా కనెక్ట్ అయ్యారు. ఒక నటిగా ఇది నాకెంతో సంతృప్తినిచ్చే విషయమంది ప్రగ్యా జైస్వాల్. ఈ భామ బాలకృష్ణతో మరోసారి అఖండ 2 సినిమాలో కూడా నటిస్తోంది.



# సినిమాకు ఎంట్రీ ఇస్తున్న సైఫ్ కొడుకు


## హీరోయిన్‌గా శ్రీలీల..?

బాలీవుడ్ అగ్ర నటుడు సైఫ్ అలీఖాన్ కొడుకు ఇబ్రహీం అలీఖాన్ బాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధం అయ్యింది. ఇబ్రహీం బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై క్లారిటీ ఇచ్చాడు అగ్ర దర్శకుడు, నిర్మాత కరణ్ జోహర్. సోషల్ మీడియా వేదికగా ఆయన పోస్ట్ పెడుతూ.. ఇబ్రహీంని బాలీవుడ్‌కి పరిచయం చేయబోతున్నాను అంటూ ప్రకటించాడు. ఈ సందర్భంగా ఇన్‌స్టాలో ఒక పోస్ట్ పెట్టాడు. 12 ఏండ్ల క్రితం ఇబ్రహీం అలీఖాన్ తల్లి అమృత (సైఫ్ అలీఖాన్ మొదటి భార్య)ని మొదటి సారి నేను కలిశాను. తనను డింగి అని పిలవడం నాకు అలవాటు. అమృత మా నాన్నతో కలిసి ధర్మ ప్రొడక్షన్స్‌లో 'దునియా' అనే సినిమా చేసింది. ఈ సినిమా తర్వాత మేమిద్దరం మంచి ఫ్రెండ్స్ అయ్యాం. తనతో కలిసి చైనీస్ డిన్నర్ చేయడం.. జేమ్స్ బాండ్ సినిమా చూడడం.. ఇప్పటికి మర్చిపోలేను. మేము కలిసిన సెకండ్ టైంలోనే నన్ను స్వంత మనిషిలా చూసుకుంది. సైఫ్‌ని నేను మొదటిసారి ఆనంద్ మహీంద్రా ఆఫీస్‌లో కలిశాను. ఆ తర్వాత ఈ ఫ్యామిలీతో మంచి రిలేషన్ ఏర్పడింది. సినిమా అనేది వీరి రక్తంలోనే ఉంది. త్వరలోనే మీ ముందుకు ఇబ్రహీం అలీఖాన్‌ని పరిచయం చేయబోతున్నాను. అప్పటివరకు వెయిట్ చేయండి అంటూ కరణ్ జోహర్ రాసుకోచ్చాడు. నటి శ్రీలీలతో కలిసి ఇబ్రహీం అలీఖాన్ రెస్టారెంట్‌లో నుంచి బయటికి వచ్చిన ఫొటోలు ఇటీవలే వైరల్ అయిన విషయం తెలిసిందే. తాజాగా ఇబ్రహీం డెబ్యూ మూవీలో హీరోయిన్‌గా శ్రీలీల నటించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# ట్రంప్ నిర్ణయంతో కన్నీరు పెట్టుకున్న నటి

అక్రమ వలసదారులను తమ దేశం నుంచి సాగనంపుతానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయం తనను బాధపెట్టిందంటూ హాలీవుడ్ నటి సెలీనా గోమెజ్ అవేదన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఒక వీడియోను పోస్ట్ చేసిన ఆమె కాసేపటికే ఆ వీడియోను డీలిట్ చేసింది. అక్రమ వలసదారులు అమెరికాలోకి రాకుండా.. చట్టం చేస్తామంటున్న ట్రంప్ ప్రకటనపై అభ్యంతరం వ్యక్తం చేసింది. నన్ను క్షమించండి. "నా ప్రజలు గాయపడుతున్నారు. నేను సహాయం చేయాలనుకుంటున్నాను, కానీ నాకు ఎలా చేయాలో తెలియదు. నేను నా వంతు ప్రయత్నం చేస్తానని మీ అందరికీ హామీ ఇస్తున్నాను అంటూ చెప్పుకోచ్చింది. అయితే ఈ వీడియోపై కొంతమంది ట్రోల్ చేయగా మరికొంతమంది ఆమెకు మద్దతుగా నిలిచారు. కాగా డీలీట్ చేసిన వీడియోను మీరు కూడా చూసేయండి.



# మూడో పెళ్లికి రాఖీ సావంత్ రెడీ



ఎప్పుడూ వివాదాలతో వార్తలలో ఉండే ఫైర్ బ్రాండ్ రాఖీ సావంత్ మూడో పెళ్లికి రెడీ అవుతోంది. ఇప్పటికే రెండు సార్లు పెళ్లి చేసుకుని, విడాకులు తీసుకున్న ఈ భామ.. కొన్ని రోజులుగా తనొకరితో ప్రేమలో ఉన్నట్లుగా చెబుతూ వస్తుంది. అతను కూడా తనని ప్రేమిస్తున్నాడని.. త్వరలోనే అతడిని మూడో పెళ్లి చేసుకోబోతున్నట్లుగా హింట్స్ వదులుతూ ఉంది. తాజాగా బాలీవుడ్ మీడియాతో అతడితో పెళ్లిని ధృవీకరించడమే కాకుండా.. ప్రియుడి వివరాలను కూడా వెల్లడించింది. ఆమె చెబుతున్న వివరాల్లోకి వెళితే.. పాకిస్తానీ నటుడు, పోలీసు అధికారి అయిన డోడి ఖాన్‌తో ప్రేమలో ఉన్నట్లుగా చెప్పిన రాఖీ సావంత్.. త్వరలోనే అతనిని వివాహం చేసుకోనున్నానని తెలిపింది. 'అతడే నా ప్రేమికుడు. మేము ఒకరినొకరం ప్రేమించుకుంటున్నాము. అతడిది పాకిస్తాన్. నాది భారతదేశం. మేమిద్దరం ప్రేమ వివాహం చేసుకోబోతున్నాం.." అని రాఖీ సావంత్ బాలీవుడ్ మీడియాతో పేర్కొంది. ఇదే సమయంలో తన మాజీ భర్తపై ఆమె సంచలన కామెంట్స్ చేసింది. నా మాజీ భర్త ఆదిల్ ఖాన్ నాపై లేనిపోని తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్నాడు. నేను పెళ్లి చేసుకుంటున్నాననే అసూయతో నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నాడు. ఆ ఇడియట్‌కు ఎలాంటి పబ్లిసిటీ ఇవ్వడం నాకు ఇష్టం లేదని తెలిపింది. ఆదిల్ ఖాన్‌ని గతంలో రాఖీ సావంత్ రెండో వివాహం చేసుకుంది. పెళ్లి అనంతరం.. అతనికి వివాహేతర సంబంధాలు ఉన్నాయని ఆరోపణలు చేయడంతో.. ఇద్దరి మధ్య తారాస్థాయికి గొడవలు చేరాయి. ఈ నేపథ్యంలో వారిద్దరూ 2023లో విడిపోయారు. అదే టైమ్‌లో ఆదిల్‌ని పోలీసులు అరెస్ట్ కూడా కూడా చేశారు. 5 నెలల జైలు శిక్ష అనంతరం ఆదిల్ విడుదలయ్యాడు. ఆదిల్ కంటే ముందు రితేష్ సింగ్ అనే అతన్ని రాఖీ సావంత్ వివాహం చేసుకుంది. వీరిద్దరూ బిగ్ బాస్ 15లో కూడా పాల్గొన్నారు. 2022లో షో ముగిసిన అనంతరం వీరిద్దరూ విడిపోయారు. అదే సంవత్సరం ఆదిల్ ఖాన్‌ని రాఖీ వివాహం చేసుకుంది. సినిమాల విషయానికి వస్తే.. రాఖీ సావంత్ 'ముంబై ఎక్స్‌ప్రెస్, దిల్ బోలే హడిప్పా, మేరే బ్రదర్‌కి దుల్హన్, బుడ్డ మార్ గయా' వంటి సినిమాలలో నటించిన ఈ భామ కొన్ని డ్యాన్స్ నంబర్స్‌లోనూ తన టాలెంట్ చూపించింది. అలాగే టెలివిజన్ షోలలో కూడా ఆమె పేరు మారుమోగింది.

# ప్లీజ్ వారి ఫొటోలు తీయొద్దు : కరీనాకపూర్



సైఫ్ కరీనా కపూర్ పిల్లలు తైమూర్ అలీ ఖాన్, జహంగీర్ (జెహ్) అలీ ఖాన్‌ల ఫొటోలను తీయొద్దని కోరారు. స్కూల్‌కు వెళ్తున్న సమయంలో, బర్త్‌డే వేడుకల్లో, క్రీడా కేంద్రాల్లో ఇలా ఎక్కడ కనిపించినా వారి ఫొటోలు తీయొద్దని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా కరీనా, సైఫ్ అలీ ఖాన్ ఫొటోల కోసం కూడా వారి ఇంటి ముందు గుమిగూడొద్దని కోరింది. ఏదైనా మూవీ ఫంక్షన్‌లలో వారి ఫొటోలను తీసుకోవచ్చని పీఆర్ టీమ్ సూచించింది. సైఫ్ అలీఖాన్‌పై ఈ నెల 16న దాడిన జరిగిన విషయం తెలిసిందే. బాంద్రాలోని నటుడి నివాసంలో చోరీకి వచ్చిన దుండగుడు సైఫ్‌పై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో సైఫ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో నటుడిని కుటుంబ సభ్యులు లీలావతి ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అక్కడ వైద్యులు సైఫ్‌కు శస్త్ర చికిత్స చేశారు. ఇటీవలే డిశ్చార్జ్ అయిన సైఫ్.. ప్రస్తుతం కోలుకుంటున్నారు. మరోవైపు ఈ దాడి ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# వరంగల్‌లో కలకలం రేపుతున్న ఉగ్రవాదుల కదలికలు

**వరంగల్,జనవరి29(వెలుతురు):**
వరంగల్‌లో ఉగ్రవాదుల కదలికలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. నగరానికి చెందిన వ్యక్తికి పాకిస్తాన్ ఉగ్రవాదులతో లింకులు ఉన్నట్లు పెద్దఎత్తున ఆరోపణలు గుప్పుమన్నాయి. ఉగ్రవాదుల కదలికల ప్రచారంతో వరంగల్‌లో తీవ్ర కలకలం రేగుతోంది. వరంగల్ జానిపీరీలకు చెందిన జక్రియాకు పాకిస్తాన్ టెర్రరిస్టులతో సంబంధాలు ఉన్నాయని నిఘావర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ మేరకు అతన్ని చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈనెల 25న శ్రీలంకకు వెళ్తుండగా.. జక్రియాను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా, కొంతకాలంగా వరంగల్ శివనగర్ అండర్ బ్రిడ్జ్ వద్ద నిందితుడు జక్రియా బిర్యానీ సెంటర్ నడుపుతున్నట్లు తెలుస్తోంది. అతనికి కొన్నేళ్లుగా పాకిస్తాన్ ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది.

# కోర్టు తీర్పును వక్రీకరించి ప్రచారం చేశారు

- **ఎక్స్ వేదికగా జానిమాస్టర్ ట్వీట్**

**హైదరాబాద్,జనవరి29(వెలుతురు):**



టాలీవుడ్ టాప్ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారారు. జూనియర్ కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపుల కేసులో అరెస్టై.. బెయిల్‌పై బయటకొచ్చిన ఆయన.. తాజాగా సంచలన ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ ఇప్పుడు సెన్సేషనల్‌గా మారింది. సోషల్ మీడియాలో పోస్ట్ ఎవరిని ఉద్దేశించి చేశారు.. ఆయన అంతలా రియాక్ట్ అవడానికి కారణం ఏంటి ఈ కథనంలో తెలుసుకుందాం. అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొన్న జానీ మాస్టర్.. కొన్నాళ్లు జైలు జీవితం గడిపారు. ఆ తరువాత బెయిల్‌పై బయటకొచ్చారు. కానీ, ఈ వ్యవహారంతో జానీ మాస్టర్ స్టార్ డమ్ మొత్తం కొలాప్స్ అయిపోయింది. బాధిత యువతి 'మా' అసోసియేషన్‌లో ఫిర్యాదు ఇవ్వడంతో.. 'మా' అసోసియేషన్ ఆయనపై చర్యలు తీసుకుంది. డ్యాన్స్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షుడిగా జానీ మాస్టర్‌ని తొలగించింది. ఆ తరువాత నేషనల్ అవార్డ్ సైతం వెనక్కి తీసుకున్నారు. అయితే, జానీ మాస్టర్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించిన క్రమంలో మా అసోసియేషన్ కొత్త అధ్యక్షుడి కోసం ఎన్నికలు నిర్వహించింది. ఈ ఎన్నికలపై జానీ మాస్టర్ కోర్టును ఆశ్రయించారు. ఇక్కడ కూడా జానీ మాస్టర్‌కు ఎదురు దెబ్బ తగిలింది. పిటిషన్‌ను కొట్టేసింది. ఈ క్రమంలో సినీ పరిశ్రమకు చెందిన పలువురు కోర్టు తీర్పును వక్రీకరించి ప్రచారం చేస్తున్నారంటూ జానీ మాస్టర్ రియాక్ట్ అయ్యాడు. వారి తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తూ.. ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

# త్రిషకు కల్వకంట్ల కవిత అభినందనలు

**హైదరాబాద్,జనవరి29(వెలుతురు):**



మహిళల అండర్-19 టీ20 ప్రపంచ కప్ టోర్నీలో రికార్డు సెంచరీతో చరిత్ర సృష్టించిన తెలంగాణ బిడ్డ గొంగడి త్రిషకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభినందనలు తెలిపారు. ప్రపంచ స్థాయిలో త్రిష సత్తా చాటడం మనందరికీ గర్వకారణం. భవిష్యత్తులో త్రిష మరింత రాణించాలని ఆకాంక్షిస్తున్నట్లు కవిత పేర్కొన్నారు. గత కొంతకాలంగా నిలకడగా రాణిస్తూ అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్న తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష.. మలేషియాలో జరుగుతున్న అండర్-19 మహిళల ప్రపంచకప్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది. మంగళవారం స్కాట్లాండ్‌తో జరిగిన సూపర్ సిక్స్ పోరులో త్రిష (59 బంతుల్లో 110 నాటౌట్, 13 ఫోర్లు, 4 సిక్సర్లు) 53 బంతుల్లోనే శతకం బాది ఈ టోర్నీలో మొట్టమొదటి సెంచరీ చేసిన క్రికెటర్‌గా తన పేరును రికార్డుల పుస్తకాలలో సువర్ణాక్షరాలతో లిఖించుకుంది. త్రిషతో పాటు మరో ఓపెనర్ కమిలిని (42 బంతుల్లో 51, 9 ఫోర్లు) మెరవడంతో మొదట బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 208 పరుగుల భారీ స్కోరు చేసిన సంగతి తెలిసిందే.

# ఇస్రో వందో రాకెట్ ప్రయోగం

- **దేశానికి గొప్ప విజయం : హరీశ్‌రావు**

**హైదరాబాద్,జనవరి29(వెలుతురు):**
ఇస్రో వందో ప్రయోగం విజయవంతంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో వందో రాకెట్ ప్రయోగం భారతదేశానికి ఒక గొప్ప విజయమని ప్రశంసించారు. జీఎస్ఎల్వీ-ఎఫ్15 రాకెట్.. ఎన్వీఎస్-02 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టిందని తెలిపారు. ఎన్వీఎస్-02 ఇస్రో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన స్వదేశీ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ అని.. దీంతో మన సైంటిస్టుల ప్రతిభ అని పేర్కొన్నారు. దేశానికి గర్వకారణమైన రోజు ఇవాళ అని హరీశ్‌రావు ప్రశంసించారు. భారత నావిగేషన్ వ్యవస్థ నావిక్ సిరీస్‌లోని ఈ రెండో ఉపగ్రహం కచ్చితమైన పొజిషన్, వేగం, టైమింగ్‌తో భారత ఉపఖండం అవతల 1500 కి.మీ పరిధి వరకు యూజర్లకు కచ్చితమైన గమన సూచనలు (నావిగేషన్, ముఖ్యంగా నౌకాయానం) అందిస్తుంది. 50.9 మీటర్ల పొడవైన రాకెట్ జీఎస్ఎల్వీ-ఎఫ్12 మిషన్‌లో ఎన్వీఎస్-01 ఉపగ్రహాన్ని గతేడాది మే 29 విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. నేడు నింగిలోకి దూసుకెళ్లిన 2,250 కిలోల బరువైన ఎన్వీఎస్-02 శాటిలైట్‌ను యూఆర్ శాటిలైట్ కేంద్రంలో రూపొందించి అభివృద్ధి పరిచారు. ఇందులో రేజింగ్ పేలోడ్‌కు అదనంగా ఎల్1, ఎల్5 నావిగేషన్ పేలోడ్లు ఉన్నాయి. ఈ ఉపగ్రహం అందించే నావిగేషన్ సమాచారాన్ని గగనతల, భూతల, జల మార్గాల్లో ఉపయోగించుకోవచ్చు. విమానాల నిర్వహణకు, మొబైల్స్‌లో స్థాన ఆధారిత సేవలకు, ఉపగ్రహాల కక్ష్య నిర్ధారణకు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆధారిత అప్లికేషన్లకు, ఈ ఉపగ్రహపు నావిగేషన్‌ను వాడుకోవచ్చని ఇస్రో తెలిపింది.

# ధర్మాన, తమ్మినేనిలకు వారసుల బెంగ

**శ్రీకాకుళం, జనవరి 29, వెలుతురు:**
రాజకీయాల్లోవారసత్వం అనేది సర్వసాధారణం అయింది. తన తరువాత తన వారసులు పొలిటికల్ గా రాణించాలని ప్రతి నాయకుడు కోరుకుంటారు. తాను యాక్టివ్ గా ఉన్నప్పుడే వారసులకు ఒక మార్గం చూపాలని ఎక్కువ మంది భావిస్తారు. ఈ ఎన్నికల్లో చాలామంది టీడీపీ సీనియర్లు పక్కకు తప్పుకున్నారు. తమ వారసులకు ఛాన్స్ ఇచ్చారు. టిడిపి ఆవిర్భావం నుంచి పనిచేసిన అశోక్ గజపతిరాజు ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారు. తన బదులు కుమార్తె అదితి గజపతి రాజుకు అసెంబ్లీ టికెట్ ఇప్పించుకున్నారు. ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారు. యనమల రామకృష్ణుడు ది అదే పరిస్థితి. ఈసారి ఆయన పక్కకు తప్పుకున్నారు. కుమార్తె దివ్య కు టికెట్ ఇప్పించుకున్నారు. ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారు. అయితే దాదాపు సీనియర్లంతా ఇదే పని చేశారు. కానీ ఇప్పుడు టిడిపి నేతలు వైపు చూసి వైసిపి నేతలు బాధపడుతున్నారు. తాము అధికారంలో ఉండగానే తమ వారసులకు సరైన మార్గం చూపలేకపోయాం అన్న బాధ వారిని వెంటాడుతోంది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర వైసీపీ నేతల్లో ఈ పరిస్థితి ఉంది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన సీనియర్లు ధర్మాన ప్రసాదరావు, తమ్మినేని సీతారాం ఇటువంటి మనస్థాపంతోనే గడుపుతున్నారు. తాము రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉండగానే పిల్లలిద్దరిని సెట్ చేయాలని భావించారు. కానీ ఇద్దరు నేతల ప్రయత్నాలు ఫలించలేదు.అయితే ఈ ఇద్దరు నేతల సమకాలీకుడు కింజరాపు ఎర్రం నాయుడు. ఆయన అకాల మరణంతో రాజకీయాల్లోకి వచ్చారు కుమారుడు రామ్మోహన్ నాయుడు. ఇలా వచ్చాడో లేదో బుల్లెట్ లా దూసుకుపోయాడు. హ్యాట్రిక్ విజయంతో.. చిన్న వయసులోనే కేంద్రమంత్రి అయ్యాడు. అత్యున్నత పౌర విమానయాన శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాడు. జాతీయస్థాయిలో సైతం



గుర్తింపు సాధించాడు. రాజకీయంగా రాటు తేలాడు. జిల్లా పై పూర్తిస్థాయి పట్టు సాధించాడు. తమ సహచర నేత ఎర్రం నాయుడు వారసుడు అలా రాణిస్తే.. తమ వారసులు ఇంకా రాజకీయ అరంగేట్రం చేయలేకపోయారని బాధ అటు ధర్మాన ప్రసాదరావు తో పాటు తమ్మినేని సీతారాం లో ఉంది.రాజకీయ వారసుడిగా కుమారుడు రామ్ మనోహర్ నాయుడు ని ప్రమోట్ చేయాలని ధర్మాన ప్రసాదరావుఎప్పటినుంచో ఆలోచన చేస్తున్నారు. సరైన సమయంలో రంగంలోకి దించాలని చూస్తున్నారు. ఈ ఎన్నికల్లో తనకు బదులు కుమారుడు రామ్ మనోహర్ నాయుడు కు అవకాశం ఇవ్వాలని జగన్ ను కోరారు ధర్మాన ప్రసాదరావు. కానీ జగన్ అంగీకరించలేదు. ఈ ఎన్నికల్లో ఉద్యోగులు ఉపాధ్యాయులు అధికంగా ఉండే శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిగా మూడోసారి పోటీ చేశారు ధర్మాన. దారుణ పరాజయం చవిచూశారు. అయితే తన కుమారుడిని బరిలో దించి ఉంటే.. తొలిసారి భారీ అపజయం ఎదురయ్యేదని ఆయన బాధపడ్డారు. కుమారుడి రాజకీయ జీవితం కోసం ఆయన ప్రణాళిక వేస్తున్నారు. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో వైసీపీలో ఉండడం ఆయనకు ఇష్టం లేదు. అలాగని ప్రత్యామ్నాయం కనిపించడం లేదు. కుమారుడి రాజకీయ భవిష్యత్తు సైతం తీర్చిదిద్దలేకపోయాను అన్న బెంగ ఆయనను వెంటాడుతోంది.మరోవైపు స్పీకర్గా ఉన్న తమ్మినేని సీతారాం మొన్నటి ఎన్నికల్లో దారుణ పరాజయం చవి చూశారు. 1983లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో ఆ పార్టీలో చేరారు. అప్పటినుంచి 1999 వరకు ఆమదాల వలస నియోజకవర్గం నుంచి వరుసగా గెలుపొందుతూ వచ్చారు. అటు తరువాత తమ్మినేని సీతారాంకు గడ్డు పరిస్థితులు ఎదురయ్యాయి. మధ్యలో ప్రజారాజ్యం పార్టీకి వెళ్లి చేతులు కాల్చుకున్నారు. అయితే 2014లో వైసీపీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2019లో గెలిచి స్పీకర్ అయ్యారు. పదవిలో ఉండగానే తన కుమారుడు తమ్మినేని చిరంజీవి నాగ్ను ప్రమోట్ చేశారు. ఈ ఎన్నికల్లో ఆయనకు వైసిపి టిక్కెట్ ఇవ్వాలని అధినేత జగన్ ను కోరారు. కానీ జగన్ సమతించలేదు. మరోసారి పోటీ చేసిన తమ్మినేని కి ఘోర పరాజయం ఎదురయింది. అయితే నియోజకవర్గ వైసిపి బాధ్యతలు తన కుమారుడికి ఇవ్వాలని తమ్మినేని కోరారు. అందుకు జగన్ అంగీకరించలేదు. ద్వితీయ శ్రేణి నాయకుడిగా ఉన్న చింతాడ రవికుమార్ కు వైసీపీ ఇన్చార్జి బాధ్యతలు ఇచ్చారు జగన్. దీంతో కుమారుడు రాజకీయ భవిష్యత్తుకు దోహదపడలేకపోయాను అన్న బెంగ తమ్మినేని సీతారాంకు వెంటాడుతోంది. మొత్తానికైతే సిక్కోలులో ఇద్దరు వైసీపీ నేతల వారసుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది.

# ఈసారైనా బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉంటాయా..?

## -ప్రజల్లో మాత్రం వికసిత జీవితాలు కనిపించడం లేదు

**న్యూ ఢిల్లీ , జనవరి29( వెలుతురు):**
మరికొన్ని రోజుల్లో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. ఫిబ్రవరి1న బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారమన్ మరోమారు సిద్ధంగా ఉన్నారు. ఎప్పటిలాగే ఈ సారి బడ్జెట్ సమావేశాలు ఉంటాయా లేక మరేమైనా అద్భుతాలు ఉంటాయా అన్నది ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే ఇన్కమ్ ట్యాక్స్, జీఎస్టీ, నిరుద్యోగం, రూపాయి పతనం, ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల వంటివి దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. ఈ క్రమలంఓ అధికార, విపక్షాలు బాధ్యతగా ముందుకు సాగాల్సిన సమయమిది. పార్లమెంట్ అనగానే విమర్శలు, ప్రతి విమర్శలతో కాలయాపన చేయడం, వాకౌట్లు చేయడం, ఆందోళనలకు దిగడం సరికాదు. మారుతున్న కాలానుగుణంగా ప్రజల అవసరాల మేరకు ప్రతిపక్షాలు ఆయా అంశాలపై చర్చలు జరిగి ప్రభుత్వం నుంచి సమాధానం రాబట్టే ప్రయత్నాలు చేయాలి. పార్లమెంటులో ఒకకో సమస్యపై చర్చకు ఒక్కో విధానం ఉంది. అంతేతప్ప తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్న చందంగా విపక్షం వ్యయహరించరాదు. ఇక అధికార పక్షం కూడా తామంతా గత పదేళ్లుగా బ్రహ్మాండంగా పనిచేశామని, భారత్ను ఉద్ధరించామన్న ధోరణి నుంచి బయటపడాలి. ప్రజలు ఏం కోనుకుంటున్నారో గుర్తించాలి. అంతర్గత చర్చలకు అవకాశం ఇవ్వాలి. వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతున్నా.. ప్రజల్లో మాత్రం వికసిత జీవితాలు కనిపించడం లేదు. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం బలంగా ఉంది. పేదల అభివృద్ధి అటేనే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే పేదలు బాగుపడాలి. కానీ పేదలు మరింత పేదలుగా మారుతున్నారు. మధ్యతరగతి ప్రజలు పేదరికంలోకి నెట్టివేయబడుతున్నారు. ఫ్రీరేషన్తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో చర్చించాలి. ధరల పెరుగుదలను చూస్తుంటే ప్రబుత్వాలు ఎంత అధ్వాన్నంగా పాలన చేస్తున్నాయో గమనించాలి. నిత్యాసవర ధరలు, ఔషధాల ధరలు అడ్డదిడ్డంగా పెరుగుతున్నాయి. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పడం కన్నా, గ్రామాలకు వెళ్లి నిరూపించాలి. ఎంపిలు డూడూ బసవన్నల్లాగా తలూపకుండా సమస్యలపై చర్చించాలి. కోట్లాది మంది రైతులకు నేరుగా




నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, సకాలంలో రుణాలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా బడ్జెట్లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని గుర్తించాలి. అందుకే బడ్జెట్లో విస్తృత చర్చ జరగాలి. అలాగే సామాన్యులు బతకడమెలా అన్నది పాలకులు ఆలోచించినప్పుడే దేశ ఆర్థికవృద్ధి సాధ్యం కాగలదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగి నప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించ బోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొంటూ.. రాజకీయ పబ్బం గడుపుతున్నారు. విజన్ డాక్యుమెంట్ల పేరుతో ఇంకెంతోకాలం వంచించలేరు. 2047 నాటికి భారతన్ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్న వారు అందుకు తగ్గట్లుగా ప్రణాళికలు సిద్ధంచేయాలి. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జీఎస్టీ మోతలను సంస్కరించాలను కోవడం లేదు. ఆదాయపన్నును పరిశీలించడం లేదు. ఇవన్నీ కూడా బడ్జెట్లో చర్చించాలి. కేవలం లెక్కలు చెప్పి బుకాయించడం కుదరదని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గుర్తించాలి. అధికారులు వేసే లెక్కలకు తలూపడం కాకుండా క్షేత్రస్థాయి సమస్యలను చర్చించినప్పుడే వికసిత భారత్ సాధ్యం కాగలదు. జీఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 40 వేల కోట్ల నుంచి లక్షా 70వేల కోట్ల వరకు చూసి మురిసిపోతున్నారు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించినా, జీఎస్టీ లాంటి పన్నులు మోత మోగిస్తున్న తీరు ప్రజల దివాళాను సూచిస్తోంది. దేశ ప్రజలు. భవిష్యత్తై ఆశతో జీవిస్తున్నారు. మంచి రోజులు వస్తాయన్న నమ్మకంతో బతుకుతున్నారు. అలాంటి వారికి బడ్జెట్ స్వాంతన కావాలి. ప్రజల కొనుగోలు శక్తి పెరగాలి. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావాలి. బియ్యం, ఉప్పు, పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. ఇవన్నీ కూడా బడ్జెట్ పద్దుల్లో చర్చించాల్సి ఉంది. బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. అప్పుడే సామాన్యులకు అండగా ప్రభుత్వం ఉందన్న నమ్మకం కలుగుతుంది.

# కేటీఆర్, హరీశ్‌రావు నా కాలిగోటికి కూడా సరితూగరు

- **ప్రతిపక్ష హొదా కోసం కేటీఆర్, హరీశ్‌రావుల మధ్య విభేదాలు**
- **పనికిరాని మాటలు మాట్లాడితే సహించను : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

**హైదరాబాద్,జనవరి29(వెలుతురు):**
బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్‌రావులపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. బుధవారం గాంధీభవన్‌లో మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. కేటీఆర్, హరీష్ రావులు తన కాలి గోటికి కూడా సరిపోరని, కేటీఆర్ పనికిరాని వ్యక్తి అని, పనికి రాని మాటలు మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ ఉన్నరా.. బండి సంజయ్ ఉన్నరా.. అని ప్రశ్నించారు. గద్దర్‌కు అవార్డ్ ఇస్తే తప్పేంటని నిలదీశారు. కాంగ్రెస్ మీటింగ్‌లో పల్లీలు, ఐస్ క్రీంలు అమ్ముకునేంత మంది కూడా కేటీఆర్ మీటింగ్‌కు రాలేదని ఎద్దేవా చేశారు. నల్లగొండలో టీ హాబ్‌కు తాళం వేసిందే కేటీఆర్ అని అన్నారు. కేటీఆర్‌పై ఉన్న అవినీతి ఆరోపణలు తనపై లేవని అన్నారు. కేసీఆర్ లా తాను ఎలక్షన్,



కలెక్షన్ చేయలేదన్నారు. ప్రతిపక్ష నేత పదవి కోసం హరీష్ రావు, కేటీఆర్ కత్తులతో పొడుచుకుంటున్నారన్నారు. ప్రతిపక్ష నేతగా భట్టి పాదయాత్ర చేసి, ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారని, కేసీఆర్ బడ్జెట్ సెషన్‌కు వస్తారో.. రారో చెప్పాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. గాంధీ భవన్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. చాల రోజుల గ్యాప్ తర్వాత ముఖాముఖీ కార్యక్రమం జరుగుతోంది. ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తల నుండి మంత్రి వినతి పత్రాలు స్వీకరిస్తున్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం గాంధీ భవన్‌కు చాలా మంది వస్తున్నారు. కాగా తెలుగు సినీ ఇండస్ట్రీకి తమ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం డబ్బింగ్ థియేటర్ నిర్వాహకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సినీ కళాకారులు, కార్మికుల శ్రేయస్సుకు నిరంతరం కృషి చేస్తున్నామని, వారికి ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన వద్దకు వచ్చి పరిష్కరించుకోవచ్చన్నారు. దేశంలోనే తెలుగు సినీ పరిశ్రమకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని, వాటిని మరింతమెరుగుపర్చుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. సినిమా ఇండస్ట్రీని మరింత విస్తరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. త్వరలోనే వాటి వివరాలను వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మణికొండ మున్సిపల్ చైర్మన్ నరేంద్ర, సినీ నిర్మాతల మండలి ప్రెసిడెంట్ దామోదర్ ప్రసాద్, తెలంగాణ ఫిలిం ఛాంబర్ సెక్రటరీ అనుపమ రెడ్డి, ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ కుమార్, నల్గొండ డీసీఎంఎస్ చైర్మన్ బొల్లా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com